నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సంపుటి 11 | సంచిక 145
శుక్రవారం | 23 మార్చి 2018 | హైదరాబాద్ | పేజీలు 12+16 | వెల: రూ. 5.00
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi




అనుగ్రహం

శ్రీ విళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత రుతువు, చైత్ర మాసం, శుక్ల పక్ష తిథి : షష్ఠి మ.12.11, రోహిణి సా.5.14, వర్జ్యం ఉ.9.40 నుంచి 11.10 వరకు, తిరిగి రా.10.28 నుంచి 11.58 వరకు, రాహుకాలం: ఉ.10.30 నుంచి 12.00 వరకు; దుర్ముహూర్తం: ఉ.8.24 నుంచి 9.12 వరకు, తిరిగి మ.12.24 నుంచి 1.12 వరకు, సూర్యోదయం : ఉ.6.21 గం; సూర్యాస్తమయం: సా. 6.24 గం.

## తప్పు జరిగింది... అంగీకరిస్తున్నా



- ఫేస్‌బుక్ డేటా లీక్‌పై తొలిసారి మౌనం వీడిన మార్క్ జుకర్‌బర్గ్
- రెండు సంస్థల మధ్య విశ్వాసాల ఉల్లంఘన
- ఇటువంటి ఘటనలు మరోసారి జరగబోనివ్వము
- ఫేస్‌బుక్ పేజీలో వివరణ
- ఫేస్‌బుక్‌కు మరో చిక్కు
- వివరణ కోరుతూ సమన్లు పంపిన జర్మనీ
- 3 కోట్ల జర్మనీ యూజర్ల సమాచారాన్ని కాపాడారా?
- దీనిపై వివరణ ఇవ్వాలన్న జర్మనీ న్యాయ శాఖ మంత్రి
- చర్చలకు రావాలని అంటూ సమన్లలో ఆదేశం

ఫేస్‌బుక్ ఖాతాదారుల సమాచార చౌర్యంపై ఆ సంస్థ సీఈఓ మార్క్ జుకర్ బర్గ్ తొలిసారి మౌనాన్ని వీడారు. ప్రపంచవ్యాప్తంగా విమర్శలు చెలరేగుతున్న కేంబ్రిడ్జ్ అనలిటికా కుంభకోణంపై వివరణ ఇచ్చారు. ఈ విషయంలో తప్పు జరిగిపోయిందని, దాన్ని ఒప్పుకుంటున్నానని అన్నారు. రెండు సంస్థల మధ్య జరిగిన విశ్వాసాల ఉల్లంఘన ఇదని, ఇటువంటి ఘటనలు, తప్పులు మరోసారి జరగకుండా చూసుకుంటానని హామీ ఇచ్చారు. తన అధికారిక ఫేస్ బుక్ పేజీలో సుదీర్ఘమైన వివరణ ఇచ్చిన ఆయన, ఈ విషయంలో ఫేస్ బుక్ తీసుకోబోతున్న న్యాయపరమైన చర్యలపైనా వివరణ ఇచ్చారు. ఎటువంటి డాటా చౌర్యం భవిష్యత్తులో జరగకుండా ఇప్పటికే చర్యలు తీసుకున్నామని అన్నారు.

5లో

## బ్రహ్మోస్ విజయవంతం






- గంటకు 7,170 కి.మీ. వేగం
- సరికొత్త బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్రూజ్ మిస్సైల్ టెస్ట్ గ్రాండ్ సక్సెస్
- పోఖ్రాన్ అణు కేంద్రం నుంచి ప్రయోగం
- లక్ష్యాన్ని ఛేదించిన కొత్త తరం క్షిపణి
- విజయవంతంతో అధికారుల ఆనందం

పోఖ్రాన్ : అత్యాధునీకరించిన బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిప ణిని గురువారం పరీక్షించిన అధికారులు విజయం సాధించారు. రాజస్థాన్‌లోని పోఖ్రాన్ అణు క్షిపణి పరీక్ష కేంద్రం నుంచి దీనిని ప్రయోగించగా, ఇది లక్ష్యాన్ని ఛేదించిందని. గత సంవత్సరం నవంబర్‌లో భారత వాయు సేన యుద్ధ విమానం సుఖోయ్ – 30 నుంచి విజయవంతంగా పరీక్షించిన బ్రహ్మోస్ క్షిపణికి ఇది లేటెస్ట్ వర్షన్. గతంలో 2.8 నుంచి 4.0 మాక్‌ల వేగంతో (ఒక మాక్ అంటే గంటకు 1,234.8 కిలో మీటర్ల వేగం) దూసుకెళ్లే క్షిపణి వేగాన్ని 5.0 మాక్‌లకు మిగతా 6లో

# గౌడ్‌లపై వరాల జల్లు

- గీతా కార్మికుల ప్రమాద సహాయం రూ. 5 లక్షలకు పెంపు
- కల్లు దుకాణాల లైసెన్స్ రెన్యువల్ పదేళ్లకు పెంపు
- టీఎఫ్‌టీ కార్మికులకు రూ.1000 పెన్షన్
- 30 వేల కుటుంబాలకు లబ్ధి
- సమైక్య పాలకుల పాపంతో కల్లుగీత వృత్తి కల్లోలంలో పడింది
- ఉద్యమ సమయంలో ఇచ్చిన హామీని నెరవేర్చుకున్నాం
- అసెంబ్లీలో సీఎం కేసీఆర్ వెల్లడి
- అభినందనలు
- సీఎంకు ఆ వర్గ ఎమ్మెల్యేల అభినందనలు

### గౌడ సంఘం భవనానికి రూ. 5 కోట్లు, అయిదెకరాలు కేటాయింపు

### చెట్లపై ఇక పన్ను రద్దు



*గౌండ్లోల్లకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అసెంబ్లీ సాక్షిగా వరాల జల్లు ప్రకటించారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా కులవృత్తిపై శాసనసభలో సీఎం మాట్లాడుతూ.. ఇప్పటి నుంచి తాటి, ఈత చెట్లపై పన్నును పూర్తిగా రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. గౌడ భవనం నిర్మాణం కోసం 5 ఎకరాల భూమి, రూ. 5 కోట్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. కుల వృత్తిని నమ్ముకున్న వారిలో గౌడ కులస్థులు ముఖ్యులన్నారు. సమైక్య పాలకుల పాపంతో కల్లుగీత వృత్తి కల్లోలంలో పడిందన్నారు. లిక్కర్ మాఫియా ముసుగులో కల్లు దుకాణాలను ఎత్తేశారు. ఉద్యమ సమయంలో గౌడ్ కులస్థులకు జరుగుతున్న అన్యాయాన్ని పదే పదే ప్రశ్నించామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం హైదరాబాద్‌లో కల్లు దుకాణాలు తెరిపించాం. ప్రమాదవశాత్తు మరణించిన లేదా శాశ్వత అంగవైకల్యం చెందినా పరిహారాన్ని రూ. 5 లక్షలకు పెంచినట్లు చెప్పారు.గీత కార్మికుల పెన్షన్‌ను రూ. 200 నుంచి రూ. 1000 పెంచినమన్నారు. టీఎఫ్‌టీ కార్మికులకు కూడా ఫించన్ ఇస్తామన్నారు. దీంతో 30 వేల కుటుంబాలకు లబ్ధి చేకూరనున్నట్లు సీఎం తెలిపారు.*

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః అదేవిధంగా లైసెన్స్ రెన్యూవల్ గడువును ఐదేళ్ల నుంచి పదేళ్లకు పెంచుతున్నట్లు చెప్పారు. గడిచిన మూడేళ్లలో రూ. 6.38 కోట్ల పరిహార బకాయిలు చెల్లించినట్లు వెల్లడించారు. హరితహారంలో భాగంగా చెరువు గట్లు, వాగులు. వర్రెలు, నదీ ప్రవాహానికి ఇరు వైపుల కోటి 70 లక్షల తాటి, ఈత మొక్కలు నాటినట్లు సీఎం పేర్కొన్నారు. గురువారంనాడు గౌడ కులాల అభ్యున్నతిపై సీఎం ప్రకటన చేశారు.సీఎం పూర్తి ప్రకటన ఇలా ఉంది. తెలంగాణా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేసేందుకు ప్రభుత్వం బహుముఖాలుగా కృషి చేస్తున్నది. ప్రధానంగా వ్యవసాయ అభివృద్ధి, నీటి వనరుల అభివృద్ధి, కులవృత్తులకు ప్రోత్సాహం వంటి కార్యక్రమాలను అమలుచేస్తున్నది. గ్రామీణ వనరులను ఆశ్రయించి ఎన్నో కులాలకు జీవిక లభిస్తున్నది. వారి జీవికను కాపాడటం, మెరుగుపరచడం కోసం ప్రభుత్వం అనేక రకాల పథకాలను అమలుచేస్తున్నది.

సమైక్యరాష్ట్రంలో నిరాదరణ...

కుల వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న వారిలో గౌడ సామాజిక వర్గం ప్రధానమైనది. కల్లు గీత వృత్తిగా జీవించే గౌడ కులస్తులు ససమైక్య రాష్ట్రంలో తీవ్ర నిరాదరణకు నిర్లక్ష్యానికి గురయ్యారు. తెలంగాణ గ్రామీణ జీవితం పై అవగాహన, పట్టింపు లేని సమైక్య పాలకుల చర్యల మూలంగా కల్లుగీత వృత్తి మనుగడనే ప్రశ్నార్థ కంగా మారింది. సమైక్య రాష్ట్రంలో ప్రభుత్వం నుండి గీత కార్మి కులకు ఎలాంటి అండదండ లభించలేదు. కనీసం వారి మానాన వారు బతికే అవకాశాన్ని కూడా లేకుండా చేశారు. లిక్కర్ లాబీల ప్రలోభాలకు, వత్తిడికి తలొగ్గి, హైదరాబాద్ లో కల్లు దుకాణాలను నిర్ధాక్షిణ్యంగా మూసేశారు. సమైక్య పాలకులు చేసిన ఈ దుర్మార్గాన్ని తెలంగాణ నాయకులు అడ్డుకోకపోగా, వంత పాడడం దౌర్భాగ్యం. మరోవైపు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో గుడుంబా మహమ్మారి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతుంటే మిగతా 6లో



## రాజకీయాల్లోకి లక్ష్మీనారాయణ?

### మహారాష్ట్ర ఏడీజీ పదవికి రాజీనామా చేసిన సీబీఐ మాజీ జేడీ



- ఉద్యోగానికి రాజీనామా చేసిన సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ
- వాలంటరీ రిటైర్మెంట్ తీసుకున్న లక్ష్మీనారాయణ
- గతంలో వైఎస్ జగన్ కేసులను విచారించిన సీబీఐ జేడీగా గుర్తింపు
- ప్రస్తుతం అడిషనల్ డీజీ హోదాలో ఉన్న లక్ష్మీనారాయణ
- లక్ష్మీనారాయణతో తమకే లాభమన్న తెలుగుదేశం

ముంబయి : సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఉద్యోగానికి వాలంటరీ రిటైర్మెంట్ ప్రకటించారు. అప్పట్లో జగన్ అక్రమాస్తుల కేసులను విచారించడం ద్వారా ఉమ్మడి ఏపీలో లక్ష్మీనారాయణ బాగా పాపులర్ అయ్యారు. ప్రస్తుతం ఆయన మహారాష్ట్రలో అడిషనల్ డీజీగా పని చేస్తున్నారు. ఉద్యోగానికి స్వచ్ఛందంగా రాజీనామా చేస్తున్నట్టు మహారాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డీజీపీలకు లేఖలు పంపారు. కేంద్ర ప్రభుత్వం ఈ రాజీనామా దరఖాస్తును ఆమోదించాల్సి ఉంది. మరో వైపు లక్ష్మీనారాయణ రాజకీయాల్లోకి వస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. అయితే, ఏపీ రాజకీయాల్లోకి వస్తారా? లేదా జాతీయ రాజకీయాల్లోకి వెళతారా? అనే విషయంలో స్పష్టత రావాల్సి ఉంది. కాగా, లక్ష్మీనారాయణ రాజకీయాల్లోకి వస్తే, ప్రతిపక్ష పార్టీల ఓట్లు చీలడమే తప్ప మరింకేమీ జరగబోదని తెలుగుదేశం నాయకులు వ్యాఖ్యానించడం గమనార్హం.

## ఐదు నగరాల్లో టీ హబ్

- మహబూబ్‌నగర్, వరంగల్‌కు ఐటీ కళ
- ఖమ్మం, నిజామాబాద్, కరీంనగర్‌లో కూడా
- దేశంలోనే అతిపెద్ద ఇంక్యుబేటర్ తెలంగాణలోనే
- ప్రముఖ ఐటీ కంపెనీలన్నీ కలసి పని చేస్తున్నాయి: అసెంబ్లీలో కేటీఆర్



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః మహబూబ్ నగర్, వరంగల్, కరీంనగర్, ఖమ్మం, నిజామాబాద్ ఐదు నగరాల్లో ఐటీని విస్తరిస్తున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, మున్సిపల్‌శాఖ మంత్రి కేటీ రామారావు తెలిపారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ప్రశ్నోత్తరాల సమయంలో టీహబ్ విస్తరణ, ఎంత మంది ఉపయోగం, ఖమ్మం ఐటీ హబ్‌కు ఇంక్యుబేటర్ ఏర్పాటు వంటి తదితరాలపై సభ్యులు గణేష్ గుప్తా, పువ్వాడ అజయ్ సభలో ప్రశ్నలను లేవనెత్తారు. మంత్రి కేటీఆర్ సమాధానమిస్తూ.. టీ హబ్ దేశంలోనే అతిపెద్ద ఇంక్యుబేటర్ అన్నారు. టీహబ్–2 ప్రపంచంలోనే అతిపెద్ద ఇంక్యుబేటర్ కాబోతుందన్నారు. 3 లక్షల 60 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో టీహబ్–2 నిర్మాణం రూపుదిద్దుకుంటుందన్నారు. ప్రఖ్యాత కంపెనీలు టీహబ్‌తో కలిసి పని చేస్తున్నయని చెప్పారు. గోవా, అస్సాం, ఢిల్లీకి టీహబ్ గైడెన్స్ ఇస్తోందన్నారు. స్టార్టప్‌ల ద్వారా రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉపాధి లభిస్తుందన్నారు. హైదరాబాద్ రోడ్లపై మంత్రి స్పందిస్తూ.. మున్సిపల్ బాండ్ల ద్వారా నిధులను సమీకరిస్తున్నట్లు వెల్లడించారు. ఎస్‌ఆర్‌డీపీ కింద మొదటి దశలో రూ. 200 కోట్ల సమీకరణ చేపట్టినట్లు చెప్పారు. మున్సిపల్ బాండ్ల ద్వారా నిధులు సేకరించడాన్ని ప్రధాని మోదీ ప్రశంసించినట్లు తెలిపారు. ప్రతీ పైసా రోడ్ల అభివృద్ధికే ఖర్చు పెడుతామన్నారు. హైదరాబాద్‌లో సులభ ప్రయాణం, ఇంధన వ్యయం తగ్గించేందుకు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. వ్యూహాత్మక కార్యక్రమంతో ట్రాఫిక్ తగ్గించేలా ప్లాన్ చేసినట్లు చెప్పారు. నగరంలో వాహనాల వేగం 35 కిలోమీటర్లకి పెరిగేలా చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

## అంతా ఇంతే!




అందుకేనేమో సారు జపాన్‌కు ఇన్నిసార్లు వెళ్లింది

## త్వరలో ఉచిత ఆరోగ్య బీమా

- కీలక నిర్ణయం తీసుకున్న కేంద్ర కేబినెట్
- ఆయుష్మాన్ భారత్ నేషనల్ హెల్త్ ప్రొటెక్షన్ మిషన్ ఏర్పాటు
- ఇందుకు ఆమోదం తెలిపిన కేబినెట్
- 10 కోట్ల పేద కుటుంబాలకు అర్హత
- ఒక్కో కుటుంబానికి ఏడాదికి రూ. 5 లక్షల కవరేజీ



న్యూఢిల్లీ : మోడీ సర్కార్ పేద ప్రజలకు ఉచిత ఆరోగ్య బీమా అందించే దిశగా తొలి అడుగు వేసింది. దీనిని ముందుకు తీసుకు వెళ్లేందుకు 'ఆయుష్మాన్ భారత్ నేషనల్ హెల్త్ ప్రొటెక్షన్ మిషన్' ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఈ మిషన్ ఆరోగ్య బీమా వ్యవహారాలను చూస్తుంది. కుటుంబం మొత్తానికి ఒక ఏడాదిలో రూ. 5 లక్షల ఆరోగ్య బీమా అందించే ఈ పాలసీ ప్రీమియం గరిష్ఠంగా రూ. 2,000 మాత్రమే ఉండాలన్న షరతు విధించారు. ఈ ప్రీమియం ప్రజలు చెల్లించక్కరల్లేదు. కేంద్రం 60 శాతం, రాష్ట్రాలు 40 శాతం భరిస్తాయి. దేశంలోని 10 కోట్ల పేద కుటుంబాలకు ఈ కవరేజీ పరిమితం కానుంది. ఈ పథకం నిర్వహణకు ఏటా రూ. 10 వేల కోట్లు వ్యయం అవుతాయని అంచనా. రెగ్యులర్ హెల్త్ పాలసీలో రూ. 5 లక్షల కవరేజీకి రూ. 3,500 నుంచి రూ. 5,000 వరకు ఖర్చవుతుంది. ముందు నుంచి ఉన్న వ్యాధులకు కవరేజీ ఉండదు. కానీ, కేంద్రం తీసుకువస్తున్న పాలసీలో అన్ని ముందస్తు వ్యాధులకు కవరేజీ ఉంటుంది అని ఓ బీమా కంపెనీ అధికారి తెలిపారు.

## ఉత్సాహంగా పాదయాత్ర

### వెటర్నరీ విద్యార్థుల దీక్షకు జగన్ మద్దతు



కృష్ణా, మేజర్‌న్యూస్ః రూరల్ లైవ్‌స్టాక్ యూనిట్లను వెటర్నరీ డిస్పెన్సరీలుగా అప్‌గ్రేడ్ చేయాలని డిమాండ్ చేస్తూ గన్నవరంలో రిలే నిరాహార దీక్షలు చేస్తున్న వెటర్నరీ విద్యార్థులకు వైఎస్సార్ కాంగ్రెస్ అధినేత జగన్ మోహన్ రెడ్డి సంఘీభావం తెలిపారు. ఆయన గురువారం విద్యార్థుల సమస్యలను అడిగి తెల్సుకున్నారు. ఎన్ని వినతులు చేసిన ప్రభుత్వం తమ సమస్యలను తీర్చడం లేదంటూ విద్యార్థులు ఈ సందర్భంగా వైఎస్ జగన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించి ఆయనకు వినతి పత్రం అందజేశారు. 2016లో వైఎస్ జగన్ మద్దతు తెలపడంతోనే ప్రభుత్వం దిగివచ్చి 250 మందికి ఆర్‌ఎల్‌యూలకు వీడీగా పదోన్నతి ఇచ్చినట్లు విద్యార్థులు తెలిపారు. రాష్ట్రంలో టీడీపీ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తోందంటూ వైఎస్ జగన్ ప్రభుత్వంపై మండిపడ్డారు. తాము అధికారంలోకి రాగానే వారి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. 1217 ఉద్యోగాల్లో సగం వెంటనే భర్తీ చేస్తామని, మిగతావాటిని ఒక సంవత్సరంలో భర్తీ చేస్తామని వైఎస్ జగన్ హామీ ఇచ్చారు. రూరల్ లైవ్ స్టాక్ యూనిట్ (ఆర్‌ఎల్‌యూ)లను వెటర్నరీ డిస్పెన్సరీలుగా (వీడీ) అప్గ్రేడ్ చేయాలని గత 22రోజులుగా విద్యార్థులు రిలే దీక్షలు చేస్తున్న విషయం తెలిసిందే.

## బీసీలంటే అలుసా?



6లో

- మాట్లాతుంటే వద్దంటారా?
- ప్రొట్రేమ్ స్పీకర్ రెడ్యానాయక్‌పై ఆగ్రహం
- 52 శాతం మంది బీసీలు చూస్తున్నారు
- బీసీలకు 25 నుంచి 52 శాతం రిజర్వేషన్లు పెంచాలి
- బీసీలకు పూర్తి ఫీజు రీయంబర్స్‌మెంట్ చెల్లించాలి
- ఎంబీసీలను తేల్చండి
- అన్ని ఫెడరేషన్లకు నిధులు కేటాయించాలి
- విద్యకు ప్రాధాన్యత కల్పించండి
- కులాంతర వివాహ ప్రోత్సాహం రూ. 2 లక్షలకు పెంచాలి
- శాసనసభలో ఎమ్మెల్యే ర్యాగ కృష్ణయ్య డిమాండ్

# నటీనటులను టార్గెట్ చేసిన రాజేంద్రప్రసాద్

● ఏపీ సీఎం చంద్రబాబుకు ఫిర్యాదు ● తాను స్వయంగా మాట్లాడతానన్న చంద్రబాబు ● ఎంపీ మురళీ మోహన్



ఢిల్లీ,సూర్యబ్యూరో: తెలుగు చిత్ర పరిశ్రమలోని నటీ నటులను టార్గెట్ చేస్తూ టీడీపీ నేత బాబూ రాజేంద్రప్రసాద్ చేసిన విమర్శలు తనతో సహా పరిశ్రమలోని ఎందరినో బాధించాయని ఎంపీ మురళీమోహన్ ఏపీ సీఎం చంద్రబాబుకు ఫిర్యాదు చేశారు. గురువారం చంద్రబాబు నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఆయన, రాజేంద ప్రసాద్ చేసిన వ్యాఖ్యలను సీఎం దృష్టికి తీసుకొచ్చారు. ఆయన అలా మాట్లాడి ఉండాల్సింది కాదని, రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని సినీ పరిశ్రమలోని ఎందరో ఇప్పటికే డిమాండ్ చేశారని మురళీమోహన్ వ్యాఖ్యానించారు. దీనిపై చంద్ర బాబు స్పందిస్తూ, తాను స్వయంగా రాజేందప్రసాద్‌తో మాట్లాడతానని, ఇకపై ఈ తరహా విమర్శలు వద్దని చెబుతానని వెల్లడించారు. కాగా, ఏపీ ప్రజల డబ్బులు తింటున్న సినీ పరిశ్రమ, హోదా కోసం ఒక్క నిరసన కూడా చేయలేదని, ప్రభుత్వానికి అండగా నిలవలేదని బాబూ రాజేందప్రసాద్ విమర్శలు గుప్పించిన సంగతి తెలిసిందే.

**ఆబాధతోనే సినీ పరిశ్రమపై అలా మాట్లాడా– టీడీపీ ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్**


ఇటీవల సినీ పరిశ్రమపై తాను చేసిన వ్యాఖ్యాలను ఉపసంహరించుకుంటున్నట్టు టీడీపీ ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్ అన్నారు. ఆయన మాట్లాడుతూ ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ ఎవరిని బాధపెట్టాలని తాను అలా మాట్లాడలేదని,సినిమావాళ్లు కూడా ఉద్యమంలో వస్తే రాష్ట్రానికి మేలు జరుగుతుందన్నదే తన ఉద్దేశమని వివరించారు. సీఎంకు అండగా నిలవాలనే ఉద్దేశంతో తాను చేసిన వ్యాఖ్యాలను వారు అర్థంచేసుకోవాలని కోరారు. చంద్రబాబు పడుతున్న కష్టానికి బాధ అనిపించే అలా మాట్లాడానన్నారు. సీఎంకు అండగా నిలవాలన్నదే తన ఉద్దేశమ న్నారు. ఇటీవల సినీ పరిశ్రమపై రాజేంద్రప్రసాద్ చేసిన వ్యాఖ్యాలు పార్టీకిచెడ్డపేరు తెచ్చాయంటూ ఎంపీ మురళి మోహన్ సిఎం చంద్రబాబుకు పిర్యాదు చేసిన విషయం తెలిసిందే.

# అందరికీ టార్గెట్ చంద్రబాబు

● సీఎంపై అన్ని ప్రతిపక్షాల ముప్పేట దాడి ● మొన్నటి వరకు మిత్రపక్షంగా ఉన్న బీజేపీ సైతం దూకుడు పెంచుతున్న వైనం ● ప్రతిపక్షాలకు కలిసొస్తున్న అవిశ్వాస తీర్మానం ● రాష్ట్ర రాజకీయాలలో ఒంటరవుతున్న టీడీపీ ● బీజేపీ ప్రతిదాడితో మరింత ఇరకాటంలోకి అధికార పార్టీ ● టీడీపీని ఇరకాట స్థితిలోకి నెట్టే వ్యూహం అమలవుతోందా ● ముున్ముందు ప్రత్యేక హెూదా అంశమే ప్రతిపక్షాలను ఏకం చేయనున్నదా?

(ఏపీ–పొలిటికల్ బ్యూరో) : రాష్ట్ర రాజకీయాలు ఓ వైపు వేడెక్కుతుంటే ఏపీలో టీడీపీ ఒంటరైపోతోంది. అన్ని పార్టీల టార్గెట్ సీఎం చంద్రబాబు అవుతున్నారు. మొన్నటి వరకు తన మిత్రపక్షంగా ఉన్న బీజేపీ సైతం చంద్రబాబుపై నేరుగా విమర్శలను ఎక్కిపెడుతోంది. ఇక ప్రధాన ప్రతిపక్షం వైసీపీతో సహా జనసేన, కాంగ్రెస్ పార్టీ, సీపీఐ, సీపీఎం ఇలా నిత్యం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే లక్ష్యంగా విమర్శలు చేస్తున్నారు. దీంతో ఎటూపాలుపోని పరిస్థితిని అధికార టీడీపీ ఎదుర్కొంటోందని తెలుస్తోంది. కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి జరిగిన అన్యాయం వెలుగులోకి రావడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలు వేడెక్కడమే కాకుండా పార్టీల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. ఈ మాటల తుటాలు ఎలా ఉన్న ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్.జగన్ వ్యాఖ్యలు, జేఎఫ్‌సీ ఏర్పాటు చేసి అన్ని ప్రతిపక్షాలను ఏకం చేస్తున్న పవన్‌కళ్యాణ్ వ్యాఖ్యలు పరిశీలిస్తే మాత్రం కొత్త రాజకీయ సమీకరణకు బీజం పడుతుందా అన్న అనుమానం కలగకమానదు. ఈ విషయాన్ని రాజకీయ వర్గాలు సైతం ధృవీకరిస్తున్నాయి. ఏపీకి కేంద్ర బడ్జెట్‌లో అన్యాయం జరగడంతో ఏపీలో కొత్త రాజకీ సమీకరణలకు బీజం పడింది. మొన్నటి వరకు చెట్టపట్టాలేసుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో భాగస్వాములుగా ఉన్న టీడీపీ, బీజేపీల మధ్య బందం బీటలువారింది. మరో ఏడాదిలో రాష్ట్ర అసెంబ్లీకి, లోక్‌సభకు ఎన్నికలకు సమయం ఆసన్నమవ్వడంతో కొత్త పొత్తులు, నూతన వేదికలు తెరపైకి వస్తున్నాయి. అయితే గత ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ కూటమికి మద్దతు పలికిన జనసేనాని పవన్ కళ్యాణ్ సైతం తాజాగా వేస్తున్న అడుగులు ఆసక్తిరేపుతున్నాయి. ఇటీవల ఏడాది నుంచి కేంద్రంపై మండిపడుతున్న పవన్ కళ్యాణ్, తాజాగా టీడీపీకి కూడా దూరంగా ఉండే పరిస్థితులు కనిపిస్తున్నాయి. రాష్ట్రానికి అన్యాయం చేసిన కేంద్రంపై అవిశ్వాస తీర్మానపెట్టాలి అని ఇచ్చిన పిలుపే ఇందుకు కారణంగా తెలుస్తోంది. పవన్ కళ్యాణ్ పిలుపునివ్వడమే తడువుగా అందుకు మేం సైం మీ పార్టనర్ చంద్రబాబును ఒప్పించండి అని జగన్ ప్రతిసవాల్ వదిలారు. ఒకప్పుడు చంద్రబాబు, బీజేపీ పార్ట్‌నర్‌గా పవన్ కళ్యాణ్ వ్యవహరించిన విషయం తెలిసిందే. అయితే ఇక్కడ ఓ విషయం ఆలోచించాలి. కేంద్రంపై అవిశ్వాసతీర్మానం పెట్టాలన్న పవన్ డిమాండ్‌ను ఓ సారి పరిశీలిస్తే ఇందుకు రాష్ట్రంలో అధికారంలోనున్న టీడీపీయే ప్రధానంగా చొరవతీసుకోవాల్సి ఉంటుంది. అంటే పవన్ సవాల్ టీడీపీతోపాటు వైసీపీకి వర్తించినా మొత్తంగా చూసుకొంటే తెలుగుదేశం పార్టీ అందుకు ముందడుగు వేయాలన్న అర్థం ధ్వనిస్తుంది. ఇక అవిశ్వాసానికి మేం సై అని వై.ఎస్.జగన్ చేసిన ప్రతిసవాల్ కూడా టీడీపీని ఎక్కువగా టార్గెట్‌చేసిన విషయం అర్థమవుతుంది. ఈ అవిశ్వాసా తీర్మానానికి మద్దతు పలకాలి, ప్రత్యేక హోదా కోసం తమతో కలసి రావాలని కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ పార్టీలు సైతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును టార్గెట్ చేస్తున్నాయి. ఇలా పవన్. వై.ఎస్.జగన్, కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం ఇలా అందరి టార్గెట్ మాత్రం చంద్రబాబుయే అన్నట్లుగా తెలుస్తోంది.

ఉక్కిరి...బిక్కిరి అవుతున్న టీడీపీ? : సాధారణ ఎన్నికలు మరో ఏడాది ఉన్న నేపథ్యంలో ఇప్పటి ప్రతి రోజు ఓ కీలకమైన రోజు అన్ని రాజకీయ పార్టీలకు. ఈ నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లో తమ సత్తా చాటాలని చూస్తున్న ఏపీలోని అన్ని రాజకీయ పార్టీలు ఏపీ సీఎం చంద్రబాబు టార్గెట్‌గా విమర్శలు గుప్పిస్తున్నారు. ఒంటరి పోరు అని చెబుతున్న జనసేన సీఎం చంద్రబాబు, ఆయన తనయుడు నారా లోకేష్‌ను నేరుగా టార్గెట్ చేసుకొని విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న వైసీపీ అధినేతతోపాటు, ఆయన పార్టీ నేతలు సైతం సీఎం చంద్రబాబు టార్గెట్‌గా నేరుగా విమర్శలు చేయడంతోపాటు నారా లోకేష్‌పై, రాష్ట్ర మంత్రులపై అవినీతి విమర్శలు గుప్పిస్తున్నారు. ఇదే పంథాలో కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం పార్టీలు సీఎం చంద్రబాబు లక్ష్యంగా విమర్శలు గుప్పిస్తున్నాయి. ఇలా ఒక పార్టీ చేసిన విమర్శలను ప్రతి దాడితో ఎదుర్కొనే లోపే మరో పార్టీ మరో వేదికపై నుంచి సీఎం, ఆయన తనయుడిని టార్గెట్ చేస్తోంది. దీంతో అన్ని పార్టీలను ఒంటరిగా ఎదుర్కోలేక టీడీపీ ఉక్కిరి బిక్కిరి అవుతోందని తెలుస్తోంది. పక్కలోబెల్లంలా రాష్ట్రానికి చేసిన సహాయంను ప్రస్తావిస్తూ కేంద్రం నిధులను చంద్రబాబు తన స్వార్థం కోసం వాడుకొన్నట్లుగా బీజేపీ చేస్తున్న విమర్శలు మరింత సీఎం చంద్రబాబును ఇరకాటంలోకి నెడుతున్నాయి. మొన్నటి వరకు తన మిత్రపక్షంగా ఉన్న బీజేపీ ఒక్కసారిగా ఇలాంటి ప్రతిదాడిచేయడంతో టీడీపీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ఇలా ప్రతిపక్షాల ముప్పేటదాడితో టీడీపీ నాయకత్వం నిస్సహాయస్థితిని ఎదుర్కొంటోంది.



## మోడీ మనసునిండా కల్మషమే

**రోజుకో వేషంలో పార్లమెంట్‌కు వస్తున్న చిత్తూరు ఎంపీ శివప్రసాద్**



ఢిల్లీ,సూర్యబ్యూరో: ఒక రోజు సాధారణ గృహిణి, మరో రోజు చదువుకునే పిల్లాడు, ఇంకోరోజు సత్యహరిశ్చంద్రుడు ఇలా రోజుకో వేషంలో పార్లమెంట్ కు వచ్చి ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలంటూ నిరసనలు తెలుపుతున్న చిత్తూరు ఎంపీ శివప్రసాద్, గురువారం పారిశుద్ధ్య కార్మికుని వేషధారణలో వచ్చారుఅనంతరం ఆయన మాట్లాడుతూ, సార్ కార్మికుడిగా నేను ఈ పని చేయను సార్. ఎందుకు సార్ క్లీన్ చేయాలి నేను? చెత్త పేరుకుపోనీ గబ్బుపట్టిపోనీ ఆయన ఎదుటివారికి చెప్పేటందుకే నీతులు ఉన్నాయన్నట్టు ప్రధాన మంత్రిగారు ఊదర గొడుతున్నారు. స్వచ్ఛ భారత్ అని గ్రామాలన్నీ బాగుండాల. టౌన్లు బాగుండాల వ్యక్తిగత మరుగుదొడ్లుండాల అవన్నీ ఉపన్యాసాలు ఇచ్చేందుకేనా ఆయన మనసు ఏమిటండీ. ఆయన మనసులో చంద్రబాబు నాయుడి మీద ద్వేషం అక్రమాలు చేయాలని, అన్యాయం చేయాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు ఏమీ ఇవ్వకుండా డెవలప్ మెంట్ ఆపాలని దురాలోచననే కల్మషం, శంక పేరుకుపోయాయి. ఆయన తన మనసును క్లీన్‌గా పెట్టుకోకుండా, అన్ని రాష్ట్రాలనూ ఒకలా చూడకుండా కష్టపడే ఆంధ్రప్రదేశ్‌ను ప్రత్యేకంగా చూడకుండా, ప్రత్యేక హోదా ఇవ్వకుండా, విభజన హామీలు నెరవేర్చకుండా, నిధులు ఇవ్వకుండా మనసునంతా కల్మషం చేసుకున్నా డాయన. ఇప్పుడు కావాల్సింది స్వచ్ఛ భారత్ కాదండీ. స్వచ్ఛ మోడీ అంటూ ఎద్దేవా చేశారు.

## అవిశ్వాసంపై కేంద్రం స్పందించడం లేదు



**టీడీపీ ఎంపీ అవంతి శ్రీనివాస్**

న్యూఢిల్లీ,సూర్యబ్యూరో: టీడీపీ ఇచ్చిన అవిశ్వాస తీర్మానంపై కేంద్రం స్పందించడం లేదని ఆ పార్టీ ఎంపీ అవంతి శ్రీనివాస్ విమర్శించారు. లోక్‌సభ రేపటికి వాయిదా పడిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తాము ఐదు రోజులుగా అవిశ్వాస తీర్మానం నోటీసులు ఇస్తున్నా ప్రభుత్వం స్పందించడంలేదని, సభలో చర్చ జరగకుండా చేయిస్తోందని విమర్శించారు. తమ డిమాండ్ నెరవేరేవరకు తాము అవిశ్వాస తీర్మానం నోటీసులు ఇస్తామని, పార్లమెంట్ వద్ద ఆందోళన కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.

## ఆందోళన కొనసాగిస్తాం : ఎంపీ టీజీ వెంకటేష్



న్యూఢిల్లీసూర్యబ్యూరో: ఐదు రోజులుగా తాము అవిశ్వాస తీర్మానం నోటీసులు ఇస్తున్నా ప్రభుత్వం స్పందించడంలేదని టీడీపీ ఎంపీ టీజీ వెంకటేష్ అన్నారు. గురువారం లోక్‌సభ వాయిదా పడిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ శుక్రవారం మళ్లీ అవిశ్వాస తీర్మానం నోటీసు ఇస్తామని, తమ ఆందోళన కొనసాగుతుందని స్పష్టం చేశారు. తాము చేస్తున్న నిరసనలకు పలు రాజకీయ పార్టీల నుంచి మద్దతు లభిస్తుందని సంతోషం వ్యక్తం చేశారు. హోదా ఇవ్వాలని, విభజన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏపీలోని 13 జిల్లాలో పలు పార్టీలు జాతీయ రహదారులను దిగ్బంధించాయని, వేర్వేరు ప్రాంతాల్లో టీడీపీ ధర్నాలు చేపట్టిందని జీటీ తెలిపారు.

## రిజర్వేషన్ల అంశంపై అందర్నీ కలిశాం



న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్: రిజర్వేషన్ల విషయంపై ప్రధాని, జైట్లీ రాజ్‌నాథ్ సింగ్‌ను కలిశామని టీఆర్ఎస్ ఎంపీ వినోద్ తెలిపారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ రిజర్వేషన్ల అంశంపై కేంద్ర ప్రభుత్వం కాలక్షేపం చేస్తున్నదే తప్పిస్తే, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకో వట్లేదని మండిపడ్డారు. అద్వానీ దృష్టికి కూడా ఈ సమస్యను తీసుకెళ్లామన్నారు. తెలంగాణలో ఎస్టీల శాతం 6 నుంచి 9కి పెరిగిందన్న ఆయన, అందుకే రిజర్వేషన్లు పెంచాలని కోరుతున్నామని చెప్పారు. సీఎం కేసీఆర్ రిజర్వేషన్ల అంశాన్ని ప్రధాని తీసుకువెళ్లారని తాము అద్వానీకి వివరించినట్లు వినోద్ పేర్కొన్నారు. అద్వానీ కూడా తమ సమస్యను అర్థం చేసుకున్నారని చెప్పారు. వైసీపీ, టీడీపీ అవిశ్వాసానికి తాము అడ్డంకి అని చేస్తున్న ప్రచారాన్ని ఖండిస్తున్నట్లు చెప్పారు. అసెంబ్లీలో చట్టం చేసి పంపిన రిజర్వేషన్ల అంశాన్ని షెడ్యూల్ 9లో చేర్చాలని కోరుతున్నట్లు చెప్పారు. బీజేపీ వైఖరేంటో స్పష్టం చేయాలని ఎంపీ సీతారాంనాయక్ డిమాండ్ చేశారు.

## సాగు ప్రారంభానికి ముందే రైతులకు చెక్కులు పంపిణీ

● అక్షర క్రమానుసారంలోనే చెక్కుల అందజేత

● రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి పార్థసారథి



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : సాగు ప్రారంభానికి ముందే రైతులకు చెక్కుల పంపిణీ పూర్తవ్వాలని వ్యవసాయ ముఖ్య కార్యదర్శి సి. పార్థసారథి అన్నారు. చెక్కుల పంపిణీలో ఎటువంటి పక్షపాతం జరుగుకుండా అక్షర క్రమానుసారంగా గ్రామాలకు చెక్కుల పంపిణీ జరుగుతుందని తెలిపారు. గురువారం సచివాలయంలో సాగుకు పెట్టుబడి పథకం చెక్కుల పంపిణీలో క్షేత్ర స్థాయి సాధక బాధకాలు, సాంకేతిక సమస్యలపై బ్యాంకు అధికారులతో సి. పార్థసారథి వివరంగా చర్చించారు. సాగుకు పెట్టుబడి పథకం పేరు గతంలో అనుకు న్నట్లు రైతులక్ష్మి కాదని ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుబంధు గా మార్చిన విష యాన్ని ఆయన తెలియచేశారు. ప్రతి ఒక్క రైతుకు, సాగు భూమి అంతటికీ ఈ పథకం వర్తిస్తుందని వ్యవసాయ ముఖ్య కార్యదర్శి అన్నారు. గతంలో పహాణిలో ఉన్న అన్ని అంశాలు ఇప్పుడు భూ రికార్డులలో సమగ్రంగా పొందు పరచినట్లు వ్యవసాయ ముఖ్య కార్యదర్శి చెప్పారు. ప్రతి ఎకరం భూమికి ఈ పథకం ద్వారా రైతులకు సహకారం అందాలని, తద్వారా వ్యవసాయ ఉత్పత్తి పెంపొందాలనేదే ముఖ్యమంత్రి లక్ష్యం అని వ్యవసాయ ముఖ్య కార్యదర్శి పేర్కొన్నారు. భూ సమగ్ర సర్వే ద్వారా రూపొందిన భూముల మొత్తం డాటా రెవెన్యూ శాఖ వద్ద అందుబాటులో ఉందన్న ఆయన, వారి సహకారంతో ప్రతి రైతుకు రైతుబంధు పథకం ద్వారా సహకారం అందేలా చూడాలన్నారు. ఒకే రైతుకు వివిధ గ్రామాలలో రెండు అంతకన్నా ఎక్కువ పాసుపుస్తకాలు ఉండే అంశాలను దృష్టిలో పెట్టుకోవాలని చెప్పారు. బ్యాంకు అధికారులు చెప్పిన సమస్యలను దృష్టిలో ఉంచుకొని, క్షేత్ర స్థాయిలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా జిల్లా కలెక్టర్ నాయకత్వంలో, రెవెన్యూ శాఖ అధికారుల సహకారంతో ఆచరణాత్మకమైన, ఖచ్చితమైన పద్ధతిలో ముందుకు పోదామని అన్నారు. చెక్కుపైన పథకం పేరు, లబ్ధిదారుని పేరు, పట్టా పాసు పుస్తకం నంబరు, ఇవ్వనున్న నగదు మొత్తం, రెవెన్యూ గ్రామం పేరు ఉంటాయని తెలియజేసారు. ఈ సమావేశంలో వ్యవసాయ కమిషనర్ డా. ఎం. జగన్ మోహన్, ఆర్థిక సంయుక్త కార్యదర్శి సిహెచ్. వి.సాయి ప్రసాద్, తో పాటు వ్యవసాయ అధికారులు, ఇండియన్ బ్యాంకు, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు, కార్పోరేషన్ బ్యాంకు, సిండికేట్ బ్యాంకు, కెనెరా బ్యాంకు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆంధ్ర బ్యాంకు ప్రతినిధులు, ఎన్.ఐ.సి. కి చెందిన అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రం హక్కులు సాధించుకోవడానికి మా ప్రయత్నం

● చర్చకు సిద్ధమని చెబితే సరిపోదు ● రామ్మోహన్ నాయుడు



న్యూఢిల్లీ,సూర్యబ్యూరో: ఏపీకి ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గత నెల రోజులుగా కేంద్రంపై నిరసన తెలుపుతూ టీడీపీ ఎంపీలందరం పార్లమెంట్‌లో ఆందోళనలు చేస్తున్నామని ఎంపీ రామ్మోహన్ నాయుడు అన్నారు. గురువారం లోక్ సభ వాయిదా పడిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నాలుగేళ్లుగా ఏపీకి ఇవ్వల్సిన నిధులు ఇవ్వకుండా కల్లబొల్లి మాటలతో కేంద్రం మభ్యపెట్టిందని, దీంతో రాష్ట్రం హక్కులు సాధించుకోడానికి తమ ప్రయత్నం తాము చేస్తున్నామని, అందులో భాగంగానే సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు అవిశ్వాస తీర్మానం ఇచ్చామన్నారు. సభ ఆర్డర్‌లో లేదన్న కారణంతో స్పీకర్ తాము ఇచ్చిన అవిశ్వాసన తీర్మానాన్ని వాయిదా వేస్తున్నారని రామ్మోహన్ విమర్శించారు. తమకు ఇతర పార్టీల నుంచి వందమందికిపైగా మద్దతు తెలుపుతున్నారని ఆయన అన్నారు.సభ ఆర్డర్‌లో లేదంటే అది కేంద్రం సమస్య అని, సమస్యలు పరిష్కరించకుండా వేయిదాలు వేయడం సరికాదని రామ్మోహన్ నాయుడు అన్నారు. అన్నాడీఎంకే, టీఆర్ఎస్ సభ్యులు ఆయా రాష్ట్రాల సమస్యలపై పోరాటం చేస్తున్నారని, వాళ్లకు పరిష్కారం చూపితే వాళ్లు ఆందోళన చేయాల్సిన అవసరం లేదని, టీడీపీ ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం చర్చకు వచ్చే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. చర్చకు సిద్ధంగా ఉన్నామని చెబితే సరిపోదని, సభను ఆర్డర్‌లో పెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఆ రెండు పార్టీల నేతలను కూర్చోబెట్టి, సమస్యలపై చర్చించి పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఆ ప్రయత్నం ప్రభుత్వం చేయకపోవడంతో అనుమానం వస్తుందని, ఆ రెండు పార్టీలను అడ్డం పెట్టు కుని అవిశ్వాసంపై చర్చకు రాకుండా కేంద్రం నాటకమాడుతుందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. కేంద్రం చిత్తశుద్ధితో ఉంటే, అవిశ్వాసంపై చర్చకు సిద్దంగా ఉంటే సభను ఆర్డర్‌లో పెట్టే బాధ్యత చేపట్టాని రామ్మోహన్ నాయుడు డిమాండ్ చేశారు.

## సినీ పరిశ్రమ గురించి మాట్లాడే నైతిక హక్కు మీకు లేదు

● ఏసీ రూముల్లో కులుకుతున్నామన్న వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పాలి ● బీజేపీ నాయకురాలు, సినీనటి కవిత



హైదరాబాద్,సూర్యబ్యూరో: ఏపీకి ప్రత్యేక హోదా కోసం నటీనటులు మద్దతు ఇవ్వడం లేదని ఇలాగైతే ఏపీ ప్రజలు సినిమాలను ఆదనివ్వరని టీడీపీ ఎమ్మెల్సీ రాజేంద్ర ప్రసాద్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. తెలుగు ప్రజల ద్వారా వచ్చే కోట్ల రూపాయలు మాత్రమే సినిమావాళ్లకు కావాలని రాష్ట్ర ప్రయోజనాలు వారికి పట్టవని ఆయన విమర్శించారు. ఈ వ్యాఖ్యలపై సినీనటి, బీజేపీ నాయకురాలు కవిత మండిపడ్డారు. గురువారం కవిత మాట్లాడుతూ ఏపీ కోసం, రాష్ట్ర ప్రజల కోసం సినీ పరిశ్రమ ఎప్పుడూ అండగానే ఉంటుందని మీరే మీ రాజకీయ ప్రయోజనాల కోసం నాటకాలు ఆడుతున్నారని రాజేందప్రసాద్ ను ఉద్దేశించి కవిత అన్నారు. ఇప్పుడు మీ అవినీతిని కేంద్రం బయటపెడుతుందనే ఉద్దేశంతోనే యూటర్న్ తీసుకున్నారని విమర్శించారు. మీ నాటకాలకు తలూపడానికి ఫిల్మ్ ఇండస్ట్రీ సిద్ధంగా లేదని అన్నారు. మేము ఏసీ రూముల్లో కులుకుతున్నామని మీరు తప్పుడు మాటలు మాట్లాడారని వెంటనే బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇలాంటి మాటలు ఇంకొకసారి మాట్లాడితే, పరిణామాలు వేరే విధంగా ఉంటాయని హెచ్చరించారు. మీరు ఎన్ని రోజులు ఎమ్మెల్సీగా ఉంటారు మీ నాయకుడు ఎన్ని రోజులు ఉంటారు అని ప్రశించారు. సినీ పరిశ్రమ మాత్రం ఎప్పటికీ ఉంటుందని అన్నారు. సినీ పరిశ్రమను కేసీఆర్ నెత్తిమీద పెట్టుకుని గౌరవిస్తున్నారని ఆయనిచ్చే గౌరవంలో తెలుగుదేశం పార్టీ కొంత కూడా ఇవ్వడం లేదని అన్నారు.ఓటుకు నోటు కేసులో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎక్కడ అరెస్ట్ చేస్తారో అనే భయంతో మీ అధినేత చంద్రబాబు రాత్రికి రాత్రి అమరావతికి వెళ్లిపోయారని దీన్ని ఏ చిత్తశుద్ధి అంటారని కవిత ప్రశ్నించారు. అలాంటి మీరు మా నటీనటుల గురించి, సినీ పరిశ్రమ గురించి మాట్లాడుతున్నారని ఎక్కడ ఎవరికి సమస్య వచ్చినా, ఆదుకునేందుకు మేమున్నామంటూ ముందుకొచ్చే ఏకైక పరిశ్రమ తెలుగు ఫిలిం ఇండస్ట్రీ అని చెప్పారు. తుపాన్లు వచ్చినా, వరదలు వచ్చినా తెలుగు సినీ పరిశ్రమ ముందుకు వచ్చిందని దివంగత ఎన్టీఆర్ కూడా గతంలో జోలెపట్టి, బిచ్చమెత్తి ప్రజలకు సహాయపడిన ఘనత సినీ పరిశ్రమది అని చెప్పారు.మీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కూడా టాప్ హీరోనే కదా ఆయన ఎందుకు మాట్లాడటం లేదు ఆయన ఏ ఏసీ రూములో కులుకుతున్నారు అంటూ ప్రశ్నించారు. ఏదైనా మాట్లాడేముందు మంచి, చెడ్డ చూసుకుని మాట్లాడాలని అన్నారు. తెలుగుదేశం పార్టీని స్థాపించిన ఎన్టీఆర్ కూడా ఒక హీరోనే అనే విషయాన్ని మర్చిపోవద్దని సూచించారు. హైదరాబాదులోనే ఉంటూ బానిస బతుకులు బతుకుతున్నారంటూ రాజేంద్ర ప్రసాద్ చేసిన వ్యాఖ్యలు కూడా దారుణమని కవిత అన్నారు. ఇప్పటికీ నారా లోకేష్, భువనేశ్వరి, బ్రహ్మణిలు హైదరాబాదులోనే ఉన్నారని వారు కూడా బానిస బతుకు బతుకుతున్నట్టేనా? అని ప్రశ్నించారు.

రాష్ట్రం విడిపోయిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు విజయవాడకో, విశాఖపట్నానికో, రాజమండ్రికో గుంటూరుకో, కాకినాడకో ఎందుకు షిఫ్ట్ కాలేదని రెండేళ్లు ఆయన హైదరాబాదులోనే ఉన్నారని మీరు చెప్పిన దాని ప్రకారం చంద్రబాబు కూడా బానిస బతుకు బతికినట్టేనా? అని అన్నారు.

## రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయం

● ఎవరూ కాంగ్రెస్ విజయాన్ని ఆపలేరు ● పొత్తులపై తుది నిర్ణయం అధిష్టానానిదే ● టీ–పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: రానున్నా ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ఎవరు ఆపలేరని టిపిసిసి అధ్యక్షులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నిశ్శబ్ద విప్లవం ద్వారా కాంగ్రెస్‌పార్టీ ఘన విజయం సాదిస్తుందన్నారు. గురువారం ఉత్తమ్ హుజుర్ నగర్ నియోజకవర్గ పరిధిలో పర్యటించారు. ఈసందర్భంగా జరిగిన సభలో ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల తరుపున ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై నిలదీస్తామన్న భయంతోనే, సభలో ప్రతిపక్ష సభ్యులు లేకుండా పథకం ప్రకారం కాంగ్రెస్ సభ్యులను బహిష్కరించారన్నారు. మహిళా సంఘాలకు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పెద్ద పీట వేయడం జరిగిందన్న ఆయన, మహిళలు తీసుకున్న రుణాలకు ఈ ప్రభుత్వం ఇప్పటి వరకూ వడ్డీ చెల్లించలేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబం మినహా, ఇతరులేవరు సంతోషంగా లేరన్నారన్నారు.గత ఎన్నికల్లో టీఆర్ఎస్‌కు 33 శాతం ఓట్లు వచ్చాయని, వ్యతిరేకంగా మిగిలిన విపక్షాలకు 67 శాతం ఓట్లు వచ్చాయన్నారు. కేసీఆర్ సర్కార్, తెలంగాణ సమాజాన్ని అవమాన పరిచే విదంగా వ్యవహరిస్తోందన్న ఉత్తమ్, విపక్ష ఎంపీలను, ఎమ్మెల్యేలను నయానో, భయానో తమ వైపు తిప్పుకున్నారన్నారు.రైతు రుణ మాఫీ ఇప్పటికీ పూర్తి కాలేదన్న ఆయన, దళితులకు మూడు ఎకరాలు భూమి కేటాయించలేదన్నారు. డబుల్ బెడ్రూం ఇళ్లు అర్హు లకు అందిన దాఖలాలు లేవని ఆయన విమర్శించారు. అన్ని చోట్లా కుల సంఘాలకు, మత సంఘాలకు భవన సముదాయాలను నిర్మిస్తామన్నమని కేసిఆర్ హామీ ఇచ్చి నాలుగేళ్లు కావస్తున్నా ఇంతవరకూ ఒక్క భవనాన్ని నిర్మంచిన దాఖలాలు లేవన్నారు. ఆయన విమర్శించారు. హుజూర్ నగర్ నియోజకవర్గంలో అందరూ నివ్వెరపోయే విధంగా భారీ మెజార్టీతో తాను మళ్లీ విజయం సాధిస్తానని ఉత్తమ్ ధీమా వ్యక్తం చేశారు. గతంలో మిలటరీలో దేశ రక్షణ కోసం ఏవిధంగా నైతే చిత్త శుద్ధితో పనిచేసానో, అదేవిదంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేస్తానన్నారు. మాకు పిల్లలు లేరని ప్రజలే మా పిల్లలని ఆయన పేర్కొన్నారు. , రాష్ట్ర ప్రజలంత తమ కుటుంబ సభ్యులేనని అన్నారు. హుజూర్ నగర్ లోని మండల పరిషత్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ దరఖాస్తులను పరిశీలించారు. అనంతరం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలో రానున్న ఎన్నికల్లో పొత్తుల విషయమై ఏఐ సిసి నిర్ణయం తీసుకుంటుందని, పొత్తులపై ఇప్పటివరకు ఏటువంటి చర్చలు జరగలేదన్నారు.

## ఓ జాతీయ పార్టీ రూ.4,800 కోట్లు ఖర్చు చేస్తోంది

● ఆ జాతీయ పార్టీ చేపట్టిన ఆపరేషన్ పేరు 'గరుడ' కాదు ● తమిళనాడు, కేరళలో ఆపరేషన్ రావణ ● కర్నాటకకు సంబంధించిన ఆపరేషన్ పేరు 'కుమార' ● అన్ని విషయాలను పొందుపరచిన ఓ పెన్‌డ్రైవ్‌ను అందరికీ ఇస్తా ● సినీ హీరో శివాజీ ఆరోపణ



విజయవాడ,సూర్యప్రతినిధి: గతేడాది తనకో విషయం తెలిసిందని, ఓ జాతీయ పార్టీకి అనుబంధంగా ఉన్న ఓ సంస్థకు సంబంధించిన కల్యాణ్ జీ అనే ఓ వ్యక్తితో సదరు జాతీయ పార్టీ కుట్ర పన్నుతోందని సినీ హీరో, ప్రత్యేక హోదా సాధన సమితి నేత శివాజీ అన్నారు. కల్యాణ్ జీ అనే ఆ వ్యక్తి ప్రస్తుతం కర్ణాటక నుంచి ఆ జాతీయపార్టీకి అనుబంధంగా పని చేస్తున్నారని తెలిపారు. గురువారం విజయవాడలో శివాజీ మీడియాతో మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో ఆ జాతీయ పార్టీ ఆపరేషన్ పేరు మీరందరు అనుకుంటున్నట్లు ఆపరేషన్ గరుడ కాదు.. ఆపరేషన్ ద్రవిడ. అలాగే తమిళనాడు, కేరళలో ఆపరేషన్ రావణ అని, కర్ణాటకకు సంబంధించిన ఆపరేషన్ పేరు కుమార అని పేర్లు పెట్టారు' అని ఆరోపించారు. ఇందుకు సంబంధించిన విషయాల న్నింటినీ ఓ పెన్‌డ్రైవ్‌లో పొందుపర్చానని త్వరలోనే అందరికీ ఇస్తానని శివాజీ చెప్పారు. అందులో పూర్తి వివరణ ఇస్తానని తెలిపారు. ఓ కొత్త నాయకుడిని ఆ జాతీయ పార్టీ పావులా వాడుకుంటోందని తెలిపారు. ఏపీ మీద ఆధిపత్యం చెలాయించడానికి ఎటువంటి చర్యాలు చేపట్టారో తాను తెలుపుతానని అన్నారు. మొత్తం 4,800 కోట్ల రూపాయలు ఓ జాతీయ పార్టీ ఈ ఆపరేషన్‌ల కోసం కేటాయించిందని అన్నారు. ఏపీలో ఉన్న ప్రస్తుత రాజకీయ అవకాశాలను వాడుకునేందుకు జాతీయ పార్టీ కుట్ర పన్నిందని సంచలన ఆరోపణలు చేశారు. ఓ పెన్‌డ్రైవ్ ఇస్తానని, అందులో అన్ని విషయాలు తెలుసుకుని తనను మిగతా విషయాలపై ప్రశ్నించాలని అన్నారు. కాగా, ఆ 'జాతీయ పార్టీ' పేరును శివాజీ నేరుగా చెప్పలేదు.

## కేసీఆర్ ఫ్రంట్ బీజేపీ బీటీమ్

**కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు భట్టివిక్రమార్క**



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి కేసీఆర్ పెట్టేది ఫ్రంట్ కాదని, అది బీజేపీ బీ టీమ్ అంటూ కాంగ్రెస్‌పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు మల్లుభట్టి విక్రమార్క ఎద్దేవా చేశారు. రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో ప్రధాన ప్రతిపక్షం లేకుండా సభ నిర్వహించిన ఘనత టీఆర్ఎస్‌దేనని ఆయన మండిపడ్డారు. ప్రజాస్వామ్య చరిత్రలో బడ్జెట్ పెట్టకముందే ప్రతిపక్షాన్ని బహిష్కరించడం ఇదే తొలిసారి అని వ్యాఖ్యానించారు. సభ నుంచి ఇద్దరు సభ్యులను బహిష్కరించారంటే ప్రభుత్వానికి ఏమాత్రం ప్రజాస్వామ్య స్ఫూర్తి లేదని స్పష్టమవుతోందన్నారు. వచ్చే ఎన్నికల్లో కలిసొచ్చే ఏ పార్టీతోనైనా పొత్తు పెట్టుకుంటామని భట్టి విక్రమార్క అన్నారు.

## సభాపతి విచక్షణాధికారాల మేరకు నిర్ణయం తీసుకోవచ్చు : ఎంపి సుజనా చౌదరి



ఢిల్లీ,సూర్యబ్యూరో: పార్లమెంటులో అవిశ్వాస తీర్మానంపై చర్చ జరిగేలా చేసేం దుకు తాము అన్ని మార్గాల్లో ప్రయత్నిస్తా మని టీడీపీ ఎంపీ సుజనా చౌదరి అన్నారు. గురువారం లోక్‌సభ రేపటికి వాయిదా పడిన అనంతరం పార్లమెంటు వెలుపల ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరసన తెలుపుతోన్న సభ్యులను అదుపు చేసి అవిశ్వాస తీర్మానంపై చర్చ జరిపించాల్సిన బాధ్యత లోక్‌సభ స్పీకర్ పై ఉందని అన్నారు. సభాపతి విచక్షణాధికారాల మేరకు సభ్యులను అదుపు చేసి, అవిశ్వాస తీర్మానంపై చర్చ జరిగేందుకు నిర్ణయం తీసుకోవచ్చని అన్నారు.అవిశ్వాస తీర్మానంపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని సుజనా చౌదరి డిమాండ్ చేశారు. అవిశ్వాస తీర్మానంపై చర్చ జరగనివ్వకుండా అన్నాడీఎంకే, టీఆర్ఎస్ పార్టీలు అడ్డుకుంటున్నాయని, తమ తమ రాష్ట్రాల సమస్యలపై చర్చించాలంటూ నిరసన తెలుపుతున్నాయని అన్నారు.

## అతిగా ఊహించుకుంటున్న కాంగ్రెస్ నేత రేవంత్‌రెడ్డి ఆర్థికమంత్రి ఈటల రాజేందర్




హైదరాబాద్, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ నేత రేవంత్‌రెడ్డి సైకో బ్యాచ్‌ను వెంటబెట్టుకుని ఇష్టం వచ్చినట్టు విమర్శలు చేస్తున్నారని రాష్ట్ర ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ మండిపడ్డారు. అసెంబ్లీ లాబీలో మంత్రి ఈటల మీడియాతో మాట్లాడుతూ రేవంత్ పెద్ద హీరోనని ఊహించుకుంటున్నారని, కాంగ్రెస్ నేతలు జైపాల్‌రెడ్డి, జానారెడ్డి లాంటి వాళ్లను కాదని, రేవంత్ ఎదగాలనే ప్రయత్నం చేస్తున్నారన్నారు. స్థాయి మరిచి దుర్భాషలాడుతూ చప్పట్లు కొట్టించుకుంటున్నారని, వీటి వల్ల దీర్ఘకాలికంగా ప్రయోజనం ఉండదన్నారు. రూ.4 వేల కోట్లు ముడుపులు తీసుకున్నానని తనపై ఆరోపణలు చేశారని, తన దగ్గర రూ.4 కోట్లు కూడా లేవని ఆయన చెప్పారు. ఎమ్మెల్యేల సభ్యత్వం రద్దుపై కాంగ్రెస్ నేతలే ఎటూ తేల్చుకోలేకపోతున్నారని, కాంగ్రెస్ అనుసరిస్తున్న వ్యూహం ఆ పార్టీకే నష్టమని ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు.

## బీజేపీకి నాగం గుడ్ బై




హైదరాబాద్, మేజర్‌న్యూస్: మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి బీజేపీకి గుడ్ బై చెప్పారు. నాగర్ కర్నూల్‌లోని అన అనుచరులతో సుదీర్ఘంగా సమావేశమైన అనంతరం ఆయన పార్టీని వీడుతున్నట్లు ప్రకటించారు. గత కొంత కాలంగా బీజేపీలో తనకు ప్రాధాన్యం ఇవ్వడం లేదని అసంతృప్తితో ఉన్న సంగతి తెలిసిందే. 2013లో బీజేపీలో చేరిన ఆయన అప్పట్నుంచి తన సేవల్ని సరిగ్గా వినియోగించుకోవడం లేదని వ్యతిరేకతతో ఉన్నారు. దీంతో ఆయన పార్టీ మారనున్నారని గత కొంత కాలంగా ప్రచారం కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో.. గురువారం ఆయన కీలక నిర్ణయాన్ని వెల్లడించడంతో ప్రచారానికి తెర దించారు. కాంగ్రెస్ పార్టీలో చేరితే బాగుంటుందని ఎక్కువ మంది కార్యకర్తలు అభిప్రాయబడుతున్నట్లు సమాచారం. అయితే, నాగం ఏ పార్టీలో చేరతారనే విషయాన్ని మాత్రం ఇంకా స్పష్టం చేయలేదు.

## రాజ్యసభ ఓటింగ్‌కు బీజేపీ దూరం: డాక్టర్ కె.లక్ష్మణ్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణలో జరిగే రాజ్యసభ ఓటింగ్‌లో పాల్గొనడం లేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మన్ తెలిపారు. పార్టీ కేంద్ర నాయకత్వం సూచన మేరకు నేటి రాజ్యసభ ఎన్నికల్లో బిజేపీ శాసన సభ్యులు, ఇటు టీఆర్ఎస్, అటు కాంగ్రెస్ పార్టీలకు సమాన దూరంగా ఉండాలని, ఓటింగ్‌లో పాల్గొనదూదని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇటీవల బిజేపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సమావేశమై రాజ్యసభ ఎన్నికల్లో పాల్గొనే విషయంచ చర్చించిన అంశాలను కేంద్ర పార్టీ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. పార్లమెంట్‌లో టీఆర్ఎస్ ఎంపీలు సభా కార్యక్రమాలకు అడ్డుతగలడాన్ని ఖండిసున్నట్లు లక్ష్మన్ తెలిపారు.

## రాష్ట్ర భవిష్యత్తు కేంద్రానికి తాకట్టు పెట్టారు



విజయవాడ, మేజర్‌న్యూస్ : రాష్ట్ర భవిష్యత్తును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రానికి తాకట్టు పెట్టారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, మాజీ మంత్రి పార్థసారధి విమర్శించారు. ప్రజా సంకల్పం వల్లే జాతీయ రహదారుల దిగ్భందం విజయవంతం అయ్యిందన్నారు. విజయవాడలోని పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో పార్థసారధి, పార్టీ ఎమ్మెల్యే ఆదిమూలపు సురేష్‌లు మాట్లాడారు. 2016లో కేంద్రం, హోదాకు బదులు ప్యాకేజీ ఇస్తామంటే స్వాగతించి, ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని పార్థసారధి ఈ సందర్భంగా చంద్రబాబుపై మండిపడ్డారు.

---

This is a public announcement for information purposes only and is not a Prospectus announcement and does not constitute an invitation or offer to acquire, purchase or subscribe to securities. Not for publication and distribution, directly or indirectly outside India.

भारत डायनामिक्स लिमिटेड
**BHARAT DYNAMICS LIMITED**

# BHARAT DYNAMICS LIMITED

Our Company was incorporated as a private limited company on July 16, 1970 as "Bharat Dynamics Private Limited" with the Registrar of Companies, Hyderabad under the Companies Act, 1956. The Board of Directors in their meeting held on October 07, 1970 passed a resolution for deleting the word 'private' from the name of our Company and the name of our Company was changed to "Bharat Dynamics Limited" pursuant to an amendment to the certificate of incorporation issued by the Registrar of Companies, Hyderabad. Our Company became a deemed public limited company under Section 43A of the Companies Act, 1956 with effect from July 01, 1975. Subsequent to the abolition of Section 43A of the Companies Act, 1956, with effect from December 13, 2000, our Company again became a private limited company. Further, our Company was converted to a public limited company and a fresh certificate of incorporation pursuant to conversion from private to public was issued by the RoC on October 27, 2017. For further details in connection with change in name and registered office of our Company, please see "*History and Certain Corporate Matters*" on page 140 of the Prospectus dated March 16, 2018 ("**Prospectus**").

**Registered Office:** Kanchanbagh, Hyderabad – 500 058, Telangana, India; **Corporate Office:** Plot no.38-39, TSFC Building, Near ICICI Towers, Financial District, Gachibowli, Hyderabad-500032, **Contact Person:** N. Nagaraja, Company Secretary and Compliance Officer; **Telephone:** +91 40 2434 4979 | **Fax:** +91 40 2434 0660 | **E-mail:** investors@bdl-india.com | **Website:** www.bdl-india.com; **Corporate Identification Number:** U24292TG1970GOI001353

## OUR PROMOTER: THE PRESIDENT OF INDIA, ACTING THROUGH THE MINISTRY OF DEFENCE, GOVERNMENT OF INDIA

**Our Company has Registered the Prospectus dated March 16, 2018 with the RoC and the Equity Shares are proposed to be listed on National Stock Exchange of India Limited ("NSE") and BSE Limited ("BSE") and the trading will commence on March 23, 2018.**

## BASIS OF ALLOTMENT

**INITIAL PUBLIC OFFERING OF 22,451,953 EQUITY SHARES OF FACE VALUE OF ₹10 EACH ("EQUITY SHARES") OF BHARAT DYNAMICS LIMITED (OUR "COMPANY" OR THE "ISSUER") THROUGH AN OFFER FOR SALE BY OUR PROMOTER, THE PRESIDENT OF INDIA, ACTING THROUGH THE MINISTRY OF DEFENCE, GOVERNMENT OF INDIA (THE "SELLING SHAREHOLDER"), FOR CASH AT A PRICE OF ₹ 428* PER EQUITY SHARE (THE "OFFER PRICE"), AGGREGATING TO ₹ 9527.88 MILLION (THE "OFFER"). THE COMPANY HAS RESERVED A PORTION OF 458,203 EQUITY SHARES FOR ALLOCATION AND ALLOTMENT TO ELIGIBLE EMPLOYEES (AS DEFINED HEREIN), ("EMPLOYEE RESERVATION PORTION"). THE OFFER LESS EMPLOYEE RESERVATION PORTION IS REFERRED TO AS THE NET OFFER. THE OFFER AND THE NET OFFER WILL CONSTITUTE 12.25% AND 12.00% RESPECTIVELY, OF THE PRE AND POST OFFER PAID-UP EQUITY SHARE CAPITAL OF OUR COMPANY.**

*A discount of approximately 2.34% was offered to Retail Individual Bidders ("*Retail Discount*") equivalent to ₹ 10 per Equity Share and to Eligible Employees Bidding in the Employee Reservation Portion ("*Employee Discount*") equivalent to ₹ 10 per Equity Share.

**Price Band: ₹ 413 to ₹ 428 per Equity Share of face value of ₹ 10 each. | Employee Discount and Retail Discount: ₹ 10 per Equity Share on Offer Price.**
**The Floor Price is 41.3 times the face value and the Cap Price is 42.8 times the face value. | Bids can be made for a minimum of 35 Equity Shares and in multiples of 35 Equity Shares thereafter.**

**Risks to Investors**

i. **The three Book Running Lead Managers associated with the Offer have handled 26 public issues in the past three years out of which 7 issues closed below the issue price on listing date.**
ii. **There are no comparable listed companies in India engaged in the same line of business as the Company, hence comparison with industry peers are not applicable.**
iii. **Further, investors should take note of risk factor number 2 on page 5 of the Prospectus titled "As a result of national security concerns, certain information in relation to our business and operations is classified as 'secret and confidential' pursuant to which we have not disclosed such information in the Prospectus nor provided such information to the BRLMs and other intermediaries and advisors involved in this Offer".**

## BID/OFFER PROGRAMME
## OPENED ON TUESDAY, MARCH 13, 2018 | CLOSED ON THURSDAY, MARCH 15, 2018

The Offer is being made in terms of Rule 19(2)(b)(iii) of the Securities Contracts (Regulation) Rules, 1957, as amended ("**SCRR**"), wherein at least 10% of the post-Offer Equity Share capital of our Company was offered to the public. The Offer is being made through the Book Building Process in accordance with Regulation 26(1) of the Securities and Exchange Board of India (Issue of Capital and Disclosure Requirements) Regulations, 2009, as amended ("**SEBI ICDR Regulations**"), wherein not more than 50% of the Net Offer was made available for allocation on a proportionate basis to Qualified Institutional Buyers ("**QIB Portion**"). 5% of the QIB Portion was made available for allocation on a proportionate basis to Mutual Funds only. The remainder of the QIB Portion was made available for allocation on a proportionate basis to all QIBs, including Mutual Funds, subject to valid Bids being received from them at or above the Offer Price. However, if the aggregate demand from Mutual Funds is less than 5% of the QIB Portion, the balance Equity Shares available for allocation in the Mutual Fund Portion will be added to the remaining QIB Portion for proportionate allocation to QIBs. Further, not less than 15% of the Net Offer was available for allocation on proportionate basis to Non-Institutional Bidders and not less than 35% of the Net Offer was available for allocation to Retail Individual Bidders in accordance with the SEBI ICDR Regulations, subject to valid Bids being received from them at or above the Offer Price. All Bidders shall participate in the Offer mandatorily through the Applications Supported by Blocked Amount ("**ASBA**") process by providing the details of their respective ASBA Accounts in which the corresponding Bid Amount will be blocked by the SCSBs. For details, see "*Offer Procedure*" on page 338 of the Prospectus.

The Offer received **178803** applications for **2860868** Equity Shares (prior to technical rejections) resulting in **1.28 times** subscription. The details of the applications received in the Offer from various categories are as under (prior to technical rejections):

| Sl No. | Category | No. of Applications applied | No. of Equity Shares | Shares Reserved as per Prospectus | No. of times Subscribed | Amount (₹) |
|---|---|---|---|---|---|---|
| A | Retail Individual Investors | 178112 | 10597370 | 7697813 | 1.38 | 4439234658 |
| B | Non-Institutional Investors | 282 | 1450225 | 3299063 | 0.44 | 620516540 |
| C | Qualified Institutional Buyers | 13 | 16497425 | 10996874 | 1.50 | 7059081925 |
| D | Eligible Employee | 396 | 63665 | 458203 | 0.14 | 26590690 |
| | **Total** | **178803** | **28608685** | **22451953** | **1.28** | **12145423813** |

**Final Demand**

A summary of the final demand as at different Bid prices is as under:

| Bid Price | No. of Equity Shares | (%) To Total | Cumulative Total | % Cumulative Total |
|---|---|---|---|---|
| 413.00 | 202545 | 0.69 | 29250480 | 100.00 |
| 414.00 | 5285 | 0.02 | 29047935 | 99.31 |
| 415.00 | 12180 | 0.04 | 29042650 | 99.29 |
| 416.00 | 1190 | 0.00 | 29030470 | 99.25 |
| 417.00 | 1995 | 0.01 | 29029280 | 99.24 |
| 418.00 | 40460 | 0.14 | 29027285 | 99.24 |
| 419.00 | 1715 | 0.01 | 28986825 | 99.10 |
| 420.00 | 23625 | 0.08 | 28985110 | 99.09 |
| 421.00 | 2555 | 0.01 | 28961485 | 99.01 |
| 422.00 | 2310 | 0.01 | 28958930 | 99.00 |
| 423.00 | 6125 | 0.02 | 28956620 | 99.00 |
| 424.00 | 1190 | 0.00 | 28950495 | 98.97 |
| 425.00 | 13020 | 0.04 | 28949305 | 98.97 |
| 426.00 | 4340 | 0.01 | 28936285 | 98.93 |
| 427.00 | 2835 | 0.01 | 28931945 | 98.91 |
| 428.00 | 19819835 | 67.76 | 28929110 | 98.90 |
| Cutoff | 9109275 | 31.14 | 9109275 | 31.14 |

The Basis of Allotment was finalized in consultation with the Designated Stock Exchange, being NSE on March 21, 2018.

**A. Allotment to Retail Individual Investors (after technical rejections)**

The Basis of Allotment to the Retail Individual Investors, who have placed bid at the Cut-Off Price or at the Offer Price of ₹ 428 (less discount of ₹ 10/-) per Equity Share, was finalized in consultation with NSE. This category has been subscribed to the extent of 1.18 times. The total number of Equity Shares Allotted in Retail Portion is 8636921 Equity Shares (Including 939108 shares spilled over from Employee and Non-Institutional Category) to 172085 successful Retail Individual Investors. The category-wise details of the Basis of Allotment are as under:

| Category | No. of Applications received | % of Total | Total No. of Equity Shares applied | % to Total | No. of Equity Shares allotted per applicant | Ratio | Total No. of Equity Shares allotted |
|---|---|---|---|---|---|---|---|
| 35 | 139447 | 81.03 | 4880645 | 47.77 | 35 | 1:1 | 4880645 |
| 70 | 14007 | 8.14 | 980490 | 9.60 | 57 | 1:1 | 798399 |
| 105 | 5979 | 3.47 | 627795 | 6.14 | 78 | 1:1 | 466362 |
| *105 | *1 Share is allocated for Sr. No. 3 in the ratio | | | | | 27:106 | 1523 |
| 140 | 2528 | 1.47 | 353920 | 3.46 | 100 | 1:1 | 252800 |
| 175 | 1376 | 0.80 | 240800 | 2.36 | 122 | 1:1 | 167872 |
| 210 | 1642 | 0.95 | 344820 | 3.37 | 144 | 1:1 | 236448 |
| 245 | 1055 | 0.61 | 258475 | 2.53 | 166 | 1:1 | 175130 |
| 280 | 449 | 0.26 | 125720 | 1.23 | 188 | 1:1 | 84412 |
| 315 | 215 | 0.12 | 67725 | 0.66 | 209 | 1:1 | 44935 |
| 350 | 897 | 0.52 | 313950 | 3.07 | 231 | 1:1 | 207207 |
| 385 | 136 | 0.08 | 52360 | 0.51 | 253 | 1:1 | 34408 |
| 420 | 289 | 0.17 | 121380 | 1.19 | 275 | 1:1 | 79475 |
| 455 | 4065 | 2.36 | 1849575 | 18.10 | 297 | 1:1 | 1207305 |
| **Total** | **172085** | **100.00** | **10217655** | **100.00** | | | **8636921** |

**B. Allotment to Non-Institutional Investors (After Technical Rejections)**

The Basis of Allotment to the Non-Institutional Investors, who have placed bid at the Offer Price of ₹ 428/- per Equity Share or above, was finalized in consultation with NSE. The Non-Institutional Portion has been subscribed to the extent of 0.43 times. The total number of Equity Shares Allotted in this category is 1424780 Equity Shares to 255 successful Non-Institutional Investors. The under subscribed portion of 1935244 shares were spilled over to QIB and Retail categories in the ratio of 50:35, respectively.

The category-wise details of the Basis of Allotment are as under: **(Sample)**

| Category | No. of Applications received | % of Total | Total No. of Equity Shares applied | % to Total | No. of Equity Shares allotted per applicant | Ratio | Total No. of Equity Shares allotted |
|---|---|---|---|---|---|---|---|
| 490 | 80 | 31.37 | 490 | 2.75 | 490 | 1:1 | 39200 |
| 980 | 4 | 1.57 | 980 | 0.28 | 980 | 1:1 | 3920 |
| 1015 | 1 | 0.39 | 1015 | 0.07 | 1015 | 1:1 | 1015 |
| 1260 | 1 | 0.39 | 1260 | 0.09 | 1260 | 1:1 | 1260 |
| 2100 | 5 | 1.96 | 2100 | 0.74 | 2100 | 1:1 | 10500 |
| 2310 | 4 | 1.57 | 2310 | 0.65 | 2310 | 1:1 | 9240 |
| 3500 | 7 | 2.75 | 3500 | 1.72 | 3500 | 1:1 | 24500 |
| 5600 | 2 | 0.78 | 5600 | 0.79 | 5600 | 1:1 | 11200 |
| 7000 | 3 | 1.18 | 7000 | 1.47 | 7000 | 1:1 | 21000 |
| 10500 | 1 | 0.39 | 10500 | 0.74 | 10500 | 1:1 | 10500 |
| 23345 | 4 | 1.57 | 23345 | 6.55 | 23345 | 1:1 | 93380 |
| 23380 | 1 | 0.39 | 23380 | 1.64 | 23380 | 1:1 | 23380 |
| 46725 | 3 | 1.18 | 46725 | 9.84 | 46725 | 1:1 | 140175 |
| 70070 | 1 | 0.39 | 70070 | 4.92 | 70070 | 1:1 | 70070 |
| 158865 | 1 | 0.39 | 158865 | 11.15 | 158865 | 1:1 | 158865 |
| 233625 | 1 | 0.39 | 233625 | 16.40 | 233625 | 1:1 | 233625 |

**C. Allotment to QIBs (after technical rejections)**

Allotment to QIBs, who have Bid at the Offer Price of ₹428 per Equity Share or above, has been done on a proportionate basis in consultation with NSE. This category has been subscribed to the extent of 1.50 times of QIB Portion. As per the SEBI ICDR Regulations, Mutual Funds were Allotted 5% of the Equity Shares of QIB Portion available i.e. 616923 Equity Shares (including spillover of 10160 and 569191 Equity Shares from Employee and NII categories respectively) and other QIBs, including Mutual Funds were Allotted the remaining available Equity Shares i.e. 11721529 Equity Shares (including spillover of 203200 and 1138378 Equity Shares from Employee and NII categories respectively) on a proportionate basis. The total number of Equity Shares Allotted in the QIB Portion is 12338452 Equity Shares, which were allotted to 12 successful QIB Bidders. The category-wise details of the Basis of Allotment are as under:

| Category | FIs/Banks | FPI/FII | MFs | ICs | Others | Total |
|---|---|---|---|---|---|---|
| QIB | 4 | 0 | 3 | 5 | 0 | 12 |

**D. Allotment to Eligible Employees (after technical rejections)**

The Basis of Allotment to the Eligible Employees, who have placed bid at the cut of price or at the Offer Price of ₹ 428 (less discount of ₹ 10/-) per Equity Share or above, was finalized in consultation with NSE. The Eligible Employees Portion has been subscribed to the extent of 0.11 times. The total number of Equity Shares Allotted in this category is 51800 Equity Shares to 289 successful Bidders. The under subscribed portion of 406403 shares were spilled over to QIB, Retail and NII categories in the ratio of 50:35:15, respectively.

The category-wise details of the Basis of Allotment are as under:

| Category | No. of Applications received | % of Total | Total No. of Equity Shares applied | % to Total | No. of Equity Shares allotted per applicant | Ratio | Total No. of Equity Shares allotted |
|---|---|---|---|---|---|---|---|
| 35 | 54 | 18.69 | 1890 | 3.65 | 35 | 1:1 | 1890 |
| 70 | 47 | 16.26 | 3290 | 6.35 | 70 | 1:1 | 3290 |
| 105 | 54 | 18.69 | 5670 | 10.95 | 105 | 1:1 | 5670 |
| 140 | 28 | 9.69 | 3920 | 7.57 | 140 | 1:1 | 3920 |
| 175 | 10 | 3.46 | 1750 | 3.38 | 175 | 1:1 | 1750 |
| 210 | 15 | 5.19 | 3150 | 6.08 | 210 | 1:1 | 3150 |
| 245 | 17 | 5.88 | 4165 | 8.04 | 245 | 1:1 | 4165 |
| 280 | 9 | 3.11 | 2520 | 4.86 | 280 | 1:1 | 2520 |
| 315 | 4 | 1.38 | 1260 | 2.43 | 315 | 1:1 | 1260 |
| 350 | 4 | 1.38 | 1400 | 2.70 | 350 | 1:1 | 1400 |
| 385 | 2 | 0.69 | 770 | 1.49 | 385 | 1:1 | 770 |
| 420 | 1 | 0.35 | 420 | 0.81 | 420 | 1:1 | 420 |
| 455 | 38 | 13.15 | 17290 | 33.38 | 455 | 1:1 | 17290 |
| 490 | 3 | 1.04 | 1470 | 2.84 | 490 | 1:1 | 1470 |
| 700 | 1 | 0.35 | 700 | 1.35 | 700 | 1:1 | 700 |
| 945 | 1 | 0.35 | 945 | 1.82 | 945 | 1:1 | 945 |
| 1190 | 1 | 0.35 | 1190 | 2.30 | 1190 | 1:1 | 1190 |
| **Total*** | **289** | **100.00** | **51800** | **100.00** | | | **51800** |

*The total reflects the data pertaining to all the applications received in Eligible Employees category.

The Board of Directors of the Company on March 21, 2018 has taken on record the Basis of Allotment of Equity Shares approved by the Designated Stock Exchange, being NSE and has allotted the Equity Shares to various successful Bidders. The Allotment Advice-cum-Intimations and/or notices are being dispatched to the address of the investors as registered with the depositories. Further, the instructions to the Self Certified Syndicate Banks for unblocking of funds, transfer to Public Offer Account have been issued on March 21, 2018 and payment to non-Syndicate brokers have been issued on March 22, 2018. In case the same is not received within ten days, investors may contact the Registrar to the Offer at the address given below. The Equity Shares Allotted to the successful Allottees have been uploaded on March 22, 2018 for credit into the respective beneficiary accounts subject to validation of the account details with the depositories concerned. The Company has filed the Listing applications with NSE and BSE on March 21, 2018. The Company has received listing and trading approvals from NSE and BSE and the trading will commence on or about March 23, 2018.

All capitalised terms used and not specifically defined herein shall have the same meaning as ascribed to them in the Prospectus.

**INVESTORS PLEASE NOTE**

The details of the allotment made have been hosted on the website of the Registrar to the Offer, Alankit Assignments Limited at www.alankit.com. All future correspondence in this regard may kindly be addressed to the Registrar to the Offer quoting full name of the first/ sole Bidder, Bid cum Application Form number, Bidder DP ID, Client ID, PAN, date of submission of Bid cum Application Form, address of the Bidder, number of Equity Shares applied for, the name and address of the Designated Intermediary where the Bid cum Application Form was submitted by the Bidder and a copy of the Acknowledgment Slip received from the Designated Intermediary at the address of Registrar.

Alankit

**ALANKIT ASSIGNMENTS LIMITED**
**Address:** 205 – 208, Anarkali Complex, Jhandewalan Extension, New Delhi, 110 055, India.
**Telephone:** +91 11 4254 1234; **Facsimile:** +91 11 4154 3474
**Email:** bdl_ipo@alankit.com; Website: www.alankit.com
**Investor Grievance ID:** bdl_igr@alankit.com
**Contact Person:** Pankaj Goenka/Bojimon
**SEBI Registration Number:** INR000002532

THE LEVEL OF SUBSCRIPTION SHOULD NOT BE TAKEN TO BE INDICATIVE OF EITHER THE MARKET PRICE OF THE EQUITY SHARES ON LISTING OR THE BUSINESS PROSPECTS OF BHARAT DYNAMICS LIMITED.

**For Bharat Dynamics Limited**
On behalf of Board of Directors
Sd/-
Company Secretary and Compliance Officer

**Date:** March 22, 2018
**Place:** Hyderabad

Bharat Dynamics Limited has registered the Prospectus with the RoC which was approved on March 19, 2018. The Prospectus is available on the websites of SEBI, BSE, NSE at www.sebi.gov.in, www.bseindia.com, www.nseindia.com, respectively and the websites of the BRLMs at www.sbicaps.com, www.idbicapital.com and www.yesinvest.in, respectively. Any potential investors should note that investment in Equity Shares involves a high degree of risk and for details relating to the same, please refer to the Prospectus including the section titled "*Risk Factors*" on page 14 of the Prospectus where available.

This announcement has been prepared for publication in India and may not be released in the United States. The announcement is not an offer to sell or a solicitation of any offer to buy securities of our Company in the United States. The Equity Shares have not been and will not be registered under the United States Securities Act of 1933, as amended ("**Securities Act**") or any state securities laws in the United States, and unless so registered, may not be offered or sold within the United States, except pursuant to an exemption from, or in a transaction not subject to, the registration requirements of the Securities Act and in accordance with any applicable U.S. state securities laws. The Equity Shares are being offered and sold outside the United States in offshore transactions in reliance on Regulation S under the Securities Act and the applicable laws of each jurisdictions where such offers and sales are made. There will be no public offering in the United States.

Adfactors 590

సూర్య
హైదరాబాద్
శుక్రవారం
23 మార్చి 2018

సంపాదకీయం
editpage@suryaa.com

“ ఇక దేశంలో ఉత్తర ప్రదేశ్ తరువాత రెండవ పెద్ద రాష్ట్రమైన, 48 లోక్‌సభ సీట్లు ఉన్న మహారాష్ట్రలో పాత మిత్ర పక్షాలు బిజెపికి చికాకులు కలిగించవచ్చు. గత సార్వత్రిక ఎన్నికలలో బిజెపికి 23 సీట్లు లభించగా మిత్ర పక్షం శివసేన 18 సీట్లు గెలుచుకున్నది. మహారాష్ట్రలో గత అసెంబ్లీ ఎన్నికల అనంతరం ఆ రెండు పార్టీల మధ్య సంబంధాలు కొంత క్షీణించాయి. దీని ప్రభావం బిజెపిపై పడవచ్చు. మరొక వైపు బిజెపిని అడ్డుకోవడానికి కొత్త ఫ్రంట్ ఏర్పాటు విషయమై నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) అధినేత, మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, మాజీ కేంద్ర మంత్రి శరద్ పవార్ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీతో ఇప్పటికే సంప్రదింపులు ప్రారంభించారు. ఉత్తరాదిన యుపి తరువాత మరొక కీలక రాష్ట్రమైన బీహార్‌లో సామాజిక ఇంజనీరింగ్ అవసరం కనిపిస్తోంది. 40 లోక్‌సభ సీట్లు ఉన్న బీహార్‌లో గత ఎన్నికలలో బిజెపి 22 సీట్లను, దాని రెండు మిత్ర పక్షాలు తొమ్మిది సీట్లను గెలుచు కున్నాయి. ఆ ఎన్నికలలో పోటీ కోసం ఆర్‌జెడి, కాంగ్రెస్ జత కట్టగా జనతా దళ్ (యు) విడిగా పోటీ చేసింది. జెడి (యు) ఇప్పుడు బిజెపితో చేతులు కలిపినప్పటికీ రాష్ట్రంలో ప్రధానంగా రెండు కారణాలతో బిజెపికి చిక్కులు ఎదురుకావచ్చు. ”

## 2019లో బిజెపికి కష్టమే!

గత సార్వత్రిక ఎన్నికలలో మిత్ర పక్షాలతో కలసి పోటీ చేసినా సొంతంగానే లోక్‌సభలో పూర్తి మెజారిటీ సాధించిన భారతీయ జనతా పార్టీ వచ్చే సంవత్సరం ఎన్నికలలో ఇతరుల ప్రమేయం లేకుండానే అధికారం కైవసం చేసుకోవాలనే లక్ష్యాన్ని పెట్టుకుంది. ఆ లక్ష్యానికి 'మిషన్ 2019' అని బిజెపి పేరు పెట్టుకున్నది కూడా. అయితే, ఆ లక్ష్య సాధన బిజెపికి కష్టం కావచ్చు. 2014లో బిజెపికి విజయాలను అందజేసిన ప్రధాన రాష్ట్రాలలోనే పరిస్థితి గడ్డుగా పరిణమించవచ్చు. ప్రధానంగా ఏడు రాష్ట్రాలు – ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్, గుజరాత్, ఆంధ్ర ప్రదేశ్, మధ్య ప్రదేశ్, రాజస్థాన్ దేశ రాజకీయాలలో అత్యంత ముఖ్యమైనవి. లోక్‌సభలోని 543 సీట్లలో 273 సీట్లు ఆ ఏడు రాష్ట్రాలలోనే ఉన్నాయి. ఇంకా చెప్పాలంటే మొత్తం లోక్‌సభ సీట్లలో వాటి ప్రాతినిధ్యం 36 శాతం అన్నమాట. వాస్తవానికి 2014 ఎన్నికలలో బిజెపి గెలిచిన 282 సీట్లలో 196 ఆ ఏడు రాష్ట్రాల నుంచే వచ్చాయి. బిజెపి మిత్ర పక్షాలు కూడా ఆ రాష్ట్రాలలో 44 సీట్లు గెలుచుకున్నాయి.

కాగా, రానున్న లోక్‌సభ ఎన్నికలలో బిజెపికి సవాళ్లు పార్టీకి కంచుకోటగా పరిగణిస్తున్న ఉత్తర ప్రదేశ్ నుంచే ఎదురు కావచ్చు. దేశంలోని అన్ని రాష్ట్రాలలోకి ఒక్క ఉత్తర ప్రదేశ్ నుంచే అత్యధికంగా 80 లోక్‌సభ సీట్లు ఉన్నాయి. గత ఎన్నికలలో యుపిలో బిజెపి ఏకంగా 71 సీట్లు హస్తగతం చేసుకోగా దాని మిత్రపక్షం అప్నా దళ్ రెండు సీట్లను గెలుచుకున్నది. అయితే, ప్రస్తుతం సమాజ్‌వాది పార్టీ, బహుజన్ సమాజ్ పార్టీ చేతులు కలిపినందున రాష్ట్రంలో సామాజిక సమీకరణాలు మారే అవకాశం ఉన్నది. ఇందుకు సూచికలు గోరఖ్‌పూర్, ఫూల్పూర్ లోక్‌సభ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికలలో వెలువడిన ఫలితాలే. యుపిని ఇంతకు ముందు పాలించిన ఎస్‌పి, బిఎస్‌పి రెండింటికీ బలమైన వోటు బ్యాంకులు ఉన్నాయి. ఇంకా ముఖ్యంగా ఆ రెండు పార్టీల వోట్లు పరస్పరం బదలీ అవుతాయి. ఉత్తర ప్రదేశ్‌లో బిజెపి అతి పెద్ద వోటు బ్యాంకు అయిన అత్యంత వెనుకబడిన వర్గాలు (ఎంబిసి) క్రమంగా కొత్త కూటమి వైపు దృష్టి సారిస్తున్నాయి. తాజా ఉప ఎన్నికలలో ఎస్‌పి ఆ రెండు స్థానాలకు ఎంబిసి అభ్యర్థులను నిలబెట్టింది.

ఇక దేశంలో ఉత్తర ప్రదేశ్ తరువాత రెండవ పెద్ద రాష్ట్రమైన, 48 లోక్‌సభ సీట్లు ఉన్న మహారాష్ట్రలో పాత మిత్ర పక్షాలు బిజెపికి చికాకులు కలిగించవచ్చు. గత సార్వత్రిక ఎన్నికలలో బిజెపికి 23 సీట్లు లభించగా మిత్ర పక్షం శివసేన 18 సీట్లు గెలుచుకున్నది. మహారాష్ట్రలో గత అసెంబ్లీ ఎన్నికల అనంతరం ఆ రెండు పార్టీల మధ్య సంబంధాలు కొంత క్షీణించాయి. దీని ప్రభావం బిజెపిపై పడవచ్చు. మరొక వైపు బిజెపిని అడ్డుకోవడానికి కొత్త ఫ్రంట్ ఏర్పాటు విషయమై నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) అధినేత, మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, మాజీ కేంద్ర మంత్రి శరద్ పవార్ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీతో ఇప్పటికే సంప్రదింపులు ప్రారంభించారు. ఉత్తరాదిన యుపి తరువాత మరొక కీలక రాష్ట్రమైన బీహార్‌లో సామాజిక ఇంజనీరింగ్ అవసరం కనిపిస్తోంది. 40 లోక్‌సభ సీట్లు ఉన్న బీహార్‌లో గత ఎన్నికలలో బిజెపి 22 సీట్లను, దాని రెండు మిత్ర పక్షాలు తొమ్మిది సీట్లను గెలుచు కున్నాయి. ఆ ఎన్నికలలో పోటీ కోసం ఆర్‌జెడి, కాంగ్రెస్ జత కట్టగా జనతా దళ్ (యు) విడిగా పోటీ చేసింది. జెడి (యు) ఇప్పుడు బిజెపితో చేతులు కలిపినప్పటికీ రాష్ట్రంలో ప్రధానంగా రెండు కారణాలతో బిజెపికి చిక్కులు ఎదురుకావచ్చు. ఆర్‌జెడి అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ తమ పార్టీ సాంప్రదాయక ముస్లిం, యాదవ్‌ల వోటు బ్యాంకుతో పాటు 'మహా దళిత్', అత్యంత వెనుకబడిన తరగతుల (ఇబిసిల) వోట్లపై దృష్టి కేంద్రీకరిస్తున్నారు. నితీశ్ వ్యతిరేకి, బీహార్ మాజీ ముఖ్యమంత్రి అయిన జీతన్ రామ్ మాంఝీతో లాలూ పొత్తు పెట్టుకున్నది అందుకే. వాస్తవానికి కొత్త సామాజిక సమీకరణాలు ఇటీవలి ఉప ఎన్నికలలో ఆర్‌జెడి విజయాలలో భారీ పాత్ర పోషించాయి. బిజెపికి మరొక మిత్ర పక్షం నేత ఉపేంద్ర కుష్వాహ నుంచి కూడా సమస్య ఎదురుకావచ్చు. కుష్వాహకు ఇబిసిలలో పలుకుబడి ఎక్కువగా ఉన్నది. రానున్న లోక్‌సభ ఎన్నికలలో ఆయన బిజెపితో కలసి పోటీ చేసే అవకాశాలు అంతగా కనిపించడం లేదు.

ప్రధాని నరేంద్ర మోడీ, బిజెపి జాతీయ అధ్యక్షుడు అమిత్ షా స్వరాష్ట్రం గుజరాత్‌లో వారికి యువ నేతలు పెను సవాల్ విసురుతున్నారు. బిజెపికి పెట్టని కోటగా ఉన్న గుజరాత్‌లో గత లోక్‌సభ ఎన్నికలలో మొత్తం 26 సీట్లనూ పార్టీ కైవసం చేసుకున్నది. కాని ఈ పర్యాయం హార్దిక్ పటేల్, అల్పేష్ ఠాకూర్, జిగ్నేష్ మెవాని బలమైన యువ నేతల త్రయంగా ఆవిర్భవించడం రాష్ట్రంలో బిజెపి లెక్కలను మార్చివేసింది. గత శాసనసభ ఎన్నికలలో వారు అమిత ప్రభావం చూపగా బిజెపి చావు తప్పి కన్ను లొట్టబోయిన చందంగా గెలిచి మళ్లీ అధికార పీఠాన్ని అధిష్ఠించింది. అక్కడ బిజెపి మళ్లీ ఎక్కువ లోక్‌సభ సీట్లను గెలవాలని అనుకుంటే సరికొత్త వ్యూహంతో ఆ నేతల త్రయం దూకుడుకు అడ్డుకట్ట వేయవలసి ఉంటుంది. మధ్య ప్రదేశ్, రాజస్థాన్‌లలో కూడా కాంగ్రెస్ ఇటీవలి కాలంలో పుంజుకోవడం బిజెపికి ఇబ్బందికరమే.

ఇక దక్షిణాదిలో కర్నాటక తరువాత ఒకింత బలం ఉన్నట్లుగా భావిస్తున్న రెండు తెలుగు రాష్ట్రాలలో బిజెపి కొత్త మిత్రుల కోసం వెతుకులాడవలసి ఉంటుంది. తెలుగు దేశం పార్టీతో కలసి అధికారం పంచుకున్న ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రత్యేక హోదాపైన, బడ్జెట్‌లో తగినన్ని నిధులు కేటాయించని అంశంపైన రేగిన వివాదంతో ఆ పార్టీ బిజెపితో తెగతెంపులు చేసుకున్న సంగతి విదితమే. టిడిపి కేంద్ర ప్రభుత్వంలో నుంచి కూడా వైదొలగింది. . ఈ నేపథ్యంలో ఇటు బిజెపి, అటు టిడిపి కూడా కొత్త మిత్ర పక్షాల కోసం చూస్తున్నాయి. గత ఎన్నికలలో టిడిపి తోడ్పాటుతో కొన్ని సీట్లు గెలుచుకున్న బిజెపి వచ్చేసారి ఆ సీట్లను నిలుపుకోవడం కష్టం కావచ్చు. ప్రత్యేక హోదా, బడ్జెట్‌లో ఎపికి జరిగిన అన్యాయం అంశాలపై రాష్ట్ర ప్రజలలో కూడా ఆగ్రహం కానవస్తోంది. వారి ఆగ్రహాన్ని బిజెపి ఎలా చల్లారుస్తుందనేది ప్రశ్న.

# హోదా నిరసనలకు జత కలసిన జనం

సత్య ఎంవిఎస్– హైదరాబాద్

- టిడిపిని పలుచన చేసే కుట్ర జరుగుతోందన్న సబ్బం హరి
- బిజెపితో వైసిపి, జనసేన కలిసాయని ఆరోపణలు
- విశ్వాసంతో కూడిన అవిశ్వాసం ఎలా సాధ్యమన్న దేశం
- ప్రధాని మోడీపై నమ్మకం ఉందని వైసిపి నేతల ప్రకటన
- ఏపిలో పాగాకు కమలనాథులు కోట్లు కేటాయింపు?



ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు కోసం ప్రత్యేక హోదా సాధన సమితి ఇచ్చిన పిలుపు మేరకు గురువారం నాడు ఏపీలో పలు చోట్ల జాతీయ రహదారులపై పార్టీలు నిరసన కార్యక్రమాలు చేపట్టాయి పార్టీల నిరసన కార్యక్రమాలతో రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల ట్రాఫిక్ జామ్ అయింది. ఈ ఆందోళన కార్యక్రమానికి బిజెపి మినహా అన్ని పార్టీలు మద్దతును ప్రకటిం చాయి. హైవేల దిగ్బంధనం, రహదారులపై నిరసనల కార్య క్రమాల్లో ఏపీ రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిడిపి నేతలు కూడ పాల్గొన్నారు. అధికార, విపక్ష పార్టీలకు చెందిన నేతలతో పాటు పోటా పోటీగా ప్రజలు పెద్ద ఎత్తున ఈ నిరసన కార్యక్ర మాల్లో పాల్గొనటంతో హోదా సెంటిమెంటు ఎంత బలంగా ఉందో అర్థమం చేసుకోవచ్చు. ఓవైపు ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ హోదా సాధ్యం కాదని, సెంటి మెంటు ఆధారంగా నిధులు ఇవ్వలేమని చెపుతుంటే ప్రత్యేక హోదా హామిని నీరుగార్చి ఏపీ ప్రజల సెంటిమెంటుతో ఆడుకుంటున్నారే కాబట్టి తమ పార్టీకి చెందిన కేంద్రమంత్రుల చేత రాజీనామాలు చేయించి, ఎన్‌డిఏ కూటమి నుంచి బైటకు వచ్చిన అధికార టీడీపీ హోదా పోరుకు సిద్ధమైంది. ఎన్డీయే సర్కారు ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వకపోవడంతోపాటు.. చులకనగా చూడడంతో జనం మరింత రగిలిపోతున్నారు. రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయానికి నిరసనగా ఎన్డీయే సర్కారుపై టీడీపీ ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై చర్చకు రాకుండా కుట్ర చేయడంపైనా జనంలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నట్లు స్పష్టం అవుతోంది. .

మరోవైపు జనసేనాని వెనక బీజేపీ ఉందన్నది ముమ్మాటికీ నిజమని, దేశంలో ప్రాంతీయ పార్టీలను అణగదొక్కాలని మోదీ–షా ద్వయం వ్యూహ రచన చేసిందని ఆరోపించారు. వారి కుట్రల వల్లే ఏపీకి ఇన్ని కష్టాలు వచ్చా యని సబ్బం హరి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయంగానూ సంచలనం సృష్టిస్తున్నాయి. ఇదే అంశంపై పలు పర్యాయాలు పవన్ కళ్యాణ్ ఖండించినా ప్రజలు నమ్మటంలేదని ఇందుకు ప్రధాన కారణం మోదీపై అవిశ్వాసం పెడితే తాను ఢిల్లీకి వెళ్లి అన్ని పార్టీల మద్దతు కూడగడతానన్న పవన్, ఇప్పుడు రోజుకో రకంగా మాట్లాడుతున్నారని, ఇలాంటి చర్యల వల్ల ఆయన గ్రాఫ్ దారుణంగా పడిపోయిందన్నారు. అవిశ్వాసానికి మద్దతు ఇస్తానన్న వ్యక్తి, ఇప్పుడు నాటకాలని అనడంతో ప్రజల్లో పవన్‌పై నమ్మకం పోయిందంటూ హరిబాబు చేస్తున్న వ్యాఖ్యలు ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశమైంది. బీజేపీ చెప్పినట్టు నడవడానికి వైసీపీ అంగీకరించిందని, అయితే ఈ విషయాన్ని బహిరంగంగా చెబితే మైనారిటీలు దూరమవుతారనే ఉద్దేశంతో జగన్ బయటపెట్టడం లేదని సబ్బం హరి అన్నారు. మోదీ హోదా ఇస్తారనే విశ్వాసం ఉందంటూనే బీజేపీతో పోరాటం చేస్తామంటున్న జగన్ ఎలా చేస్తారన్న విషయాన్ని వెల్లడించాలని నిలదీసారు.

అయితే ఇంకోవైపు ఇదే అంశాలపై తెలుగుదేశం పార్టీ వరుస ఆరోపణలు చేస్తూ వస్తోంది. వైసీపీ–జనసేనలను ఉపయోగించుకుని టీడీపీని తొక్కేయ డానికి బీజేపీ ప్రయత్నిస్తోందంటూ, ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శాసనసభలో ప్రకటించినప్పుడు వైసిపి, జనసేనలు ధీటుగా స్పందించలేదని, ఇది ఖచ్చితంగా తమ ఆరోపణలు వాస్తవాన్ని చూపిస్తున్నాయని తెలుగు దేశం వర్గాల కథనం. హోదా ఇచ్చే ప్రశ్న లేదని, కేంద్ర రపభుత్వం చెపు తున్నా, వైసిపి ఇప్పటికీ హోదా గనుక ఇస్తే.. అది బీజేపీకే సాధ్యమనే తరహా లో మాట్లాడుతోందని టీవల జాతీయ న్యూస్ చానల్ 'ఇండియా టుడే'లో ప్రత్యేక హోదాపై జరిగిన చర్చలో భాగంగా.. వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయ సాయి రెడ్డి తాము అధికారంలోకి రాగానే ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చినా ఆ పార్టీకి చిత్తశుద్ధి లేదని, ఆ పార్టీని నమ్మలేమని పేర్కొన్నారు. హోదా విషయంలో కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదన్న విజయసాయి బీజేపీపై సానుకూలంగా స్పందించడం గమనార్హం. బీజేపీ మాత్రమే హోదా ఇవ్వగలదని, మోదీ తమ డిమాండ్ను అంగీకరిస్తారన్న నమ్మకం ఉందని విజయసాయి వ్యాఖ్యానించారు. ఆయన వ్యాఖ్యలను బట్టి చూస్తే.. బీజేపీతో జతకట్టడానికి ఆ పార్టీ ఉవ్విళ్లూరుతున్నట్టే కనిపిస్తోందన్నది రాజకీయవర్గాలు భావిస్తున్నాయి. హోదా బీజేపీ మాత్రమే ఇవ్వగలదన్న నమ్మకాన్ని వైసీపీ ఓవైపు వ్యక్తం చేస్తూనే.. మరోవైపు అవిశ్వాసానికి సిద్ధపడుతుండటం విమర్శలకు తావిస్తోంది. అంటే, కేవలం టీడీపీని ఇరుకునపెట్టేందుకే ఆ పార్టీ అవిశ్వాస తీర్మానం అంటూ హడావుడి చేస్తుందా? అన్న చర్చ జరుగుతోంది.

మిత్రపక్షంగా ఉన్న టీడీపీనే పట్టించుకోనివాళ్లు వైసీపీ కోరితే మాత్రం హోదా ఇస్తారా?.. ఈ విషయంలో ఏం చూసుకుని వైసీపీ అంత ధీమాగా ఉందన్నది ఎవరికీ అంతుచిక్కని విషయం. ఒకవేళ నిజంగానే టీడీపీ స్థానంలో వైసీపీ ఎన్డీయేలో చేరినంత మాత్రాన రాష్ట్రానికి హోదా వచ్చేస్తుందా?.. దమ్ముంటే కేంద్రం నుంచి బయటకొచ్చి పోరాడాలని నిన్నటిదాకా సవాళ్లు విసిరిన వైసీపీయే.. ఇప్పుడు బీజేపీని నెత్తికెక్కించుకుంటే.. కచ్చితంగా పార్టీ ప్రయోజనాల కోసం వైసీపీ ఈ పనిచేసిందని జనం భావించగలరా అన్నది ప్రశ్నార్థకం. ఇక వైసిపిలో నంబర్2గా ఉన్న సాయి రెడ్డి కేంద్రంతో సఖ్యత కొనసాగించేందుకు ప్రయత్నించడం, తరచూ ప్రధాని మోదీని కలిసేందుకు ఉవ్విళ్లూరడం అందరికీ తెలిసిందే. గత ఏడాది రాష్ట్రానికి న్యాయం జరగకపోతే తన ఎంపీలతో రాజీనామాలు చేయిస్తానని ప్రకటించిన వైసిపి అధినేత జగన్ ఆపై ఆ మాట మారిచారన్న అప ప్రద కూడా ఉంది. ఇటీవల పాదయాత్ర సందర్భంగా ఈ అంశాన్ని ప్రస్తావించినప్పుడు, రాజకీయాల్లో చాతుర్యం, సంయమనం ఉండాలని సూత్రీకరించారు. తాము సభలో ఉంటేనే కేంద్రంపై ఒత్తిడి చేయగలమని ఆ పార్టీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి కూడా చెప్పడం విశేషం. అయితే ఇప్పుడు మోదీపైనే విశ్వాసం ఉందని చెపుతూ, హోదా ఇవ్వాల్సిన మోడీని జాతీయ మీడియాలో వీలైనంతగా కొని యాడటం, చంద్రబాబుపై దుమ్మెత్తి పోయటం వెనుక అనేక రాజకీయ ప్రయోజనాలునన్నాయన్నదీ వాస్తవమని రాజకీయ విశ్లేషకులూ పేర్కొంటున్నారు.

కాగా నటుడు శివాజీ బిజెపి దక్షిణాదిన విస్తరించేందుకు చేస్తున్న వ్యవహారాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. 2019 ఎన్నికలే టార్గెట్‌గా ఓ జాతీయ పార్టీ దక్షిణాదిపైఆపరేషన్ ద్రవిడచేపట్టిందని ఇందులో భాగమే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోఆపరేషన్ గరుడగా నిర్ణయించారని, దీని వెనుక గురు అనే వ్యక్తి ఉన్నాడంటూ చేసిన వ్యాఖ్యలు ఏపిలో చర్చపచర్చలకు దారి తీసాయి. ఈ ఆపరేషన్ ఖర్చు మొత్తం రూ. 4800 కోట్లని..ఇందులో కొంత తరలించారని, 2019 టార్గెట్ ఆంధ్రప్రదేశ్‌గా బిజెపి వ్యూహాలు జరుపుందంటూ చేసిన వ్యాఖ్యలపై బిజెపి నేతలు స్పందించేందుకు నిరాకరించారు.

ఇక బిజెపి నేతలు కూడా రంగ ప్రవేశం చేసారు. హోదా వద్దని ప్యాకేజ్ ఇస్తే చాలని ప్రకటించిన బాబు, తీరా నిధులన్నీ అందుకుని మోడీకి అడ్డం తిరిగాడన్నది ఆ పార్టీ నేతలు ఆరోపణల పరంపర ప్రారంభించారు. మేరకు ఇప్పటి వరకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన నిధులు, ఏపీకి చేసిన మేళ్లను ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి కార్యకర్తలను సమాయత్తం చేయనున్నారు.

## ప్రత్యేక మతంగా లింగాయత

### వీరశైవ లింగాయత సామాజిక వర్గం డిమాండ్

శ్రీనివాస్ చిరిపోతుల– జయశంకర్ భూపాల పల్లి జిల్లా.

– కన్నడనాట జనాభాలో 17శాతం జనాభాగా ఉన్నలింగాయత, వీరశైవ లింగాయతలను ఒక ప్రత్యేక మతంగా గుర్తిస్తూ కర్ణాటక రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకున్నది. వారికి మతపరమైన మైనార్టీ హోదాను కల్పించాలన్న జస్టిస్ నాగమోహన్ దాస్ కమిటీ సిఫార్సులను ఆమోదించింది.

224 అసెంబ్లీ స్థానాల్లో వందకుపైగా నియోజకవర్గాల్లో నిర్ణయాత్మక శక్తిగా ఉండడం జరిగింది. బీజేపి ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రచారంలో ఉన్నటువంటి యడ్యూరప్ప కూడా లింగాయత్ సామాజికవర్గానికి చెందినవారే. ఈ అంశాన్ని ఆసరాగా చేసుకొని సహజంగా ఉండే ప్రభుత్వ వ్యతిరేకతను వాడుకొని కర్ణాటకలో పాగా వేయాలని చూస్తున్న బిజెపికి ఇప్పుడు సిద్ధరామయ్య నిర్ణయం శరాఘాతంగా మారింది.

నిజానికి సిద్ధరామయ్య మత మైనార్టీలుగా గుర్తింపు నిర్ణయంతో లింగాయత్ లకు ప్రత్యేకంగా ఒరిగేదేమి లేదు. 2003 నుంచి ప్రత్యేక మత గుర్తింపు కోసం ఆందోళన ప్రారంభమైంది. ఈ ఉద్యమం క్రమంగా బలపడి 2017లో కర్ణాటకలో సుమారు మూడు లక్షల మందితో మహా ప్రదర్శన నిర్వహించారు. వేదాలను తిరస్కరిస్తూ, పరంపరాగత మత గురువుల బోధలపై ఆధారపడి నడుస్తున్న బౌద్ధ, సిక్కు మతాల్లాగా లింగాయత ప్రత్యేక మతమనే వాదన లింగాయతల్లో బలంగా ఉంది.

12వ శతాబ్దం నాటి బసవేశ్వరుని బోధనలతో వురుదుపోసుకున్న లింగాయత హిందూ బ్రాహ్మణవాదంపై తిరుగుబాటుగా దేశీయంగా వచ్చిన మతవాద సంస్కరణోద్యమాల్లో బౌద్ధం తర్వాత అంతటి ప్రాధాన్యం, విశిష్టత కలిగినదని చెప్పవచ్చు.

కాలక్రమంలో లింగాయత్‌లు, వీరశైవ లింగాయత్లు రెండు వర్గాలుగా చీలిపోయినా లింగాయత్ లు, వీరశైవ లింగాయత్ లు వేదాల ఆధిపత్యాన్ని , నిచ్చెనమెట్ల కులవ్యవస్థను వ్యతిరేకించిన ప్రజాస్వామ్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది. సహజంగానే తాత్విక విషయాల విషయంలో బిజెపి చెబుతున్న మెజార్టీ వాదానికి, లింగాయత్ చెబుతున్న దానికి మధ్య వైరుధ్యం ఉన్నది. సరిగ్గా ఈ వైరుధ్యాన్ని కర్ణాటక ముఖ్యమంత్రిగా సిద్ధరామ య్య తనకు అనుకూలంగా మలచుకునే ప్రయత్నం చేశారనడంలో ఎలాంటి సందేహం లేదు.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 25ప్రకారం ప్రత్యేక గుర్తింపుతో ప్రచారం నిర్వహించుకోవచ్చు. ఆర్టికల్ 28ప్రకారం మతపరమైన అధికారిక కార్యక్రమాల్లో ప్రత్యేక స్థానం దక్కుతుంది. ఇప్పటికే ఉత్తర కర్ణాటకలో విద్యా, వ్యాపార సంస్థల్లో గణనీయ ప్రాబల్యం కలిగిన లింగాయత్ ప్రత్యేక మత మైనార్టీ హోదాతో ప్రయోజనం పొందుతారు. ఈ విధమైన సున్నితమైన అంశాలను ఎన్నికల్లో ఓట్ల కోసం వాడుకోవడంలోనే ప్రధాన సమస్య ఉంది. ఈ నేపథ్యంలోనే కర్ణాటక ప్రభుత్వం లింగాయత్, వీరశైవ లింగాయత్ లను మత మైనార్టీలుగా గుర్తించడం గమనార్హంగా ఉంది.

# తెరపైకి వచ్చిన మరో తృతీయం?

- ఎన్‌డిఏ నుంచి జారుకుంటున్న బిజెపి మిత్రులు
- ఉత్తరాది పార్టీలకు దీటుగా కేసీఆర్ థర్డ్ ఫ్రంట్
- ఆ కూటమి బిజెపిదేనని కాంగ్రెస్ ఘాటు విమర్శలు
- మళ్లీ ఫ్రంట్ ఏర్పాటు చేస్తానంటున్న శరద్ యాదవ్
- అఖిలేష్, మాయావతిలతోనూ మంతనాలు ఆరంభం



ఎం.రాంగోపాల్ – హైదరాబాద్

దేశ రాజకీయాల్లో పెను మార్పులు రావాలంటూ, అదీ కూడా ప్రజల్లో నుంచే రావాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, తెరాస అధినేత కేసీఆర్ పిలువునిచ్చి తృతీయ కూటమి ఏర్పాటుకు అన్ని యత్నాలు ప్రారంభించారు. దేశంలో కాంగ్రెస్, బిజెపిలకు వ్యతిరేకంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు తనవంతు ప్రయత్నం చేస్తామని తెలియజేస్తూ అందుకు అనుగుణంగానే ఢిల్లీలో నేతలని, ఇటీవల కొల్‌కతా వెళ్లి మమతా బెనర్జీని కలుస్తూ వస్తున్నారు.

దేశంలోని 29 రాష్ట్రాల్లో 21 రాష్ట్రాలు బీజేపీ చేతిలోకి వెళ్లడంతో ఆ పార్టీ నిర్దేశించుకున్న కాంగ్రెస్ ముక్త్ భారత్ యాత్రని అప్రహితంగా కొనసాగిస్తూ వస్తోంది. ఇప్పుడు మధ్య,ఈశాన్య రాష్ట్రాల్లో మొత్తంగా పాగా వేసింది. ఒడిశా, పశ్చిమబెంగాల్ మాత్రమే కొరకరాని కొయ్యగా మారటంతో పాటు కాంగ్రెస్ చేతిలో పంజాబ్, కర్ణాటక, మిజోరాం రాష్ట్రాలు మాత్రమే మిగిలిపోయాయి.పశ్చిమబెంగాల్, ఒడిషా, ఢిల్లీ, తెలంగాణ, కేరళ ప్రాంతీయ పార్టీల చేతిలో ఉన్నాయి. ఇప్పుడు దానికి దక్షిణాది రాష్ట్రాలతో పాటు వచ్చే ఎన్నికల్లో కర్నాటక, పశ్చిమ బెంగాల్, ఒడిశాలో పాగా వేయాలని విశ్వప్రయత్నాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో తెలంగాణ సీఎం మూడో కూటమిపై చేసిన ప్రకటన సంచలనంగా మారిందన్నది నిజం. కాంగ్రెస్, బీజేపీల వెనుక జాతీయ స్థాయిలో కొత్త శక్తి అవసరం ఉందని.. దేశంలో ప్రభలమైన మార్పు అత్యవసరమని విశ్లేషణలు జోడించారు. మూడో ఫ్రంట్ దిశగా అడుగులు వేస్తే.. దానికి తానే నాయకత్వం వహిస్తానని చెప్పుకు రావటంతో పాటు అటు తమిళనాడు నుంచి డీఎంకే నేత స్టాలిన్, యూపీలో ములాయం–అఖిలేష్, మాయావతి, బీహార్లో లాలూ అలా అందరితో కలిసి వెళ్లే ప్రయత్నాలను కేసీఆర్ ఇప్పటికే మొదలుపెట్టినట్లు ఆ పార్టీ వర్గాలలో వినిపిస్తోంది. దీనికి తోడు ఉత్తరాధి పార్టీలకు అతీతంగా దక్షిణాధిన వున్న ప్రాంతీ య పార్టీలన్నీ ఏకతాటిపైకి రావటం ఖాయమనే సంకేతం కేసీఆర్ ఇచ్చినట్టే కనిపించింది.

అయితే ఈ థర్డ్ ఫ్రంట్ పై ఎవరి అంచనాలు ఎలా ఉన్నా ఎవరి విశ్లేషణలు ఎలా సాగినా కాంగ్రెస్‌లో మాత్రం పలు అనుమానాల్ని రేపింది. మూడో కూటమి వెనక కమలనాథులు ఉన్నారని హస్తం పార్టీ అంచనా వేస్తోంది. థర్డ్ ఫ్రంట్ ఏర్పాటు కోసం కొన్ని ప్రాంతీయ పార్టీలకు మోడీ నిధులు ఇచ్చారనే ఆరోపిస్తోంది. థర్డ్ ఫ్రంట్ వెనుక ప్రధాని మోడీ ఉన్నారనే ఆరోపణలకు కాంగ్రెస్ ఎన్నో కారణాలు చెబుతోంది. ప్రస్తుతం దేశంలో మోడీ హవా తగ్గుతోందని అంచనా వేస్తోంది. ఎందుకంటే వరుసగా కొత్త రాష్ట్రాల్లో జెండా ఎగరేస్తున్న బీజేపీకి తామే అధికారంలో ఉన్న రాజస్థాన్, మధ్య ప్రదేశ్ లోక్ సభ, అసెంబ్లీ ఉప పోరులో ఆ పార్టీకి పరాజయమే మిగిలింది.

ఈ క్రమంలో ఇప్పటికే ఎన్డీఏలో కూడా లుకలుకలు బిజెపిని ఇబ్బంది పెడుతున్నాయి. ఇప్పటికే ఎన్నో ఏళ్లుగా మిత్రపక్షంగా ఉన్న శివసేన వచ్చే ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేస్తామని ప్రకటించింది. అకాలీదళ్ కూడా అసంతృప్తి స్వరం వినిపిస్తోంది. విభజిత ఆంధ్రప్రదేశ్‌కి నిదులు, విభజన హామీల విషయంలో కేంద్రం మోసం చేసిందంటూ తెలుగుదేశం పార్టీ బైటకొచ్చి కేంద్రంతో పోరాటాన్ని ఆరంభిం చింది. ఇదే జాబితాలో ఎన్డీఏ కూటమిలోని ఇరత పార్టీలు చేరితే మరింత ప్రమాదం అన్నది బిజెపి నేతలను కలవరపాటుకు గురిచేస్తోంది.

ఈ క్రమంలో వచ్చే సాధారణ ఎన్నికల కోసం భారతీయ జనతా పార్టీకి వ్యతిరేకంగా చాలా పార్టీలతో కలిసి పెద్ద కూటమిని ఏర్పాటు చేసిందుకు మరోవైపు జేడీయూ నేత శరద్ యాదవ్ కూడా పావులు కదుపుతున్నాడు. కేవలం సామాజిక న్యాయం మాత్రమే విస్తరిస్తోన్న మతతత్వాన్ని ఆవుతుందని ఇందుకోసమే తాను పోరాటం చేసానంటూ నినదించారు. 2019 వరకు భాజపాకు వ్యతిరేకంగా పెద్ద కూటమి ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేసిన ఆయన కేసీఆర్ కూటమిగురించి పెద్దగా పట్టించుకున్న దాఖలాలు కనిపించడంలేదు.

భాజపాకు వ్యతిరేకంగా పార్టీలు ఏకం చేసేందుకు ప్రయత్నిస్తున్నానని గతంలో తాను ఎన్డీఏ కన్వీనర్‌గా పనిచేసినప్పుడు వాజ్‌పేయి, ఎల్ కే అద్వాణీల నాయకత్వంలో జాతీయ అజెండా వేరుగా ఉండేదని, ఇప్పుడు పరిస్థితి మారిందని చెప్పిన శరద్ యాదవ్. మొదట కూటమి ఏర్పాటు కానివ్వండి. ప్రస్తుతం నా లక్ష్యం పార్టీలను ఏకం చేయడమే. నేను పదకొండు సార్లు ఎంపీగా ఎన్నికయ్యాను. నాలుగు సార్లు రాజీనామా చేశాను. ఇప్పుడు నాకు దేశమంతా పర్యటించడానికి, ప్రజలను ఏకతాటిపై తెచ్చేందుకు సమయం లభించింది అని యాదవ్ చెప్పడంతో కేసీఆర్ కూటమితో తనకు సంబంధంలేదన్న విషయాన్ని మరోమారు స్పష్టం చేసినట్లు కనిపిస్తోంది. యూపీలోని గోరఖ్‌పూర్, ఫుల్‌పూర్ నియోజకవర్గాల్లో ఎస్పీ, బీఎస్పీ కూటమి గెలువు విపక్షాల ఐక్యతకు మంచి సందేశాన్నిస్తున్నాయన్న ధీమా వ్యక్తం చేసిన శరద్ యాదవ్ ఇటీవల సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్‌ను కలిసి కూటమి ఏర్పాటు విషయంపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ క్రమంలోనే త్వరలో బీఎస్పీ అధినేత్రి మాయావతిని, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబును, ఎన్‌డిఏలోని అసంతృప్త పార్టీలతో పాటు పశ్చిమబెంగాల్ సిఎం మమతని కలవనున్నారు. మరి తృతీయ కూటమిగా ఏది నిలబడుతుందో చూడాలి.

## చరిత్రలో ఈరోజు


### మార్చి 23

జననాలు
1749 : ఖగోళ శాస్త్రవేత్త పియర్ సైమన్ లాప్లేస్
1893 : భారత దేశ ప్రముఖ ఆవిష్కర్త, ఇంజనీర్ జి.డి.నాయుడు
1910: ప్రముఖ సోషలిస్టు నాయకుడు రామమనోహర్ లోహియా
1953: అశోక్ దాస్, భారతీయ అమెరికన్ సైద్ధాంతిక భౌతిక శాస్త్రవేత్త.
1968: మేకా శ్రీకాంత్, ప్రముఖ తెలుగు సినిమా నటుల్లో ఒకడు
మరణాలు
1931: భగత్ సింగ్, భారత జాతీయోద్యమ నాయకుడు.
1931: సుఖ్ దేవ్, భారత జాతీయోద్యమ నాయకుడు
1931: రాజ్ గురు, స్వాతంత్ర్య ఉద్యమ విప్లవకారుడు

### భగత్‌సింగ్

భగత్‌సింగ్ (సెప్టెంబరు 22, 19071 మార్చి 23, 1930) స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రఖ్యాత ఉద్యమకారుడు. భారత స్వాతంత్ర్యోద్యమంలో పోరాడిన అత్యంత ప్రభావశీల విప్లవకారులలో ఆయన ఒకడు. ఈకారణంగానే 'షహీద్ భగత్‌సింగ్‌గా కొనియాడబడతాడు'. చరిత్రకారుడు కె.ఎన్. పణిక్కర్ ప్రకారం భగత్ సింగ్, భారతదేశంలో ఆరంభ మార్క్సిస్టు. భగత్ సింగ్ హిందుస్తాన్ సోషలిస్టు రిపబ్లికన్ పార్టీ స్థాపక సభ్యులలో ఒకడు. హిందూస్తాన్ గణతంత్ర సంఘంలో ఒక్కో మెట్టు ఎక్కుతూ అనతికాలంలోనే అందులోని నాయకుల్లో ఒకడుగా ఎదిగిన ఆయన ఆ తర్వాత దానిని హిందూస్తాన్ సామ్యవాద గణతంత్ర సంఘంగా మార్చాడు. లాలా లజపత్‌రాయ్ హత్య నేపథ్యంలో ఒక పోలీసు అధికారిని కాల్చినందుకు ఆయన్ను ఉరితీశారు.

### శ్రీకాంత్



శ్రీకాంత్‌గా ప్రసిద్ధిచెందిన మేకా శ్రీకాంత్ (మార్చి 23, 1968) ప్రముఖ తెలుగు సినిమా నటుడు. హీరోయిన్ ఊహను ప్రేమించి పెళ్ళి చేసుకున్నాడు. మొదట్లో చిన్న చిన్న పాత్రలతో, విలన్‌గా తన ప్రస్థానాన్ని ప్రారంభించిన శ్రీకాంత్ నెమ్మదిగా హీరోగా మారాడు. తాజ్ మహల్ హీరోగా శ్రీకాంత్ మొట్టమొదటి సినిమా. ఈ సినిమా మంచి విజయం సాధించడంతో ఆయన హీరోగా నిలదొక్కు కున్నాడు. సంగీత పరంగా కూడా ఈ సినిమా మంచి విజయం సాధించింది. ఆపరేషన్ ధుర్యోధన సినిమాల్లో ఆయన పోషించిన పాత్రకు పలువురి విమర్శకుల ప్రశంసలు లభించాయి. స్వతహాగా చిరంజీవి అభిమాని యైన శ్రీకాంత్ ఆయనతో కలిసి నటించాలని ఎంతో కోరికతో ఉండే వాడు. ఆయన కోరిక శంకర్‌దాదా ఎం.బీ.బీ.ఎస్‌తో తీరింది. శంకర్ దాదా జిందాబాద్ లో కూడా ఆయనతో కలిసి నటించాడు.

### జిడి నాయుడు



జి.డి.నాయుడు పూర్తి పేరు గోపాలస్వామి దొరస్వామి నాయుడు ప్రఖ్యాతిగాంచిన ఇంజనీరు, నిరంతర అన్వేషకుడు. దక్షిణ భారత ం లో పారిశ్రామిక విప్లవానికి కారణభూతుడై భారతదేశవు ఎడిసన్ అని కూడా పిలువబడ్డాడు. మూడవ తరగతి వరకు మాత్రమే చదువుకున్న ఈతడు భారతదేశవు మొట్టమొదటి విద్యుత్ మోటారును తయారు చేశాడు. 1893 మార్చి 23వ తేదీన కోయంబత్తూరు దగ్గరలోని కలంగల్ అనే గ్రామములో జన్మించాడు. 1920లో ఒక చిన్న మోటారు వాహనాన్ని కొనుగోలు చేసి పొల్లాచి, పళనిల మధ్య నడిపాడు. అతిత్వరలో యునైటెడ్ మోటార్ సర్వీస్ సంస్థను స్థాపించాడు. ఈ సంస్థ ద్వారా 1937లో భారత దేశవు మొదటి మోటారు వాహనాన్ని తయారు చేశాడు. నాయుడు కనుగొన్న, తయారు చేసిన విలక్షణమైన పరికరాలు: తొలి విద్యుత్ రేజర్, బహు పదునైన బ్లేడు, దూరము సరి చేసే కెమేరా భాగము, పండ్ల రసముతీయు పరికరము, ఎన్నికల యం త్రం, కిరోసిన్‌తో నడిచే ఫ్యాను (పంఖా), ఐదు వాల్వులు గల రేడియో (డబ్బయి రూపాయలు), రెండు సీట్ల మోటారు కారు (రెండు వేల రూపాయలు)



# బ్యాలన్స్ లేకుండా స్వైప్ చేస్తే చార్జీలతో బాదేస్తున్న బ్యాంకులు



న్యూఢిల్లీ: కార్డుతో చెల్లిస్తున్నారా... ఖాతాలో తగినంత బ్యాలన్స్ ఉందో, లేదో ముందే చూసుకోండి. లేకుంటే చార్జీల భారం పడుతుంది. డిజిటల్ చెల్లింపులను పెంచాలన్న కేంద్రం ఆశయానికి బ్యాంకులు తూట్లు పొడిచే విధంగా వ్యవహరిస్తున్నాయి. తగినంత బ్యాలన్స్ లేకుండా కార్డుల ద్వారా చెల్లింపు చేసేందుకు ప్రయత్నిస్తే ఆ లావాదేవీ తిరస్కరణకు గురవుతుందని తెలిసిందే. అయితే ఈ తరహా డిక్లైన్డ్ లావాదేవీలపై బ్యాంకులు చార్జీలు రాబడుతున్నాయి. ఎస్‌బీఐ అయితే ఏటీఎం లేదా పీఓఎస్ మెషిన్ల వద్ద కార్డు లావాదేవీ డిక్లైన్ అయితే రూ.17 చార్జీ విధిస్తోంది. హెచ్ డీఎఫ్ సీ బ్యాంకు, ఐసీఐసీఐ బ్యాంకు ఏకంగా రూ.25 రాబడుతున్నాయి. ఈ చార్జీకి జీఎస్టీ అదనం. డీమోనిటైజేషన్ తర్వాత కార్డు లావాదేవీలను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం మర్చంట్ డిస్కౌంట్ రేటు (పీఓఎస్ మెషిన్ ద్వారా లావాదేవీపై దుకాణాదారులు చెల్లించే చార్జీ)ను రద్దు చేసిన విషయం తెలిసిందే. అయితే ఇప్పటి వరకు ఇలాంటి లావాదేవీలపై ఎలాంటి ఛార్జీలు లేవు. కొంతమంది బ్యాంకు ఖాతాల్లో ఎంత డబ్బు ఉందో తెలుసుకోకుండా.. డబ్బులు డ్రా చేయడానికి ప్రయత్నిస్తూ ఉంటారని బ్యాంకులు చెబుతున్నాయి. ఒకటికి రెండు సార్లు ఇలా డ్రా చేయడానికి ప్రయత్నిస్తుంటారని, ఇష్టానుసారం డెబిట్ కార్డులను వాడేస్తున్నారని పేర్కొంటున్నాయి. అయితే ప్రస్తుత సిస్టమ్‌లో యాంటీ-డిజిటల్ ఎక్కువగా ఉందని, ఎక్కువ సేవింగ్స్ లేనివారికి ఇది అనవసరమైన రిస్క్ అని ఐఐటీ బొంబై ప్రొఫెసర్ అన్నారు.

## బిజినెస్


### 22-3-2018 ... మార్కెట్ సమాచారం

| సెన్సెక్స్ | |
|---|---|
| ఆరంభం | 33,818.22 |
| గరిష్ఠం | 34,067.24 |
| కనిష్ఠం | 33,731.63 |
| ముగింపు | **33,006.27** |
| మార్పు (పా) | -129.91 |
| మార్పు (శా) | -0.39 |

&

| నిఫ్టీ | |
|---|---|
| ఆరంభం | 10,167.50 |
| గరిష్ఠం | 10,203.90 |
| కనిష్ఠం | 10,107.20 |
| ముగింపు | **10,114.75** |
| మార్పు (పా) | -40.50 |
| మార్పు (శా) | -0.40 |

### ఎన్ఎస్ఈ ఇండియా మార్కెట్ గ్రాఫ్




### సెక్టోరల్ ఇండెక్స్‌లు

| ఇండెక్స్ | ప్రస్తుతం | మార్పు (పా) | మార్పు (శా) |
|---|---|---|---|
| S&P BSE SENSEX 50 | 10,578.02 | -42.26 | -0.40 |
| S&P BSE SENSEX Next 50 | 32,665.47 | -241.16 | -0.73 |
| S&P BSE 100 | 10,484.41 | -47.43 | -0.45 |
| S&P BSE Bharat 22 Index | 3,450.69 | -16.61 | -0.48 |

### అత్యధిక లాభాల్లో...

| కంపెనీ (కోడ్) | ప్రస్తుతం | మార్పు (రూ) | మార్పు (శా) |
|---|---|---|---|
| IBVENTUREPP | 86.40 | +14.40 | +20.00 |
| NATIONALUM | 68.95 | +4.10 | +6.32 |
| HATHWAY | 34.80 | +1.30 | +3.88 |
| OIL | 341.00 | +10.70 | +3.24 |
| JUBLFOOD | 2272.05 | +65.60 | +2.97 |

### భారీ నష్టంలో...

| కంపెనీ (కోడ్) | ప్రస్తుతం | మార్పు (రూ) | మార్పు (శా) |
|---|---|---|---|
| HCC | 23.90 | -5.00 | -17.30 |
| JPASSOCIAT | 18.10 | -1.40 | -7.18 |
| BALRAMCHIN | 87.15 | -6.45 | -6.89 |
| MMTC | 57.80 | -4.00 | -6.47 |
| RNAVAL | 30.35 | -2.10 | -6.47 |

### టాప్ టర్నోవర్

| కంపెనీ (కోడ్) | ధర (రూ) | టర్నోవర్ | వాల్యూమ్ |
|---|---|---|---|
| QUESS | 1030.00 | 102.96 | 1006400 |
| BHARATFORG | 700.25 | 76.66 | 1093541 |
| RELIANCE | 907.30 | 73.57 | 810933 |
| BAJFINANCE | 1694.70 | 70.73 | 413275 |
| PCJEWELLER | 342.15 | 65.00 | 1873246 |

### రూపాయి మారకపు విలువ

| కరెన్సీ | మారకపు విలువ | కరెన్సీ | మారకపు విలువ |
|---|---|---|---|
| డాలర్ | 65.0622 | యూరో | 80.3713 |
| యన్ | 61.4400 | పౌండ్ | 92.0630 |

# తప్పు జరిగిపోయింది... అంగీకరిస్తున్నా

● ఫేస్‌బుక్ డేటా లీక్‌పై తొలిసారి మౌనం వీడిన మార్క్ జుకర్‌బర్గ్ ● రెండు సంస్థల మధ్య విశ్వాసాల ఉల్లంఘన ● ఇటువంటి ఘటనలు మరోసారి జరగబోనివ్వము ● ఫేస్ బుక్ పేజీలో వివరణ ● ఫేస్‌బుక్‌కు మరో చిక్కు ● వివరణ కోరుతూ సమన్లు పంపిన జర్మనీ ● 3 కోట్ల జర్మనీ యూజర్ల సమాచారాన్ని కాపాడారా? ● దీనిపై వివరణ ఇవ్వాలన్న జర్మనీ న్యాయ శాఖ మంత్రి ● చర్చలకు రావాలని అంటూ సమన్లలో ఆదేశం



సిలికాన్ వ్యాలీ: ఫేస్ బుక్ ఖాతాదారుల సమాచార చౌర్యంపై ఆ సంస్థ సీఈఓ మార్క్ జుకర్ బర్గ్ తొలిసారి మౌనాన్ని వీడారు. ప్రపంచవ్యాప్తంగా విమర్శలు చెలరేగుతున్న కేంబ్రిడ్జ్ అనలిటికా కుంభకోణంపై వివరణ ఇచ్చారు. ఈ విషయంలో తప్పు జరిగిపోయిందని, దాన్ని ఒప్పుకుంటున్నానని అన్నారు. రెండు సంస్థల మధ్య జరిగిన విశ్వాసాల ఉల్లంఘన ఇదని, ఇటువంటి ఘటనలు, తప్పులు మరోసారి జరగకుండా చూసుకుంటానని హామీ ఇచ్చారు.

తన అధికారిక ఫేస్ బుక్ పేజీలో సుదీర్ఘమైన వివరణ ఇచ్చిన ఆయన, ఈ విషయంలో ఫేస్ బుక్ తీసుకోబోతున్న న్యాయపరమైన చర్యలపైనా వివరణ ఇచ్చారు. ఎటువంటి డాటా చౌర్యం భవిష్యత్తులో జరగకుండా ఇప్పటికే చర్యలు తీసుకున్నామని అన్నారు. ఫేస్ బుక్ వ్యక్తిగత సమాచారాన్ని కొన్ని యాప్ లు దుర్వినియోగం చేస్తున్నాయని, వీటి విషయంలో మరింత అప్రమత్తంగా ఉంటామని స్పష్టం చేశారు. ఈ తరహా యాప్ లను ఇప్పటికే నిషేధించామని వెల్లడించారు.

కాగా, ఫేస్ బుక్ డేటా చౌర్యంపై కేంద్ర ప్రభుత్వం తీవ్ర స్థాయిలో స్పందించిన సంగతి తెలిసిందే. నిన్న ఐటీ మంత్రి రవిశంకర ప్రసాద్, జుకర్ బర్గ్ కు సమన్లు పంపిస్తామని హెచ్చరించిన సంగతి తెలిసిందే.

కాగా, యూజర్ల సమాచారాన్ని జాగ్రత్తగా కాపాడాల్సిన విషయంలో విఫలమైన ఫేస్ బుక్ కు చిక్కులు మొదలయ్యాయి. దీనిపై వివరణ ఇవ్వాలని, అవసరమైతే ఫేస్ బుక్ చీఫ్ మార్క్ జుకెర్ బర్గ్ కు సమన్లు పంపిస్తామని కేంద్ర మంత్రి రవిశంకర్ ప్రసాద్ హెచ్చరించిన విషయం తెలిసిందే. మరోవైపు జర్మనీ కూడా ఇంతే తీవ్రంగా స్పందించింది. జర్మనీలోని 3 కోట్ల మంది ఫేస్ బుక్ యూజర్ల సమాచారాన్ని అనధికారికంగా మూడో పక్షం వినియోగించకుండా రక్షణ చర్యలు చేపట్టిందీ, లేనిదీ తెలియజేయాలని జర్మనీ కోరింది.

జర్మనీ న్యాయ మంత్రి కటారినా బార్లే సమన్లు పంపారు. ఈ మేరకు జర్మనీ పత్రికలు ఈ రోజు కథనాలను ప్రచురించాయి. జర్మనీకి చెందిన 3 కోట్ల మంది యూజర్ల డేటాకు ఏం జరిగింది? అన్నదే ప్రశ్న. వినియోగదారుల రక్షణకు సంబంధించి ఇది కీలకమైనది అని బార్లే అన్నారు. జర్మనీ న్యాయ శాఖ కార్యాలయంలో చర్చలకు హాజరు కావాలని సమన్లలో పేర్కొన్నారు. యూజర్ల డేటా దుర్వినియోగం జరగకుండా నివారించేందుకు స్పష్టమైన నిబంధనలు అవసరమని, ఇది ప్రజాస్వామ్యానికే ముప్పు అని అభిప్రాయపడ్డారు.

# అంబానీ బ్రదర్స్ డీల్‌కు సుప్రీం బ్రేక్


● ఆర్‌కాం ఆస్తులను జియోకు అమ్మాలనుకున్న అనిల్ అంబానీ ● రూ. 39 వేల కోట్ల రుణ భారం నుంచి గట్టెక్కేందుకు భారీ డీల్ ● తాము చెప్పేంత వరకు అమ్మరాదన్న సుప్రీంకోర్టు ● రిలయన్స్ జియో బేసిక్ ఫోన్లో త్వరలోనే వాట్సాప్ సదుపాయం ● ఇందుకోసం ప్రత్యేకంగా యాప్ అభివృద్ధి ● ప్రస్తుతం పరీక్షల దశలో: వాబీటాఇన్ఫో



న్యూఢిల్లీ: అప్పుల సంక్షోభం నుంచి గట్టెక్కేందుకు రిలయన్స్ కమ్యునికేషన్ ఆస్తులను రిలయన్స్ జియోకు అమ్మాలనే ప్రయత్నానికి సుప్రీంకోర్టు మోకాలడ్డింది. అమ్మకాలపై ఉన్న స్టేను ఎత్తి వేసేందుకు నిరాకరించింది. తమ తదుపరి ఉత్తర్వులు వెలువడేంత వరకు యథాస్థితిని కొనసాగించాలని... తమ అనుమతి లేనిదే డీల్ చేయరాదని ఆదేశించింది. వివరాల్లోకి వెళ్తే, దాదాపు రూ. 39 వేల కోట్ల రుణభారం నుంచి గట్టెక్కేందుకు తన వైర్ లెస్ స్పెక్ట్రం, టవర్లు, ఫైబర్, మీడియా కన్వర్జెన్స్ నోడ్ ఆస్తులను జియోకు విక్రయిస్తున్నట్టు ఆర్ కామ్ ప్రకటించింది. అయితే, ట్రిబ్యునల్ ఆర్డర్ కు భిన్నంగా ముందస్తు అనుమతులు లేకుండా ఆస్తులు విక్రయించకూడదంటూ ఈనెల 8న బాంబే హైకోర్టు తెలిపింది. అయితే, రిలయన్స్ కమ్యూనికేషన్ కు మద్దతుగా నిలిచిన ఎస్బీఐ... హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఆస్తుల అమ్మకాలకు అనుమతి ఇవ్వాలని కోరింది. దీన్ని విచారించిన సుప్రీంకోర్టు... హైకోర్టు ఉత్తర్వులను సమర్థిస్తూ ఆదేశాలను జారీ చేసింది. దీంతో, అంబానీ సోదరుల మధ్య భారీ డీల్ కు బ్రేక్ పడినట్టైంది.


కాగా, రిలయన్స్ 4జీ బేసిక్ ఫోన్ యూజర్లకు త్వరలోనే మంచి రోజు రానుంది! ప్రస్తుతం ఈ ఫోన్లో వాట్సాప్ యాప్ సదుపాయం లేదు. దీన్ని తీసుకువచ్చే విషయమై వాట్సాప్ తో జియో చర్చలు జరుపుతుందన్న వార్తలు గతంలోనే వెలుగులోకి వచ్చాయి. ఇవి త్వరలోనే నిజం కాబోతున్నాయి. వాట్సాప్ కేఏఐఓఎస్ కు సపోర్ట్ చేసే యాప్ ను రూపొందించే పనిలో ఉన్నట్టు ఆ సంస్థ వ్యవహారాలను విశ్లేషించే వాబీటా ఇన్ఫో పేర్కొంది. వాట్సాప్ కొత్త వెర్షన్ ను విడుదల చేసే ముందు పరీక్షిస్తుందన్న విషయం తెలిసిందే. ఇప్పుడు రిలయన్స్ జియో ఫోన్లను సపోర్ట్ చేసే యాప్ కూడా బీటా దశలో ఉందని వాబీటా ఇన్ఫో తెలిపింది. దీనివల్ల వాట్సాప్ కు కూడా ప్రయోజనమే. యూజర్ల సంఖ్య గణనీయంగా పెరుగుతుంది.

## రెండేళ్ల గరిష్ఠానికి గ్యాస్ ధరలు పెంపు



న్యూఢిల్లీ: దేశీయంగా నేచురల్ గ్యాస్ ధర రెండేళ్ల గరిష్టానికి పెరుగబోతోంది. వచ్చే వారంలో ప్రభుత్వం ఈ పెంపుపై నిర్ణయం ప్రకటించబోతుంది. ఈ ప్రభావం సీఎన్‌జీ ధర, ఎలక్ట్రిసిటీ, యూరియా ఉత్పత్తి వ్యయాలపై కూడా పడనుంది. ఏప్రిల్ 1 నుంచి దేశీయంగా ఉత్పత్తి అయ్యే నేచురల్ గ్యాస్ ధర ఒక్కో మిలియన్ బ్రిటన్ థర్మల్ యూనిట్‌కు 3.06 డాలర్లకు పెరుగనుందని సంబంధిత వర్గాలు చెప్పాయి. ప్రస్తుతం ఈ ధర 2.89 డాలర్లుగా ఉంది. ప్రతి ఆరు నెలలకు ఒక్కసారి ఈ ధరలను నిర్ణయిస్తారు. దేశీయ రేటు కంటే కూడా భారత్ దిగుమతి చేసుకునే గ్యాస్‌పైనే ఎక్కువగా వ్యయమవుతోంది. ఏప్రిల్ 1 నుంచి ఆరు నెలల పాటు ఒక్కో ఎంఎంబీటీయూ రేటు 3.06 డాలర్లుగా ఉండబోతుంది. 2016 ఏప్రిల్-సెప్టెంబర్ నుంచి ఇదే అత్యధిక స్థాయి. ఈ ధరల పెంపుతో ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి ప్రొడ్యూసర్లకు భారీగా రెవెన్యూలు రానున్నాయి. దీంతో సీఎన్‌జీ ధర పెరగడంతో నాటు, యూరియ, పవర్ ఉత్పత్తి వ్యయాలను పెంపుకు దోహదం చేయనుంది. గత ఆరు నెలల కాలం 2017 అక్టోబర్ నుంచి 2018 మార్చి వరకు ఒక్కో ఎంఎంబీటీయూ ధర 2.89 డాలర్లుగా ఉంది. 2.48 డాలర్ల నుంచి అక్టోబర్‌లో ఈ మేరకు పెంచారు. ఐదు సార్లు తగ్గింపు అనంతరం అక్టోబర్‌లో ఈ పెంపు చేపట్టారు.

## ఎయిర్‌ఫోర్స్ ఉద్యోగాల పేరుతో నకిలీ వెబ్‌సైట్



న్యూఢిల్లీ: భారత వైమానిక దళంలో ఉద్యోగాలంటూ ఓ నకిలీ వెబ్‌సైటును నిర్వహిస్తున్న గుర్తుతెలియని వ్యక్తులపై ఢిల్లీ పోలీసులు ఈ రోజు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. వైమానిక దళానికి చెందిన ఓ అధికారి ఈ నకిలీ వెబ్‌సైటును గుర్తించారు. దీనికి సంబంధించి ఈ నెల 16నే ఆయన ఫిర్యాదు చేశారు. ఐటీ చట్టం కింద పోలీసులు ఈ కేసు నమోదు చేశారు. వెబ్‌సైటును రూపొందించిన వారు వైమానికదళంలో వివిధ ఉద్యోగాలకు దరఖాస్తులను ఆహ్వానించారు. దీని గురించి వింగ్ కమాండర్ మంజిత్ సింగ్ మాట్లాడుతూ...సదరు వెబ్‌సైటులో ఎయిర్‌ఫోర్స్ రికార్డు కార్యాలయాల్లో సివిలియన్ గ్రూప్ సీ పోస్టుల్లోని ఓ ఖాళీకి సంబంధించిన దరఖాస్తు ఫారాన్ని ఉంచారు అని ఆయన చెప్పారు. న్యూఢిల్లీలోని ఆర్మీ ప్రధాన కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న సింగ్ ఈ నకిలీ వెబ్‌సైటు పేరును గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం ఈ కేసు దర్యాప్తులో ఉంది.

## కార్ల బీమాదారులకు లాభదాయక రాష్ట్రంగా ఏపీ

హైదరాబాద్: దేశంలో కార్ల బీమాపై తాజాగా పాలసీ బజార్ నివేదికను విడుదల చేసింది. దేశంలో కార్ల బీమాదారులకు అత్యంత లాభదాయక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచింది. బీమా చేసిన వినియోగదారుడు కారు లాస్ అయినప్పుడు మొత్తం క్లయిమ్‌ను పొందగలిగినట్లు నివేదికలో వెల్లడైంది. ఈ సందర్భంగా పాలసీబజార్ డాట్ కామ్ డైరెక్టర్ తరెన్ మాథుర మాట్లాడుతూ దేశంలో కారు బీమా అనేది కార్ల స్థాయి, డ్రైవర్లు దానిని నడిపే తీరుతెన్నులను అనుసరించి ఉంటుంది. కాగా పాలసీ బజార్ నుంచి కారుబీమా చేయించుకున్న వాహనదారుల నుంచి సేకరించిన వివరాల ఆధారంగా ఈ నివేదికను రూపొందించింది. దీనిప్రకారం దేశంలోకెల్లా ఏపీలోనే కారు బీమాదారులు అత్యధికంగా లబ్ధిపొందినట్లు వెల్లడైందన్నారు.

## డాక్టర్ శ్రీలక్ష్మికి ప్రతిష్ఠాత్మక జాతీయ అవార్డు



హైదరాబాద్: ప్రతిష్ఠాత్మక డేవిడ్ సీ లీచ్ నేషనల్ అవార్డును ఈ ఏడాది యుఎస్‌కు చెందిన డాక్టర్ శ్రీలక్ష్మి వల్లభనేని అందుకున్నారు. యుఎస్‌లోని ఫ్లోరిడాలో జరిగిన ఏసీజీఎంఈ వార్షికోత్సవ సమావేశంలో ఈ అవార్డును ఆమెకు అందించారు. అమెరికాలో డాక్టర్ శ్రీలక్ష్మి అందిస్తున్న విశిష్ట సేవలకు గుర్తింపుగా ఆమెకు ఈ అవార్డు అందించారు. భారత్‌కు చెందిన డాక్టర్‌గా శ్రీలక్ష్మి ఈ అవార్డును తొలిసారి అందుకున్న ఘనతను దక్కించుకున్నారు. అమె అమెరికాలోనే వైద్య విద్యను అభ్యసించారు. కార్డియాలజీలో ఫెలోషిప్ చేశారు. ఈ సందర్భంగా పలువురు వైద్యులు అమెను అభినందనలతో ముంచెత్తారు.

## బాలీవుడ్‌లో కలకలం రేపుతున్న
# కాల్ డేటా రికార్డ్ స్కామ్



న్యూఢిల్లీ: జాకిష్రాఫ్ భార్య అయేషా, కంగనా రనౌత్ లకు నోటీసులు జారీ చేసిన థానే క్రైమ్ బ్రాంచ్ పోలీసులు బాలీవుడ్ లో కాల్ డేటా రికార్డ్ (సీడీఆర్) స్కామ్ పెను కలకలం రేపుతోంది. అడ్వొకేట్ రిజ్వాన్ సిద్దిఖీని ముంబయిలోని థానే క్రైం బ్రాంచ్ పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో సీడీఆర్ స్కాం బట్టబయలైంది. బాలీవుడ్ విలక్షణ నటుడు నవాజుద్దీన్ సిద్ధిఖీ తన భార్యపై అనుమానంతో రిజ్వాన్ సిద్దిఖీని కలిసి ఆమె ఫోన్ నెంబర్ ఇచ్చి, ఆమె కాల్ డేటా రికార్డులు సంపాదించాడన్న ఆరోపణలు రావడంతో ఈ స్కాం డొంక కదిలింది. దీనిపై విచారణ చేసిన పోలీసులు రిజ్వాన్ ను అదుపులోకి తీసుకుని విచారించగా, విచారణలో ప్రముఖ బాలీవుడ్ నటుడు జాకీ ష్రాఫ్ భార్య ఆయేషా, నటి కంగనా రనౌత్‌లు కూడా కాల్ డేటా రికార్డులు కోరినట్టు వెల్లడైంది.

దీంతో వారిద్దరికీ పోలీసులు నోటీసులు జారీ చేశారు. హృతిక్ రోషన్ తో విభేదాల నేపథ్యంలో కంగన ఆయన ఫోన్ నెంబర్ రిజ్వాన్ కి ఇచ్చి కాల్ డేటా అడిగినట్టు తెలుస్తోంది. దీనిపై విమర్శలు రావడంతో కంగన సోదరి రంగోలి ట్విట్టర్ ద్వారా స్పందిస్తూ, సరైన విచారణ జరపకుండా ఆరోపణలు చేయడం తగదని సూచించారు. హృతిక్ విషయంలో కంగనకు నోటీసులు వచ్చినప్పుడు ఆధారాల కోసం వివరాలు ఇచ్చామని దానిని పట్టుకుని ఒక నటి పరువుతీయడం సబబు కాదని ఆమె అసహనం వ్యక్తం చేశారు.

## ఎవరు గెలుస్తారు?: వివో ప్రచారం

హైదరాబాద్: ఇటీవలే బెస్ట్ వెర్సస్ బెస్ట్ వివో ఐపీఎల్ గీతం విడుదల చేసిన నేపథ్యంలో ఇది 25 మిలియన్ల వ్యూస్ అందుకుంది. దీనికితోడుగా స్టార్ ఇండియా ఎవరు గెలుస్తారు పేరిట మరో ప్రచారకార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. వివో ఐపీఎల్-2018లో ఎవరు గెలుస్తారనే దానిపై అందరి మదిలో చెలరేగుతున్న ప్రశ్నలను ఆధారంగా చేసుకుని ఈ క్యాంపెయిన్ సిద్ధం చేసింది. ఈ ప్రచార చిత్రాన్ని వివిధ భాషల్లో రూపొందించింది. దీనిలోని కంటెంట్ ప్రకారం ఇద్దరు అన్నాదమ్ములు స్కూలు నుంచి వస్తూ ఐపీఎల్ గురించి మాట్లాడుకుంటున్న విషయాలను పొందుపరిచారు. ఈ సందర్భంగా బీసీసీఐ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాహుల్ జోహ్రీ మాట్లాడుతూ క్రికెట్ అభిమానులంతా వివో ఐపీఎల్ 2018 ఎప్పుడెప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో ఈ నూతన ప్రచారం అభిమానుల్లో మరింత ఆసక్తిని రేకెత్తిస్తోందన్నారు.

## నైపుణ్యాభివృద్ధికి మద్దతునందిస్తున్న సాబిక్



హైదరాబాద్: విభిన్నమైన కెమికల్స్‌లో అంతర్జాతీయంగా సుప్రసిద్ధమైన సాబిక్, తమ కార్పోరేట్ సామాజికబాధ్యత (సీఎస్ఆర్) నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించినట్లు వెల్లడించింది. బాలాసోర్, లక్నో, హైదరాబాద్ నగరాల్లోని నిరుపేద యువతకు ప్రతి కార్యక్రమంలోనూ 45 మంది చొప్పున శిక్షణ అందించింది. ఈ కార్యక్రమాన్ని డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమికల్స్ అండ్ పెట్రోకెమికల్స్, మినిస్ట్రీ ఆఫ్ కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్స్, భారతప్రభుత్వం ఆధ్వర్యంలోని సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్లాస్టిక్స్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా భారతదేశంలో ప్లాస్టిక్స్ ప్రాసెసింగ్ పరిశ్రమలో సామర్థ్యం మెరుగుపరచడమే లక్ష్యంగా చేపట్టారు.

# కొత్త నోట్ల వెనుక లాజిక్ అర్థం కాలేదు

● ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి కీలక వ్యాఖ్యలు ● నేనేమీ ఆర్థిక వేత్తను కాదు ● నిరుద్యోగానికి కారణం స్వల్పశ్రేణి తయారీ రంగంపై దృష్టి సారించకపోవడమే ● స్వల్ప శ్రేణి తయారీ రంగంలోనే ఎక్కువ మందికి ఉపాధి ● రూ. 2000, రూ. 500, రూ. 200... కొంచెం చిరిగినా జేబుకు చిల్లే ● చిరిగిన నోట్లు తీసుకునేందుకు బ్యాంకుల నిరాకరణ ● ఆర్బీఐ నుంచి మార్గదర్శకాలు జారీ కాకపోవడమే కారణం ● 40 శాతం వరకూ కమీషన్‌పై దళారుల దందా



న్యూఢిల్లీ: 500 రూపాయల నోటును రద్దు చేసి, 2000 రూపాయల నోటును వినియోగంలోకి తెచ్చిన కేంద్ర ప్రభుత్వం లాజిక్ తనకు ఇప్పటికీ అర్థం కాలేదని ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు ఎన్ఆర్ నారాయణమూర్తి అన్నారు. కోల్ కతాలోని ప్రెసిడెన్సీ యూనివర్సిటీలో విద్యార్థులతో సమావేశమైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తాను ఆర్థికశాస్త్ర నిపుణుడిని కాదని అన్నారు. పెద్ద నోట్ల రద్దు నిర్ణయం ఎందుకు తీసుకున్నారో కూడా తనకు తెలియదని ఆయన చెప్పారు. అయితే ఈ నిర్ణయాన్ని పట్టణ మేధావులు వ్యతిరేకించగా, గ్రామీణ భారతీయులు మాత్రం స్వాగతించారని ఆయన చెప్పారు. నోట్ల రద్దు నిర్ణయంపై నిపుణులు మాత్రమే సమాధానం చెప్పగలరని ఆయన అన్నారు. భారత్ లో నిరుద్యోగానికి కారణం స్వల్పశ్రేణి తయారీ రంగంపై దృష్టి సారించకపోవడమేనని ఆయన అన్నారు. 1950 నుంచి చైనా, జపాన్ లు ఈ రంగంపై దృష్టి సారించగా, మనం మాత్రం దానిని పట్టించుకోలేదని ఆయన పేర్కొన్నారు. మన దేశంలో స్కూల్ కి వెళ్తున్న చిన్నారుల్లో 75 శాతం మంది 8వ తరగతిలో చేరకముందే బడి మానేస్తున్నారని ఆయన చెప్పారు. వీరందరూ 22 ఏళ్లకు చేరుకునే సరికి వారికి ఉపాధి కల్పించాలని, అలా జరగాలంటే స్వల్పశ్రేణి తయారీరంగంపై దృష్టిసారించాలని ఆయన సూచించారు. దురదృష్టవశాత్తు భారత్ లో స్వల్ప శ్రేణి తయారీ రంగం పెద్దగా అభివృద్ధి చెందలేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా మనదేశ ఆర్థికవేత్తలు దీనిపై దృష్టి సారించాలని ఆయన సూచించారు.

కాగా, 2016 నవంబర్ లో పెద్ద నోట్లను రద్దు చేసిన తరువాత ఇండియాలో చలామణిలోకి వచ్చిన రూ. 2 వేలు, రూ. 500, రూ. 200 కొత్త నోట్లకు రిఫండ్ రూల్స్ ఎలా ఉండాలన్న విషయమై, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎటువంటి విధి విధానాలనూ జారీ చేయకపోవడంతో, కొంచెం చిరిగినా ప్రజల జేబుకు చిల్లు పడుతోంది.

తమ వద్ద కొద్దిగా చిరిగిన కొత్త నోట్లు ఉన్నాయని, వాటిని తీసుకోవాలని నిత్యమూ వందలాది మంది బాధితులు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్న పరిస్థితి నెలకొంది. వాటిని తీసుకోవద్దని రిజర్వ్ బ్యాంక్ నుంచి తమకు సూచనలు ఉన్నట్టు బ్యాంకు అధికారులు స్పష్టం చేస్తుండగా, మరోవైపు 30 నుంచి 40 శాతం కమీషన్ తో దళారులు ఆ నోట్లను తీసుకుని లక్షాధికారులవుతున్నారు.

వాస్తవానికి కొత్త 2 వేలు, 500 రూపాయల నోట్లు విడుదలై 16 నెలలు దాటింది. చిరిగిన నోట్లను బ్యాంకులు తీసుకోవడం లేదుగానీ, ఏటీఎంల నుంచి డబ్బు విత్ డ్రా చేసుకుంటే కొన్నిసార్లు చిరిగిన నోట్లే వస్తున్నాయన్న విమర్శలూ ఉన్నాయి. చిరిగిన నోట్లతో తమకు సంబంధం లేదని, వాటిని తీసుకుని రిజర్వ్ బ్యాంకు ప్రాంతీయ కార్యాలయాలకు వెళ్లి మార్చుకోవాలని బ్యాంకులు చెబుతున్నాయి. రిజర్వ్ బ్యాంకు మార్గదర్శకాల కోసం తాము వేచిచూస్తున్నామని, అంతవరకూ వాటిని జాగ్రత్తగా దాచి పెట్టాలని బ్యాంకు అధికారులు చెబుతుండటంతో ఏం చేయాలో తెలియక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇదే సమయంలో దళారులు రూ. 2 వేల చిరిగిన నోటుకు రూ. 500, రూ. 500 చిరిగితే రూ. 200 వరకూ కమీషన్ తీసుకుని మారుస్తుండటం గమనార్హం.

## గ్రాబ్ ఆన్ రెంట్‌లో ఏసీలు, కూలర్లు

హైదరాబాద్: వినియోగదారులకు నమ్మకమైన రెంటల్ సేవలను అందిస్తున్న గ్రాబ్ ఆన్ రెంటల్ డాట్ కాం తాజాగా వేసవిని దృష్టిలో ఉంచుకుని ఏసీ, కూలర్లు, రిఫ్రిజిరేటర్లను అద్దెకు ఇస్తున్నట్లు ప్రకటించింది. ఈ సేవలను బెంగళూరు, గుర్గావ్, హైదరాబాద్‌లో అందిస్తున్నట్లు తెలిపింది. ప్రముఖ బ్రాండ్లకు చెందిన ఉత్పత్తులను అద్దెకు అందుబాటులో ఉంచినట్లు తెలిపింది. వీటి అద్దె నెలకు రూ. 799 మొదలుకొని రూ.2049 వరకూ ఉంటాయని తెలిపింది. వీటిని 2 నుంచి 4 గంటల వ్యవధిలో డోర్ డెలివరీ చేయనున్నట్లు సంస్థ తెలిపింది. కాగా గ్రాబ్ ఆన్ రెంట్ అనేది దేశంలో రెంటల్ మార్కెట్‌లో నంబర్ వన్‌గా నిలుస్తుంది. సంస్థ గృహోపకరణాలు, ఫర్నీచర్, ఫిట్‌నెస్ ఎక్విప్‌మెంట్, ల్యాప్‌టాప్, కంప్యూటర్, బైక్స్ మొదలైనవాటిని అద్దెకిస్తుంటుంది.

# బీజేపీ - టీడీపీ మళ్లీ కలుస్తాయి

న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్ : బీజేపీ-టీడీపీలు తిరిగి కలిసే అవకాశాలు ఉన్నాయని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు పేర్కొన్నారు. ఇప్పటికీ ఆ రెండు పార్టీలు ఒక అవగాహనతో ఉన్నాయని వారు స్పష్టం చేశారు. ప్రత్యేక హోదా విషయంలో మోసం చేసిన కేంద్ర ప్రభుత్వంపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వరుసగా అవిశ్వాస తీర్మాన నోటీసులు ఇస్తున్న విషయం తెలిసిందే. మరోపక్క, ప్రత్యేక హోదా డిమాండ్‌తో గురువారం ఆంధ్రప్రదేశ్ అంతటా రహదారుల దిగ్బంధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో గురువారం పార్లమెంటు భవన్ వద్ద విలేకరులతో వైసీపీ ఎంపీలు మేకపాటి రాజమోహన్‌రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, మిథున్‌రెడ్డి, అవినాష్ రెడ్డి మాట్లాడారు. 'విభజన హామీలు నెరవేర్చాలని వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ పోరాటం చేస్తుంటే బీజేపీ, వైసీపీ కుమ్మక్కయ్యాయంటూ టీడీపీ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నోసార్లు యూటర్న్ తీసుకున్నారని విమర్శించారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి చంద్రబాబు కృష్టి చేయాలి. నాలుగేళ్లుగా బీజేపీతో కాపురం చేసి టీడీపీ చేసిందేమీ లేదు. కేంద్రం దిగి రాకుంటే ఏప్రిల్ 6న రాజీనామాలు చేస్తాం. అవిశ్వాసంపై సహకరించాలని పలు పార్టీలను కోరుతున్నాం. చంద్రబాబు తీరువల్లే విభజన హామీలు నెరవేరట్లేదు. ప్రజల ఒత్తిడి మేంకే చంద్రబాబు ఇప్పుడు యూటర్న్ తీసుకున్నారు. లాలుచీ రాజకీయాలు టీడీపీకి వెన్నతో పెట్టిన విద్య. విభజన హామీల కోసం నాలుగేళ్లుగా వైసీపీ పోరాటం చేస్తోంది. ఆ విషయాన్ని ప్రజలు కూడా గమనిస్తున్నారు. నాలుగేళ్లుగా ప్రత్యేక హోదాకు విలన్ చంద్రబాబే. వైసీపీ అవిశ్వాస తీర్మానానికి క్రెడిట్ వస్తుందని చంద్రబాబు అకస్మాత్తుగా యూటర్న్ తీసుకున్నారు. ప్రతి రోజు పార్లమెంటు సమావేశాలను వాయిదా వేయడం కేంద్ర ప్రభుత్వానికి సమంజసం కాదు. అవిశ్వాస తీర్మానంపై స్పీకర్ చర్చ జరిపించాల్సిందే' అని ఎంపీలు డిమాండ్ చేశారు.



# బీసీలంటే అలుసా?

- మాట్లాడుతుంటే వద్దంటారా?
- ప్రొటెమ్ స్పీకర్ రెడ్యానాయక్‌పై ఆగ్రహం
- 52 శాతం మంది బీసీలు చూస్తున్నారు
- బీసీలకు 25నుంచి 52 శాతం రిజర్వేషన్లు పెంచాలి
- బీసీలకు పూర్తిఫీజు రీయంబర్స్‌మెంట్ చెల్లించాలి
- అన్ని ఫెడరేషన్లకు నిధులు కేటాయించాలి
- విద్యకు ప్రాధాన్యత కల్పించండి
- కులాంతర వివాహప్రోత్సాహం రూ.2లక్షలకు పెంచాలి
- శాసనసభలో ఎమ్మెల్యే ర్యాగ కృష్ణయ్య డిమాండ్



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః చట్టసభల్లో బీసీల సమస్యలపై మాట్లాడుతుంటే గొంతు నొక్కుతున్నారని, బీసీలంటే అంత అలుసా అంటూ టీడీపీ ఎమ్మెల్యే ర్యాగ కృష్ణయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ సమస్యలను శాసనసభలో ప్రస్తావించకుండా అడ్డుకుంటున్నారని, ఇదంగా రాష్ట్రంలోని 52శాతం మంది బీసీలు చూస్తున్నారని ప్రొటెం స్పీకర్ రెడ్యానాయక్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టిన తొమ్మిది పద్దులపై టీడీపీ తరపున కృష్ణయ్య మాట్లాడారు. ముఖ్యంగా బీసీల పరిస్థితి, అభ్యున్నతికి నిధుల కేటాయింపుల్లో జరిగిన అన్యాయాన్ని సభ దృష్టికి తీసుకొచ్చారు. బీసీల అంశాలను ప్రధానంగా ప్రస్తావించారు. అంతలోనే ప్రొటేం స్పీకర్‌గా ఉన్న రెడ్యానాయక్ కేటాయించిన సమయం అయిపోయిందని, త్వరలో పూర్తి చేయాలని కోరారు.బీసీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను పూర్తిగా చెల్లించాలని, అందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇంతలోనే కృష్ణయ్య మైక్‌కట్ చేసి అధికారపార్టీ సభ్యుడు మాట్లాడాలని రెడ్యానాయక్ కోరారు. దీంతో కృష్ణయ్య తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తూ బీసీలంటే అంత అలుసా...బీసీల గురించి మాట్లాడుతుంటే వద్దంటారా? మాట్లాడవద్దంటే శాశ్వతంగా వెళ్లిపోతాం అని ఆగ్రహం వ్యక్తంచేశారు. చేయడం భావ్యం కాదన్నారు. ఇంతకు ముందు పద్దులపై ప్రతిపక్షసభ్యులకు అరగంటసేపు అవకాశం ఇచ్చారని ప్రశ్నించారు. అయినా కూడా మైక్ ఇవ్వకపోవడంతో ఆయన సభలో లేచి నిల్చొని తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణా రాష్ట్రంలో 52శాతం ఉన్న బీసీలకు 25శాతం నుంచి 52శాతం రిజర్వేషన్లకు పెంచాలని కోరారు. రాష్ట్ర జనాభాలో సగభాగం ఉన్న బీసీలకు బడ్జెట్‌లో కేటాయింపులు అంతగా లేవన్నారు. బీసీల అభ్యున్నతికోసం సీఎం బీసీ ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారని, దీంతో బడ్జెట్‌లో బీసీలకు తుఫాన్‌ల్లాగా కేటాయింపులు జరుగుతాయని ఆశించామని, అయితే సగటు కేటాయింపులు కూడా లేవన్నారు. రాష్ట్ర బడ్జెట్ పెరిగినా, బీసీ జనాభాప్రాతిపదికన కేటాయింపులు నెరపలేదని ఆరోపించారు. బీసీలకు సంబంధించి కొత్త పథకాలు లేవన్నారు. ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ, బీసీలు విద్యద్వారానే అభివృద్ధి చెందుతారని, విద్యకు పెద్దపీట వేయాలన్నారు. ఎంబీసీలకు గత ఏడాది రూ.వెయ్యికోట్లు కేటాయించారని, మరీ ఈ ఏడాది రూ.వెయ్యికోట్లు కేటాయించారన్నారు. గత ఏడాది కేటాయించిన నిధులు ఖర్చుచేయలేదని ధ్వజమెత్తారు. ఎంబీసీ కులస్థులను ఇంకా గుర్తించలేదని 'పల్లెంలో పాలుపోసి..గుమ్మంలో తాగమన్నట్లు'ందన్నారు. నాయి, రజక ఫెడరేషన్లకు నిధులు కేటాయించారని, మిగతా తొమ్మిది ఫెడరేషన్లకు కూడా నిధులు కేటాయించాలని కోరారు. గౌడ్ల జీవితాలు దుర్భరంగా మారాయని, వారికి రూ.10కోట్లు సరిపోవన్నారు. ప్రజలకు సేవచేసే, కులవృత్తులను నమ్ముకున్న కులాల అభ్యున్నతికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఫెడరేషన్ల ద్వారా 80శాతం సబ్సిడీతో ఉపాధికి రుణాలు అందించాలని డిమాండ్ చేశారు. మేర ఫెడరేషన్ ఏర్పాటు చేశారని, ఇది ఏశాకకిందికి వస్తుందో తెలియదన్నారు. ఫెడరేషన్ ఏర్పాటు చేసినప్పటి నుంచి చిల్లిగవ్వకూడా కేటాయించని విషయాన్ని సభదృష్టికి తెచ్చారు. రాష్ట్రంలో 110, దేశంలో 2600కులాలున్నాయన్నారు. బీసీల్లోని 70శాతం కులాల్లోని వారు కనీసం పదోతరగతి కూడా చదవని కులాలున్నాయనితెలిపారు. సివిల్ సర్వీస్‌లో ఉన్నతమైన అడాడమీల ద్వారా శిక్షణఇప్పించాలని కోరారు. బీసీ స్టడీసర్కిల్‌కు నిధులు పెంచాలన్నారు. రెసిడెన్షియల్, డిగ్రీ, ఇంటర్ కళాశాలన్నింటి కి స్వంత భవనాలు నిర్మించాలన్నారు. గౌడ భవన్‌కు స్థలం, రూ. 5కోట్లు సీఎం ప్రకటించారని, అన్ని కులాలకు కూడా భవనాలు నిర్మించాలని కృష్ణయ్య కోరారు. బీసీ,ఎస్సీ,ఎస్టీలకు ఆదాయ పరిమితిని రూ. 2లక్షల నుంచి రూ. 5లక్షలకు పెంచాలన్నారు. విదేశీ విద్యలో ఇంకా కొన్ని కోర్సులను చేర్చాలని, ప్రస్తుతం ఉన్న నిబంధనలను సరళతరం చేయాలని కోరారు. అలాగే ఇంకా కొన్ని దేశాలకు విదేశీవిద్యను విస్తరింపచేయాలన్నారు. కళ్యాణలక్ష్మీ పథకం ప్రొత్సాహాన్ని పెంచడం సంతోషమని, కులాంతర వివాహాలు చేసుకున్నవారికి రూ. 2లక్షల కు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు.

## నా తండ్రి బీజేపీకి 20 ఏళ్లు సేవ చేశారు... ఆయన్ని కాపాడండి



న్యూఢిల్లీ : 20 ఏళ్ల పాటు బీజేపీకి సేవలు అందించిన కన్న తండ్రి అనారోగ్యంతో మంచం పాలైతే సాయం చేసే వారు లేరని ఓ యువకుడు ఆవేదన వ్యక్తం చేశాడు. నేరుగా ప్రధాని సాయానికే డిమాండ్ చేశాడు. ఢిల్లీకి చెందిన బీజేపీ నేత మొహమ్మద్ షాజద్ ఖాన్ లివర్ ఇన్ఫెక్షన్‌తో బాధ పడుతున్నాడు. అయినప్పటికీ ఇంత వరకు ఎవరి నుంచి కూడా సాయం అందలేదని తెలియజేస్తూ, పార్టీకి 20 ఏళ్ల జీవితాన్ని అంకితం చేసిన తన తండ్రికి సాయం చేయాలని అతని కుమారుడు షాఖిబ్ ఖాన్ బీజేపీని, ఆ పార్టీ నేతలను డిమాండ్ చేశాడు. తన తండ్రి లివర్ ఇన్ఫెక్షన్‌తో బాధ పడుతున్నారని, అయినా ఇంత వరకూ ఆస్పత్రిలో చేర్పించలేదని తెలిపాడు. శనివారం ఎయిమ్స్‌కు వెళ్లగా చేర్చుకోలేదని, లివర్ మార్పిడి చేయాల్సి ఉందని వైద్యులు చెప్పినట్టు ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ విషయంలో ప్రధాని నరేంద్ర మోడీ, బీజేపీ నేతలు స్పందించి సాయం చేయాలని కోరాడు.

## మావోలకు గట్టి దెబ్బ

### రూ. 1.50 కోట్ల రివార్డు ఉన్న దేవ్ కుమార్ కన్నుమూత



రాంచీ : మావోయిస్టులకు గట్టి దెబ్బ తగిలింది. టాప్ నక్సల్ కమాండర్‌గా, తలపై రూ. 1.50 కోట్ల రివార్డు ఉన్న కీలక నేతగా ఉన్న దేవ్ కుమార్ సింగ్ అలియాస్ అరవింద్‌జీ అలియాస్ నిషాంత్ గుండెపోటుతో మృతి చెందాడు. అంతర్ జిల్లా మావో కార్యకలాపాల్లో ఆరితేరిన దేవ్ కుమార్ ఝార్ఖండ్ పోలీసుల రికార్డుల ప్రకారం, నక్సల్ కార్యక్రమాలకు ప్రధాన వ్యూహకర్త. దేవ్ కుమార్‌ను మట్టుబెట్టాలని గాలింపు దళాలు ఎన్నో మార్లు వల పన్నినా అతను తప్పించుకు తిరుగుతుండేవాడు. పలు మార్లు ప్రాణాపాయం నుంచి బయటపడిన 50 ఏళ్ల దేవ్ కుమార్ ఝార్ఖండ్‌లోని బుధ పహాడ్ అడవుల్లో మరణించాడని సమాచారం. ఉన్నత విద్య అభ్యసించిన అతను సాంకేతిక నిపుణుడిగానూ పేరు తెచ్చుకున్నాడు. సీఆర్పీఎఫ్ సిబ్బందిపై దాడులు చేసి హత్యలకు పాల్పడడం, దాడులకు కుట్ర పన్నడం వంటి ఎన్నో కేసులు అతనిపై ఉన్నాయి.

# క్రీమీలేయర్ కొనసాగుతుంది

- బీసీ రిజర్వేషన్లపై కేంద్రం స్పష్టీకరణ
- రాజ్యసభలో విజయసాయి రెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు



న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్ : ఓబీసీ రిజర్వేషన్ల అమలులో క్రిమిలేయర్ నిబంధనను తొలగించే ఆలోచనేదీ ప్రభుత్వానికి లేదని సామాజిక న్యాయ శాఖ మంత్రి కృష్ణ పాల్ గుర్జర్ రాజ్య సభలో గురువారం స్పష్టం చేశారు. ఓబీసీలలో క్రిమిలేయర్ కేటగిరీకి ఆదాయ పరిమితిని ఏడాదికి 6 నుంచి 8 లక్షలకు పెంచాలని జాతీయ బీసీ కమిషన్ సిఫార్సు చేసిందా అని సంబంధిత మంత్రిని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు విజయసాయి రెడ్డి కోరగా మంత్రి లేదని జవాబిచ్చారు. ఓబిసీ రిజర్వేషన్లలో క్రిమిలేయర్ నిర్ధారణ కోసం వినియోగదారుల ధరల సూచీని ప్రాతిపదికగా చేసుకుని 2013లో ఎలాగైతే ఆదాయ పరిమితిని ఏడాదికి రూ. 6 లక్షలకు పెంచారో అదే ప్రాతిపదికన ప్రస్తుతం ఉన్న ఆదాయ పరిమితిని ఏడాదికి రూ. 8 లక్షల పెంచినట్లు కృష్ణ పాల్ తెలిపారు.

ఓబీసీ క్రిమిలేయర్ కొనసాగుతుంది..

ఎస్సీ, ఎస్టీల మాదిరిగానే ఓబీసీలలో కూడా క్రిమిలేయర్ విధానాన్ని తొలగించి రిజర్వేషన్లను అమలు చేయాలని ఆయా సంఘాలుప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న విషయం వాస్తవమేనా అని అడగగా క్రిమిలేయర్ నిబంధనను తొలగించాలంటూ ఓబీసీ నాయకులు, సంఘాలు డిమాండ్ చేస్తున్న మాట వాస్తవమన్నారు. అయితే ఇందిరా సహానీ వర్సెస్ భారత ప్రభుత్వం కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగానే ప్రభుత్వం క్రీమీ లేయర్ విధానాన్ని అమలు చేస్తోందని వెల్లడించారు.

ఆదివాసీల వివరాలు లేవు..

భారత దేశంలోని పెద్ద పులుల అభయారణ్యాలలో నివసించే ఆదివాసీలు, ఇతర గిరిజనుల వివరాలేవీ తమ వద్ద లేవని విజయసాయి రెడ్డి ప్రశ్నకు సమాధానం ఆదివాసీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి సుదర్శన్ భగత్ ఇచ్చారు. వన్యప్రాణుల అభయారణ్యాలుగా గుర్తించిన ప్రాంతాలు క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లుగా అటవీ, పర్యావరణ మంత్రిత్వ శాఖ గుర్తించింది. ఈ నేపథ్యంలో పులుల అభయారణ్యాలలో నివసించే ఆదివాసీలు, గిరిజనులకు అటవీ హక్కుల చట్టాల ప్రకారం వారి హక్కులను పరిరక్షించాల్సిన విషయం వాస్తవమేనా అన్న ప్రశ్నకు మంత్రి అవునని జవాబిచ్చారు. అటవీ హక్కుల చట్టాల్ని అతిక్రమిస్తూ ఆదివాసీలు, గిరిజనులను బలవంతంగా అడవుల నుంచి తరిమేస్తున్న కేసులు ఏవైనా ప్రభుత్వం దృష్టికి వచ్చాయా అన్న ప్రశ్నకు, ఇప్పటి వరకు అలాంటి సంఘటనలేవీ తమ దృష్టికి రాలేదని భగత్ తెలిపారు.

## మోసానికి గురైన శరత్ కుమార్ మొదటి భార్య



చెన్నై : ప్రముఖ సినీ నటుడు, సమత్తువ మక్కళ్ కట్చి పార్టీ అధినేత శరత్ కుమార్ మొదటి భార్య శారదాదేవి (57) చీటింగ్‌కు గురయ్యారు. చెన్నైలోని కొట్టూరు గార్డెన్ మూడో మెయిన్ రోడ్డులో ఆమె నివసిస్తున్నారు. ఓ ప్రైవేట్ బ్యాంక్‌కు చెందిన ప్రవీణ్ కుమార్ అనే వ్యక్తి ఈ నెల 19న ఆమెను ఫోన్ ద్వారా సంప్రదించాడు. ఆమె క్రెడిట్ కార్డు నంబర్‌ను అడగగా ఆమె ఏమీ ఆలోచించకుండా నంబర్ ఇచ్చేశారు. వెంటనే ఆమె అకౌంట్‌లో ఉన్న నగదును ప్రవీణ్ డ్రా చేసేశాడు. నగదు విత్‌డ్రా అయినట్టు తెలుసుకున్న ఆమె అదే నంబర్‌కు ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ అని వచ్చింది. దీంతో, మోసపోయాననే విషయాన్ని ఆమె గ్రహించారు. వెంటనే కొట్టూరుపురం పోలీస్ స్టేషన్‌లో ఆమె ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

# మనపై ముప్పేట దాడి


- నన్ను, లోకేశ్, టీడీపీని టార్గెట్ చేస్తున్నారు
- రాష్ట్ర ప్రయోజనాల విషయంలో రాజీపడం
- ఎంపీలతో టెలీ కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి, సూర్యబ్యూరో : రాష్ట్రంలో మూడు పార్టీలు కలిసి తనపై ముప్పేట దాడి చేస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. అయినా సరే రాష్ట్ర ప్రయోజనాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, వెనుకడుగు వేసేది లేదని స్పష్టం చేశారు. ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడుతూనే ఉంటామని తెలిపారు. పార్లమెంటు, అసెంబ్లీ పరిణామాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంపీలు, వ్యూహ కమిటీ సభ్యులతో చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. పార్లమెంటులో అవిశ్వాసం చేపట్టకుండా కేంద్రం పదేపదే వాయిదాలు వేస్తోందని ముఖ్యమంత్రి ఆరోపించారు. ఉద్దేశపూర్వకంగానే వాయిదాల పర్వం కొనసాగిస్తున్నారని, దీనిని ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. కేంద్రం వైఖరి గత కొంతకాలంగా భిన్నంగా ఉందని.. ఆంధ్రప్రదేశ్‌ను ఇబ్బంది పెట్టాలని చూస్తోందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రానికి న్యాయం చేయాలన్న ఉద్దేశం వారికి ఏ కోశానా లేదని అన్నారు. గతంలో ప్రత్యేక ఆర్థిక సహాయానికి ఎందుకు ఒప్పుకున్నామో ఇప్పుడెందుకు హోదా కావాలని అడుగుతున్నామనే విషయాన్ని ప్రజలకు వివరించాలని నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఎవరికీ హోదా ఇవ్వమంటేనే అప్పుడు ఆర్థిక సహాయానికి అంగీకరించామని, ఆ తరువాత కేంద్రం మాట తప్పిందని అన్నారు. హోదా ఉన్న రాష్ట్రాలకు 90:10 కింద నిధులు, ప్రోత్సాహకాలు కొనసాగిస్తోందని, ఆయా రాష్ట్రాలకు ఇచ్చేటట్లయితే మనకూ అదే పేరుతో ఇవ్వాలని కోరుతున్నమన్నారు. మన వాదనలో హేతుబద్ధత గురించి ప్రజలకు వివరించాలని చెప్పారు. కేంద్రం చేస్తున్న అన్యాయంపై ప్రజల్లో పూర్తి అవగాహన ఉందని, అందుకే తెదేపాకు మద్దతుగా అన్నివర్గాల ప్రజలు ఉన్నారని సీఎం పేర్కొన్నారు. తొలి ఏడాది నుంచే గొడవలు పెట్టుకుంటే రాష్ట్రం దెబ్బతింటుందనే, ఇన్నాళ్లూ ఎదురుచూశామని తెలిపారు. రాష్ట్రానికి నిధులివ్వాలని కోరితే నాపై కేంద్రం ఎదురుదాడి చేయిస్తోందని, ఇది సుదీర్ఘ పోరాటమని అభిప్రాయపడ్డారు. ప్రజలే మనకు కొండంత అండ అని ధీమా వ్యక్తం చేశారు. తనను, లోకేశ్‌ను, మంత్రులను, టిడిపి టార్గెట్ చేస్తున్నారని, కక్ష సాధింపు చర్యలు ఇంకా పెరుగుతాయని పేర్కొన్నారు. అన్నింటికీ అందరూ సిద్ధంగా ఉండాలని, ప్రజలను చైతన్యపరచాలని నేతలకు సూచించారు. మూడు పార్టీల పెదధోరణి పరాకాష్టకు చేరిందని, తన ఇమేజి దెబ్బతీయడమే కాక తెదేపాపై బురద జల్లడం ఆ పార్టీల ఉమ్మడి అజెండా అని తెలిపారు, మూడు పార్టీల మహా కుట్రపైనే ప్రతి గ్రామంలో చర్చ జరుగుతోందన్నారు. హోదా మినహా మిగిలిన 19అంశాలు, ఆరు హామీల గురించి వైసీపీ నోరుతెరవడం లేదని మండిపడ్డారు. దేశ చరిత్రలో టీడీపీ మినహా ఏ ప్రాంతీయపార్టీ జాతీయంగా కీలకపాత్ర పోషించలేదని, అదే ఇప్పుడు ఆ పార్టీలకు కంటగింపు అయ్యిందని దుయ్యబట్టారు. అందుకే తెదేపాను బలహీన పరచాలని చూస్తున్నారని ఆక్షేపించారు. కాంగ్రెస్ పార్టీ మొదట్లో దేశం అంతా ఏకఛత్రాధిపత్యంగా ఏలిందని, తరువాత జనతా, నేషనల్ ఫ్రంట్, యునైటెడ్ ఫ్రంట్, ఎన్డీఏలు వచ్చాయని చంద్రబాబు గుర్తుచేశారు. 404 ఎంపీలతో గెలిచిన రాజీవ్‌గాంధీ 5ఏళ్లలోనే బలహీనపడ్డారని, ప్రజలిచ్చిన ఆధిక్యతను ఆయన నిలబెట్టుకోలేకపోయారని చెప్పారు. ఇప్పుడు బిజెపికి పూర్తి ఆధిక్యత వచ్చిందని, ఆధిక్యత నిలబెట్టుకోవడం, దీర్ఘకాలం ప్రజామోదం పొందడం అందరికీ సాధ్యం కాదని అభిప్రాయం వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీలకు ఎవరి వైఖరి వారికి ఉంటుందని, అందరినీ ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని నేతలకు తెలిపారు. ఏ పార్టీతో మనకు శతృత్వం లేదని, రాష్ట్రానికి న్యాయం జరిగేలా సహకరించాలనే అడుగుతున్నామని స్పష్టం చేశారు. ఎంపీలు ఇంకా ఉధ తంగా పోరాడాలని దిశానిర్దేశం చేశారు. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాలని, పార్లమెంటు వాయిదా వేస్తే ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు, విద్యార్థులకు పరీక్షల సమయం కావున వారికి ఎటువంటి ఇబ్బందులు కలిగించవద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు నేతలకు స్పష్టం చేశారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్యేల సభ్యత్వాల రద్దుపై విచారణ

### 27న కోర్టుకు సీడీలు సమర్పిస్తామన్న ఏజీ



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : తెలంగాణ కాంగ్రెస్ శాసనసభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సంపత్‌కుమార్ శాసనసభ్యత్వం రద్దుపై గురువారం హైకోర్టులో విచారణ జరిగింది. అసెంబ్లీలో ఈ నెల 12న గవర్నర్ ప్రసంగం తాలూకు మొత్తం ఒరిజినల్ వీడియో ఫుటేజీని 22న సీల్డ్ కవర్‌లో అందజేయాలని గతంలో అసెంబ్లీ కార్యదర్శిని ఆదేశించింది. దీనిపై గురువారం విచారణ జరుగగా, వీడియోలు ఇంకా సిద్ధం కాలేదని, మరికొంత సమయం కావాలని ప్రభుత్వ అడ్వొకేట్ జనరల్ హైకోర్టును కోరారు. ఈ నెల 27వ తేదీన ఈ కేసుకు సంబంధించిన సీడీలను సమర్పించి కౌంటర్ దాఖలు చేస్తామని అడ్వొకేట్ జనరల్ తెలిపారు. మరోవైపు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నల్లగొండ, అలంపూర్ నియోజకవర్గాలు ఖాళీ అయినట్లుగా పేర్కొంటూ రాష్ట్ర న్యాయ, శాసన వ్యవహారాల శాఖ జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్ విషయంగా ఆరు వారాల పాటు ఎటువంటి చర్యలూ తీసుకోవద్దని కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఇప్పటికే హైకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే.

మొదటి పేజీ తరువాయి

## బ్రహ్మోస్ విజయవంతం




పెంచారు. అంటే గంటకు ఈ క్షిపణి 7,170 కి.మీ. వేగంతో దూసుకు పోతుందన్న మాట. 2017లో దుబాయి ఎయిర్ షోలో బ్రహ్మోస్ ను ప్రదర్శిం చిన వేళ, పలు దేశాల అధికారులు దీనిని కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపా రు. తాజా క్షిపణి పరీక్ష విజయవంతం కావడంపై అధికారులు ఆనందం వ్యక్తం చేశారు.

బ్రహ్మోస్ విశేషాలు : ఇది మీడియం రేంజ్ రామ్జెట్ సూపర్ సోనిక్ క్రూజ్ క్షిపణి. నేలపై నుంచి, నీటి నుంచి, గగనంలో నుంచి కూడా ప్రయోగించవచ్చు. భారత ప్రభుత్వ డీఆర్డీవో, రష్యన్ ఫెడరేషన్ ఎన్పీఓల ఉమ్మడి వెంచర్ ఈ క్షిపణులను తయారు చేస్తోంది.ప్రపంచంలోనే బ్రహ్మోస్ క్షిపణులు అత్యంత వేగంగా ప్రయాణించే యాంటీ షిప్ క్రూజ్ క్షిపణులుగా నిలిచాయి. తొలి తరం బ్రహ్మోస్ 2006లో తయారైంది.

ఐఎన్ఎస్ అరిహంత్ గురించిన సమాచారాన్ని ఇవ్వలేం : స్వదేశీ పరిజ్ఞానంతో తయారై 2016లో ఇండియన్ నేవీలో చేరిన స్వదేశీ తొలి అణు జలాంతర్గామి ఐఎన్ఎస్ అరిహంత్‌కు సంబంధించిన సమాచారం ఇవ్వలేమని పార్లమెంటుకు రక్షణ శాఖ తెలిపింది. 2017లో ఐఎన్ఎస్ అరిహంత్‌లోని ప్రొపల్షన్ విభాగంలో ప్రమాదం చోటు చేసుకుందని, దీనితో అది రక్షణ అవసరాలకు పనికిరాకుండా పోయిందని, ప్రస్తుతం సముద్ర యానం కూడా చేయడం లేదన్న వార్తా కథనాలపై స్పందించాల్సిందిగా రక్షణ శాఖను వైఎస్సార్సీపీ ఎంపీ మిథున్ రెడ్డి లోక్ సభలో కోరారు. దీనిపై స్పందించిన రక్షణ శాఖ జాతి ప్రయోజనాల దృష్ట్యా అరిహంత్‌కు సంబంధించిన సమాచారాన్ని ఇవ్వలేమని స్పష్టం చేసింది.

# గౌడ్‌లపై వరాల జల్లు



వీళ్లే కండ్లప్పగించి వేడుక చూశారు. సమైక్య పాలకులు సృష్టించిన ఈ సామాజిక విధ్వంసం వల్ల అటు ప్రజల ఆరోగ్యం పాడైపోయింది. ఇటు కల్లు గీత వృత్తి కల్లోలంలో పడింది. తెలంగాణ ఉద్యమ సందర్భంలో గౌడ కులస్తులకు జరుగుతున్న అన్యాయం గురించి పదే పదే ప్రస్తావించాం. తెలంగాణ ఏర్పడి, మేము అధికారంలోకి వస్తే మూసేసిన కల్లు దుకాణాలను తెరిపిస్తామని ఉద్యమ నేతగా ఆనాడు నాకు నేనుగా ప్రకటించాను. ప్రజా ఉద్యమం ఫలించి, తెలంగాణ ఏర్పడింది. ప్రకటించిన విధంగానే హైదరాబాద్ లో కల్లు దుకాణాలను తిరిగి తెరిపించాము. గౌడ కులస్తులకు జరిగిన అన్యాయాన్ని పరిష్కరించాం. గౌడ కులస్తుల సంక్షేమం కోసం మరెన్నో చర్యలు తీసుకున్నాం. కల్లు గీసే సమయంలో చెట్టుపై నుంచి పడి మరణించిన లేదా శాశ్వత అంగవైకల్యం పొందిన గీత కార్మికులకు పరిహారం చెల్లించడంలో గత ప్రభుత్వం తీవ్ర జాప్యం చేసింది. తెలంగాణ ఏర్పడే నాటికున్న మూడేళ్ల బకాయిలు మొత్తం 6.38 కోట్ల రూపాయలను మేము అధికారంలోకి రాగానే వెంటనే ఏకకాలంలో చెల్లించాము.

అంతేకాకుండా అప్పటిదాకా అరకొరగా ఇస్తున్న పరిహారాన్ని మానవీయ దృక్పథంతో పెంచినం. గతంలో చెట్టుపై నుంచి పడి మరణించిన వారికి రెండు లక్షలు, అంగవైకల్యం పాలైన వారికి 50వేలు మాత్రమే ఇచ్చే వారు. తెలంగాణా ప్రభుత్వం ప్రమాద వశాత్తూ మరణించిన శాశ్వత అంగవైకల్యం పొందిన గీత కార్మికులకు ఇచ్చే పరిహారాన్ని 5 లక్షలకు పెంచింది.

ఈ రోజు మీ అందరి సమక్షంలో గౌడ కులస్తుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకున్న మరికొన్ని మానవీయ నిర్ణయాలను ప్రకటిస్తున్నాను.

గీత కార్మికులకిచ్చే పెన్షన్ ను 200 నుంచి 1000 రూపాయలకు పెంచాం. ఇప్పటి వరకూ కల్లు గీత సొసైటీ సభ్యులకు మాత్రమే పెన్షన్ లభిస్తున్నది. ఇక నుంచి టి.ఎఫ్.టి. కార్మికులకు కూడా పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసు కుంది. ఈ నిర్ణయం వల్ల రాష్ట్రంలోని 30వేల కుటుంబాలకు ఆసరా లభిస్తుంది.

టి.ఎఫ్.టి. నుంచి టి.సి.ఎస్. లోకి మారాలని దరఖాస్తు చేసుకున్న వారికి పది రోజుల్లో బదలాయింపు జరపాలని అధికారులను ఆదేశించాం. లైసెన్సుల రెన్యూవల్ గడువును ఐదేళ్ల నుంచి పదేళ్లకు పెంచుతున్నాం.


తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా ఈత, ఖర్జూర మొక్కలను పెద్ద ఎత్తున నాటే కార్యక్రమం చేపట్టాం. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా కోటి 70 లక్షల మొక్కలు నాటాం. ఎక్సైజ్, అటవీ శాఖల సమన్వయంతో రాబోయే రోజుల్లో చెరువు కట్టల మీద, చెరువు శిఖం వెంబడి, వాగులు వెంట, వొర్రెల వెంట, నదీ ప్రవాహానికి ఇరువైపులా ఈత, ఖర్జూర మొక్కలను విరివిగా నాటే కార్యక్రమం కొనసాగుతుంది. వీటన్నింటితో పాటు గౌడ కులస్తులకు మరొక తీపి కబురును ఈ రోజు ప్రకటిస్తున్నాను.

హైదరాబాద్ నగరంలో గౌడ కులస్తుల అస్తిత్వాన్ని సమున్నతంగా చాటే విధంగా రాష్ట్ర స్థాయి గౌడ భవనం నిర్మాణం కోసం 5 ఎకరాల భూమిని, 5 కోట్ల రూపాయలను మంజూరు చేస్తున్నాం. ఈ భవనం గౌడ కులస్తుల సామాజిక, ఆర్థిక, రాజకీయ వికాస కేంద్రంగా వెలుగొందాలని ఆశిస్తున్నాను అని సీఎం ప్రకటించారు.

**ఎమ్మెల్యేల అభినందనలు** : గౌడ కులస్తుల సంక్షేమం కోసం అసెంబ్లీలో అనేక నిర్ణయాలు ప్రకటించిన ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావును అసెంబ్లీ చాంబర్ లో మంత్రి పద్మారావు, ఎమ్మెల్యేలు శ్రీనివాస గౌడ్, వివేకానంద్ గౌడ్, ప్రకాశ్ గౌడ్, ఎమ్మెల్సీ గంగాధర్ గౌడ్‌తో పాటు పలువురు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతిధులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

## పార్లమెంటులో మారని చిత్రం

### ముందుకు పోని అవిశ్వాస తీర్మానం



న్యూఢిల్లీ : పార్లమెంటు సమావేశాలు గురువారం కూడా సభ్యుల నిరసనలతో ఏమాత్రం జరగలేదు. వివిధ అంశాలపై కాంగ్రెస్, అన్నా డీఎంకే, టీఆర్ఎస్ సభ్యుల నిరసనలు, నినాదాలకు దిగారు. సభ ఆర్డర్‌లో లేనందున టీడీపీ, వైసీపీ ఇచ్చిన అవిశ్వాస తీర్మానాల విషయంలో ముందుకు వెళ్లలేనని లోక్ సభ స్పీకర్ సుమిత్రా మహాజన్ స్పష్టం చేశారు. సభ్యుల నినాదాలతో సభ నిర్వహించలేని పరిస్థితి ఉండడంతో శుక్రవారానికి వాయిదా వేశారు. అవిశ్వాస తీర్మానాన్ని లోక్ సభ స్పీకర్ ఆమోదించకుండా దాటవేయడం ఇది నాలుగో రోజు. కావేరీ అంశంపై అన్నా డీఎంకే, రిజర్వేషన్ల అంశంపై టీఆర్ఎస్ సభ్యులు సభా కార్యకలాపాలను అడ్డుకున్నారు. అటు రాజ్యసభలోనూ అదే పరిస్థితి. దీనితో గ్రాట్యుటీ బిల్లు ఆమోదం తరువాత సభను వాయిదా వేస్తున్నట్టు చైర్మన్ వెంకయ్య నాయుడు ప్రకటించారు. అసభ్యకర సన్నివేశాలను దేశ ప్రజలు చూడాలని తాను భావించడం లేదన్నారు.

## సినిమా థియేటర్‌లో సీట్ల మధ్య తల ఇరుక్కుని మరణించిన వ్యక్తి

బర్మింగ్‌హామ్ : సినిమా చూసేందుకు థియేటర్‌కు వెళ్లిన వ్యక్తి ఎవరూ ఊహించని విధంగా సీట్ల మధ్య తల ఇరుక్కుని ప్రాణాలు కోల్పోయిన చిత్రమైన ఘటన ఇంగ్లండ్‌లో చోటు చేసుకుంది.

దాని వివరాల్లోకి వెళితే, ఇంగ్లండ్‌లోని బర్మింగ్‌హామ్‌లో స్టార్ సిటీ ఎంటర్‌టైన్‌మెంట్ కాంప్లెక్స్‌లోని వ్యూ థియేటర్‌లో సినిమా చూసేందుకు ఒక వ్యక్తి తన జీవిత భాగస్వామితో కలసి వెళ్లాడు. గోల్డ్ క్లాస్ లగ్జరీ టికెట్ తీసుకుని కూర్చుని సినిమా చూస్తుండగా తన సెల్ ఫోన్ రెండు సీట్ల మధ్యలో పడిపోవడంతో దానిని తీసుకునేందుకు వంగాడు. ఇంతలో అక్కడ ఉన్న ఎలక్ట్రానిక్ ఫుట్ రెస్ట్ అతని తలపై పడింది. దీంతో తల ఇరుక్కుపోయింది.



## ఏపీలో జిల్లాకో శిల్పారామం

### తెలుగు వైభవం చాటాలన్నది సీఎం లక్ష్యం: అఖిలప్రియ

(వెలగపూడి సూర్య ప్రత్యేక ప్రతినిధి) : తెలుగు వైభవాన్నిప్రతిబింబించే శిల్పారామాలు ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి జిల్లాలో ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నామని ఏపీ పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి భూమా అఖిల ప్రియ తెలిపారు. గతంలో హైదరాబాదులో మాత్రమే ఉన్నశిల్పారామంను విభజన తర్వాత ఇక్కడ అన్ని జిల్లాలలో ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పించారన్నారు. అసెంబ్లీలో ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి అడిగిన ప్రశ్నకు మంత్రి అఖిల ప్రియ సమాధానం ఇస్తూ, ఆంధ్రప్రదేశ్ లో జిల్లాకో శిల్పారామం ఏర్పాటు తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇందులో కళలు, తెలుగు జాతి సంస్కృతి వైభవాన్ని పునరుజ్జీవంప చేసేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి తెలిపారు. శిల్పారామంలో బొమ్మలు, బుట్టలు, బట్టల నేత కళారూపాలు తయారు చేసేవారు దళారులు లేకుండానే నేరుగా వారి ఉత్పత్తులు అమ్ముకునేందుకు ఏర్పాట్లు చేస్తామన్నారు. ఇప్పటికే విశాఖ, కడప, తిరుపతి, పులివెందల, పుట్టపర్తిలలో శిల్పారామాలు ఉన్నాయని, వాటి పునరుద్ధరణకు 5 కోట్ల రూపాయలు వినియోగిస్తున్నామన్నారు. ఇక కొత్తగా విజయనగరంలో రూ. 1.93 కోట్లతో, గుంటూరు, కోటిన్నరతో పనులు ఈ నెలాఖరుకు పూర్తవుతాయని అఖిల ప్రియ తెలి పారు. కాకినాడలో శిల్పారామం 2.30 కోట్లతో ఆగస్టులో పూర్తవుతుందని చెప్పారు. అమరావతిలో 50 ఎకరాల్లో మెగా శిల్పారామం ఆంధ్రప్రదేశ్ సరికొత్త రాజధాని అమరావతిలో మెగా శిల్పారామం ఏర్పాటు చేస్తున్నామని మంత్రి భూమా అఖిల ప్రియ శాసన సభలో వివరించారు. దీనికి 50 ఎకరాలు కావాలని ప్రతిపాదనలు ఉన్నాయని, దీనిని త్వరగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆసక్తితో ఉన్నారన్నారు. స్థలం కేటాయించాలని సిఆర్డిఎ కమిషనర్ కు ఆదేశాలిచ్చారని, ఒక మాస్టర్ ప్లాన్ కూడా తయారైందన్నారు.



# బడ్జెట్ భారం.. భవిష్యత్ అంధకారం

- అప్పులు తప్పు కాదనటం దేనికి సంకేతం
- అప్పుల రాష్ట్రంగా తెలంగాణ
- ప్రతిపక్షం లేకుండానే బడ్జెట్ దేశం చరిత్రలో ఇదే మొదటిది
- సభలో ఏనిర్ణయం తీసుకున్నా నిబంధనే కాదు
- ప్రజాస్వామ్యస్ఫూర్తి కూడా అవసరం
- ప్రజలకిచ్చిన ఒక్క వాగ్దానాన్ని ప్రభుత్వం నెరవేర్చలేదు
- ఒక్క కొత్తప్రాజెక్టు చేపట్టలేదు
- ప్రభుత్వంపై పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ భట్టి విక్రమార్క ధ్వజం

(ఖమ్మం-సూర్యబ్యూరో) : బడ్జెట్ భారం...భయంకరం... రాష్ట్ర భవిష్యత్ అంధకారంగా మారే అవకాశం ఉందని , బంగారు తెలంగాణ అప్పుల తెలంగాణగా కానున్నదని రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. గురువారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన రాష్ట్ర ప్రభుత్వ విధానలనై లెక్కలతో సహ వివరిస్తూ తూర్పార బట్టారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు అప్పులు తప్పుకాదని రాష్ట్ర ప్రజలపై భారాలు మోపుతున్నారని విమర్శంచారు. కాంగ్రెస్ పార్టీ 40 సంవత్సరాలు పాలించి కేవలం 70 వేల కోట్ల రూపాయాలు మాత్రమే అప్పులు చేయగా టిఆర్‌యస్ అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్సరాల కాలంలో 70 కోట్లు అప్పులు చేశారని అధి లక్షకోట్లకు చేరినా ఆశ్చర్య పోవాల్సిన అవసరంలేదని అన్నారు. బంగారు తెలంగాణ అని చెప్పి అప్పుల రాష్ట్రంగా మార్చేందుకు కేసీఆర్ సిద్దపడ్డారని పేర్కొన్నారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా తాము సభలో ఉంటే తన వాగ్దానాల బండారాలు బయట పడతాయనే భయంతో ప్రధాన ప్రతిపక్షం లేకుండానే చివరి బడ్జెట్‌ను ప్రవేశ పెట్టడం ఏ రకమైన ప్రజాస్వామ్య స్ఫూర్తి అని ప్రశ్నించారు. లక్షా 74వేల కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్ అంతా అంకెల గారడీ పచ్చిమోసం, దగా అని దుయ్యబట్టారు. ఇలాంటి అప్రజాస్వామిక ప్రభుత్వాన్ని గతంలో ఏన్నడూ చూడలేదన్నారు. రాష్ట్ర శాసన సభ చరిత్రలో ఇదోక చీకటి కోణం అని విమర్శించారు. ఎక్కడైనా పాలక పక్షం బడ్జెట్ ప్రవేశ పెట్టడం ప్రతిపక్షం సలహాలు సూచనలు ఆశించడం సహజమని కేసీఆర్ ప్రభుత్వం అందుకు విరుద్దగా వ్యవహరించిందన్నారు. ఇంత నిరంకుశంగా, అప్రజాస్వామికంగా వ్యవహరించటం గతంలో ఏన్నడూ జరగలేదని అన్నారు. దేశంలో ఏ ప్రభుత్వం మైనా మోజార్టీ ఉంటేనే పాలక పార్టీగా ఉంటుందని మోజార్టీ ఉంది కదా అని తొలిరోజు ప్రతిపక్షం లేకుండా మంత్రి తీర్మానం ప్రవేశ పెట్టి సభ్యు లను బయటకు పంపటం ఏరకమైన ప్రజాస్వామ్యం అవుతుందని ఆయన ప్రశ్నించారు. సభలో జరిగే నిర్ణయాల విషయంలో నిబంధనలే కాకుండా, ప్రజా స్వామ్య స్ఫూర్తి ఉందా లేదా చూడాల్సిన భాద్యత ఉందన్నారు. కాని అవేవి పట్టించుకోకుండా వ్యవహరించటం నీతిమాలిన చర్యగా ఆయన అభివర్ణిం చారు. ఇంత నిస్సుగ్గుగా వ్యవహరించట మంటే ప్రభుత్వంలో ఎక్కడో భయం ఆందోళన ఉన్నట్లు అనుమానం కలుగుతుందన్నారు. అధికారంలోకి వచ్చిన నాలుగేళ్ళుగా ప్రజలకిచ్చిన వాగ్దానాలను విస్మరించి , కాంగ్రెస్ ప్రారంభించిన ప్రాజెక్టులను రీడిజైన్ పేరుతో పేర్లు మార్చటం తప్ప చేసింది ఏమి లేదన్నారు. ఎస్సీలకు మూడు ఎకరాల భూమి పంపిణి చేస్తామని ఎన్నికల్లో చేసిన వాగ్దానం అమలు జరగని తీరును ఆయన లెక్కలతో సహ వివరించారు. తెలంగాణలో అసలు సెంటు భూమి లేని కుటుంబాలు 7 లక్షలు ఉండగా వారికి కావల్సిన భూమి 21 లక్షల ఎకరాలని, కాని ప్రభుత్వం 4 సంవత్సరాల కాలం లో కేవలం 4939 కుటుంబాలకు 12745 ఎకరాల భూమిని మాత్రమే పంపిణి చేసిందన్నారు. ఇక డబుల్‌బెడ్ రూం ఇళ్ళు కట్టిస్తామని చెప్పి రాష్ట్రంలో 5నుంచి ఐదున్నర లక్షల మంది ఇళ్ళు లేకుండా ఉండగా 27వేల 763 ఇళ్ళు శాంక్షన్ కాగా కట్టించింది 9,522 మాత్రమేనని ప్రభుత్వ లెక్కలే చెబుతు న్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే ఉద్యోగాలు వస్తాయని యువత ఆశిస్తే కొత్త ఉద్యోగాలు దేవుడేరుగు ఖాళీగా ఉన్న లక్షన్నర ఉద్యోగాలను భర్తీచేయటం లేదన్నారు. గత నాలుగు సంవత్సరాల్లో కేవలం 15వేల ఉద్యోగాలు మాత్రమే భర్తీచేసినట్లు ప్రభుత్వమే చెబుతుందన్నారు. రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించటంలో ప్రభుత్వ ఘోరంగా విఫలమైందన్నారు. మిర్చి పసుపు, పత్తి, వరి, కందులు, జొన్నలు, పరిస్థితి దారుణంగా ఉందన్నారు. ధరలేక రైతు ఒక్క ఎకరాకు 25వేల రూపాయల నుంచి లక్ష రూపాయాల వరకు నష్టపోతుండగా ప్రభుత్వం మాత్రం రైతులకు తాము ఏదో మేలు చేస్తున్నామని ఎకరాకు పెట్టుబడి ఖర్చుల కింద 4వేల ఇస్తానని అనటం ఏ రకంగా సబబు అని ఆయన ప్రశ్నించారు.



**కృష్ణా, గోదావరి నదులపై ఒక్క కొత్త ప్రాజెక్టు కట్టని టిఆర్ఎస్ ప్రభుత్వం**

ప్రాజెక్టులు కడుతున్నాం అని తెగ గొప్పలు చెప్పుకుంటున్న కేసీఆర్ ప్రభుత్వం కృష్ణ గోదావరి నదులపై ఒక్క కొత్త ప్రాజెక్టు కూడా చేపట్టలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో చేపట్టిన 23 భారీ, 13 మిడియం ప్రాజెక్టులకు రీడిజైన్ పేరుతో పేర్లు మార్చి చేపట్టారని అన్నారు. ఖమ్మం జిల్లాలోని రాజీవ సాగర్, ఇందిరసాగర్‌లను సీతారామ ప్రాజెక్టుగా మార్చారని, అదే విధంగా ప్రాణహిత చేవేళ్ళను కాళేశ్వరం ప్రాజెక్టుగా మార్చారని తెలిపారు. నాగార్జునసాగర్,శ్రీశైలం, శ్రీరామ్‌సాగర్, దేవాదుల, ఎల్లంపల్లి లాంటి ప్రాజెక్టులను ఏవరు నిర్మించారని ప్రశ్నించారు. మిగులు బడ్జెట్ రాష్ట్రంగా చెప్పుకుంటున్న కేసీఆర్ ప్రాజెక్టులను కార్పొరేషన్లుగా మార్చి 12 నుంచి 13 శాతం వడ్డీలకు అప్పులు తెచ్చి నిర్మించ టం గొప్పా అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గాలి లెక్కలు అబద్దాలతో బతుకు తుందని మండిపడ్డారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చిన కొత్తలో మన ఊరు మన ప్రణాళిక అని, గ్రామజ్యోతి అని సర్వేలు చేయించి గ్రామాలకు కావల్సిన మౌళిక వసతుల కల్పనకు నిధులు ఎందుకు కేటాయించలేదో చెప్పాలన్నారు. రాష్ట్రంలో 230 కోట్ల మొక్కలు నాటాలని ప్రణాళికలు రూపొందించి 81 కోట్ల మొక్కలు నాటి నట్లు చెబుతున్నారని ఇవి అన్ని తప్పుడు లెక్క లని బడ్జెట్ లెక్కలు కూడా అంతే అని ఆయన ప్రభుత్వం విధానాలపై విరుచుకుపడ్డారు.

## మండలిలో చంద్రబాబు ప్రతిజ్ఞ



అమరావతి, సూర్య బ్యూరో : శాసనమండలిలో తాగు, సాగునీటిపై విస్తృతమైన చర్చ జరిగింది. ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా నీటి సంరక్షణపై సీఎం చంద్రబాబు మండలి సభ్యులతో ప్రతిజ్ఞ చేయించారు. ముందుగా సిద్ధం చేసుకున్న నోట్‌ను మండలి చైర్మన్ ఫరూక్‌కు అందించారు. ఆయన ద్వారా ప్రతిజ్ఞ చేయించారు. చైర్మన్ ప్రతిజ్ఞ పత్రాన్ని చదువుతుంటే మండలి సభ్యులు ఆయనను అనుసరించారు. "చంద్రబాబు అను నేను సకల జీవరాశుల మనుగడకు జల రాశులే ప్రాణధారమని గుర్తించి ప్రతి నీటి బిందువును నా ఆత్మ బంధువుగా భావించి.. నీటిని పొదువుగా వాడుతానని, భావితరాల కోసం జలసంరక్షణ చేస్తానని, కరువు రహిత రాష్ట్రం కోసం పాటుపడుతానని శాసన మండలి ద్వారా ప్రతిజ్ఞ చేస్తున్నాను" అని చంద్రబాబు సహా మండలి సభ్యులందరూ ప్రతిజ్ఞ చేశారు.

## సోము వీర్రాజుకు పయ్యావుల కౌంటర్



అమరావతి, సూర్య బ్యూరో : ఎమ్మెల్సీ సోము వీర్రాజుకు టీడీపీ ఎమ్మెల్సీ పయ్యావుల కేశవ్ కౌంటరిచ్చారు. సీఎం చంద్ర బాబు వల్లే రాయలసీమకు డ్రిప్ ఇరిగేషన్ పథకం చేపట్టామని పయ్యావుల చెప్పారు. చంద్రబాబు ఢిల్లీ వెల్లిందే ముంపు మండలాల కోసమని, గతంలో రాజ్యసభలో ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయు డు మాట్లాడిన అంశాలను, తాము స్లిప్పుల ద్వారా పంపిన విషయం సోము వీర్రాజు తెలుసుకోవాలని పయ్యావుల పేర్కొన్నారు.

## బీజేపీనుంచి ముమ్ముందు మరిన్ని ఇబ్బందులు




అమరావతి, సూర్య బ్యూరో : పార్లమెంట్‌లో విభజన నాటి పరిస్థితులు తలపిస్తున్నాయని ఏపీ ఆర్థిక మంత్రి యనమల రామకష్ణుడు అన్నారు. అమరావతిలో ఆయన మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. రాజ్యసభలో బీజేపీకి మెజార్టీ లేదు కాబట్టి సరిపోయింది గానీ.. లేకపోతే ఎలా ప్రవర్తించేదో చెప్పనక్కర్లేద న్నారు. బీజేపీ నుంచి ఏపీకి మరిన్ని ఇబ్బం దులు ఎదురయ్యే పరిస్థితులు కనిపిస్తున్నా యన్నారు. దశాబ్దాల తర్వాత ప్రజలు కాంగ్రెస్‌కు దూరమైతే.. బీజేపీకి నాలుగేళ్లలోనే విశ్వాసం కోల్పోయిందని యనమల వ్యాఖ్యానించారు

## రాజేంద్రప్రసాద్‌పై సీఎంకు ఫిర్యాదు



న్యూఢిల్లీ, సూర్య బ్యూరో : టీడీపీ ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్‌పై ఎంపీ మురళీమోహన్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఫిర్యాదు చేశారు. గురువారం సీఎం ఢిల్లీలో ఉన్న ఎంపీలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మురళీమోహన్ బాబుకు ఫిర్యాదు చేశారు. మెజార్టీ నటులు, సాంకేతిక సిబ్బంది టీడీపీ తోనే ఉన్నారని అన్నారు. రాజేంద్రపసాద్ వ్యాఖ్యలు తనతో పాటు సినీ పరిశ్రమను క్షోభకు గురిచేశాయని అన్నారు. దీనిపై స్పందించిన చంద్రబాబు... రాజేంద్రప్రసాద్ ప్రకటన చూడలేదని.. చూసిన తర్వాత మాట్లాడతానని మురళీమోహన్‌కు చెప్పారు. ఎవరినీ వ్యక్తిగతంగా విమర్శించొద్దన్నది టీడీపీ విధానమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## జగన్ చేసిన ఆరోపణలు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా



అమరావతి, సూర్య బ్యూరో :ఏపీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డికి సవాల్ విసిరారు. తనపై జగన్ చేసిన ఆరోపణలను ఖండిస్తున్నానని అన్నారు. తనపై జగన్ చేసిన ఆరోపణలను నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పు కుంటానని, ఆరోపణలను నిరూపించలేకపోతే వైసీపీ ని మూసేయాలని సవాల్ చేశారు. మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అవినీతికి పాల్పడ్డారని జగన్ చేసిన వ్యాఖ్యలపై స్పందించిన మంత్రి ఈ మేరకు సవాల్ చేశారు.

# భూ వినియోగమార్పిడి సరళతరం

### ఎపి రెవెన్యూ శాఖమంత్రి కె.ఇ.కృష్ణమూర్తి




విజయవాడ, సూర్య బ్యూరో : నవ్యాంధ్ర రాష్ట్రంలో పారిశ్రామికరంగాన్ని ప్రోత్సహించేందుకు భూవినియోగ మార్పిడి పద్ధతిని సరళతరం చేస్తూ రుసుములు తగ్గించామని ఎపి రెవెన్యూ శాఖామంత్రి కె.ఇ.కృష్ణమూర్తి తెలిపారు. విజయవాడ, విశాఖపట్నం కార్పోరేషన్లలో భూమి బేసిక్ విలువలో 2 శాతం, రాష్ట్రంలోని మిగతా ప్రాంతాల్లో 3 శాతాన్ని చెల్లిస్తే భూమార్పిడి జరుగుతుందన్నారు. ఫిబ్రవరి1వ తేదీ నుండి ఇది అమల్లోకి వచ్చిందని నాలా ఫీజు తగ్గింపుకు, అమలుకు సంబంధించి ప్రభుత్వం ఇటీవల మార్గదర్శకాలు విడుదల చేసిందన్నారు. భూమి బేసిక్ వ్యాల్యూ వివరాలను రిజిస్ట్రేషన్ శాఖ వెబ్ సైట్‌లో లేదా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తెలుసుకోవచ్చన్నారు. ఆన్ లైన్ ద్వారా గానీ, చలాన్ ద్వారా గానీ ప్రభుత్వ హెడ్ ఆఫ్ అకౌంట్‌కు రుసుము చెల్లించి రశీదు పొందవచ్చన్నారు. భూమార్పిడికి సంబంధించి మీ- సేవా కేంద్రాల్లో "ల్యాండ్ కన్వర్షన్ న్యూ"పేరుతో ప్రత్యేక సదుపాయం కల్పించామన్నారు. మీ సేవా కేంద్రాల్లో చలాన్ లేదా ఆన్‌లైన్ పేమెంట్ రిసిప్ట్‌తో పాటు ధరఖాస్తుధారుడు తన వివరాల నమోదు చేసిన వెంటనే లేదా సబ్ కలెక్టర్ సంతకంతో ఎలక్ట్రానిక్ ఫామ్‌లో రిసిప్ట్ ఆఫ్ ఇంటిమేషన్ జనరేట్ అవుతుందన్నారు. రిసిప్ట్ ఆఫ్ ఇంటిమేషన్ జనరేట్ అయిన తరువాత ధరఖాస్తుదారుడు తన భూమిని వ్యవసాయేతర అవసరాలకు ఉపయోగించుకోవచ్చన్నారు. భూమి మూల విలువ మేరకు పన్ను చెల్లించకపోయినా, సర్వే నెంబర్లు తప్పుగా నమోదైనా తాహశీల్దార్లు ధరఖాస్తు వచ్చిన మూడు రోజుల్లో ధరఖాస్తుదారునికి తెలియజేయాల్సి ఉంటుందన్నారు. భూవినియోగ మార్పిడికి సంబంధించి ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే సి.సి.ఎల్.ఏ మరియు రెవెన్యూ శాఖ కార్యదర్శికి ఫిర్యాధు చేయవచ్చన్నారు. ఫిర్యాధులో నిజముందని తేలితే అక్రమాలకు పాల్పడినవారి పై క్రిమినల్ కేసు నమోదు చేస్తామన్నారు. పరిశ్రమ స్థాపన కోసం వివిధ సంస్థలకు భూములు కేటాయించే సందర్భంలో ఏ.పి.ఐ.ఐ.సి అధికారులే భూవినియోగ మార్పిడి ధ్రువీకరణ పత్రాలు జారీ చేసే వెసులుబాటు కల్పించాము. ఏ అవసర నిమిత్తం భూవినియోగ మార్పిడి చేశారో, అది కార్యరూపం దాల్చిందా? లేదా? అనే విషయం పై సంబంధిత జిల్లా కలెక్టర్ మూడు నెలలకు ఒకసారి సి.సి.ఎల్.ఏ, రెవెన్యూ సెక్రెటరీకి నివేదిక పంపించాలన్నారు. ఫిర్యాధులకు సంబంధించి విచారణ, దాని పురోగతి, ఎంతమంది పై చర్యలు తీసుకున్నారు అనే విషయం పై సి.సి.ఎల్.ఏ గారు ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తారని తెలిపారు. పరిపాలనా సౌలభ్యం కొరకు రాష్ట్రవ్యాప్తంగా మండలాలు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు ఉపముఖ్యమంత్రి కే. ఈ క్రిష్ణమూర్తి. అర్బన్ ప్రాంతాల్లో జనాభా ఎక్కువ కావడం వల్ల ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించడం లో రెవెన్యూ సిబ్బంది తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటున్నారు. విశాఖపట్నం అర్బన్ ప్రాంతంలో కొత్తగా మహారాణి పేట, గోపాలపట్నం, ములగాడ మరో 3 అర్బన్ మండలాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అలాగే గుంటూరు, కర్నూలు, నెల్లూరులో కొత్తగా ఒక్కో అర్బన్ మండలాన్ని ఏర్పాటు చేస్తున్నామని త్వరలో ఆదేశాలు విడుదలవుతాయని తెలిపారు. విజయవాడలో కూడా అదనంగా 3 అర్బన్ మండలాల ఏర్పటు అంశం పరిశీలనలో ఉందని , వీటి పై అభ్యంతరాలు తీసుకున్న తరువాత నిర్ణయం తీసుకుంటామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ డివిజన్‌లు పెంచే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుంద న్నారు. ఇందుకు సంబంధించి జిల్లా కలెక్టర్ల నుంచి ప్రతిపాదనలను వచ్చాయని, ప్రస్తుతం ఉన్న 51 రెవెన్యూ డివిజన్లకు అదనంగా మరో 16 రెవెన్యూ డివిజన్లు ఏర్పాటుకు కలెక్టర్లు ప్రతిపాదినలు పంపించారని తెలిపారు. శ్రీకాకుళం జిల్లాలో పాతపట్నం, విజయనగరం జిల్లాలో చీపురుపల్లి, బొబ్బిలి, విశాఖజిల్లాలో చోడవరం, చింతపల్లి, పశ్చిమగోదావరి జిల్లాలో, భీమవరం, క్రిష్ణా జిల్లాలో నందిగామ, గుంటూరు జిల్లాలో బాపట్ల, ప్రకాశంజిల్లాలో మార్టూరు, దర్శి, చిత్తూరు జిల్లాలో శ్రీకాళహస్తి, కుప్పం, కడప జిల్లాలో బద్వేల్, కర్నూలు జిల్లాలో పత్తికొండ, ఆత్మకూరు, అనంతపురం జిల్లాలో గుంతకల్ రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు సంబంధించి ప్రభుత్వం ఆమోదం తెలపాల్సి ఉందన్నారు. గెజిట్ నోటిఫికేషన్ ద్వారా ప్రజల నుంచి అభ్యంతరాలు కోరుతామని అవి పరిశీలించిన తరువాత తుది నిర్ణయం తీసుకుంటామన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో కూడా అదనపు రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేలు కోరుతున్నారు. జిల్లా కలెక్టర్ నుంచి ప్రతిపాదనలు తెప్పిస్తామన్నారు.

## రాజధాని నిర్మాణానికి ఎమ్మెల్యే శివాజీ విరాళం



వెలగపూడి, సూర్య బ్యూరో : అమరావతి సచివాల యంలో పలాస నియోజకవర్గం వజ్రపుకొత్తూరు మండలం ధర్మపురం గ్రామ వద్ధులు తమ పెద్ద కొడుకుగా భావిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు తమ వంతు ఉడత భక్తి సహాయం కింద తమ మార్చి పెన్షన్‌లో సగభాగం రూ500లు చెప్పున 28 మంది వ ద్ధులు అందించిన 14,000 రూ చెక్ ను తమ వంతు రాజధాని అమరావతికి సహాయం అందించిన చెక్ ని గురువారం శాసన సభ్యులు గౌతు శివాజి, జిల్లా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆ చెక్‌ని ముఖ్యమంత్రికి అమరావతిలో అందించారు.

## మెప్మా సభ్యుల సేవలు భేష్



వెలగపూడి, సూర్య బ్యూరో : వివిధ రాష్ట్రాల మహిళలతో పొదుపు సంఘాలు ఏర్పాటు చేయిస్తూ వారిలో చైతన్యం తీసుకొస్తున్న మెప్మా సభ్యుల సేవలను రాష్ట్ర మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి కరికళ వలవన్ కొనియాడారు. రాష్ట్రంలో మెప్మా, డ్వాకా సంఘాల అభివృాఎద్ధిని వివరిస్తూ ఏపీ ఖ్యాతిని దేశ వ్యాప్తంగా విస్తరించడంలో వారి సేవలు మరువలేనివన్నారు. సచివాల యంలోని రెండో బ్లాక్ లో మెప్మా సభ్యులతో సోమవారం నిర్వహించిన సమా వేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమా వేశంలో రాష్ట్ర మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి కరికళ వలవన్ మాట్లాడారు. రాష్ట్రానికి చెందని మెప్మా సభ్యులు ఇతర రాష్ట్రాల్లో స్వయంసహాయక సంఘాలను ఏర్పాటు చేయడంలో విశేషమైన కృాఎషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర ఖ్యాతిని దేశవ్యాప్తంగా విస్తరింపజేయడంలో వారి పాత్ర కొనియాడిదగిన దన్నారు. అంతకుముందు నిర్వహించిన సమావేశంలో అస్సాం రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేయడంలో తమ అనుభవాలను మెప్మా సభ్యులు వివరించారు. అస్సాం రాష్ట్రంలోని 5 జిల్లాల్లో 1500 స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసినట్లు 34 మంది సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్రో రైల్ ఎం.డి. రామకృాఎష్ణారెడ్డి, మెప్మా ఎం.డి. చిన తాతయ్య, వుడా వైస్ చైర్మన్ బసంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కడప జిల్లాలో స్టీల్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయండి

### ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి



(వెలగపూడి సూర్య ప్రత్యేక ప్రతినిధి) : కడప జిల్లాలో ఉక్కు కర్మాగారాన్ని ఏర్పాటు చేయ్యాలని అసెంబ్లీ నుంచి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కోరారు. కడప జిల్లాలో స్టీల్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తామని, లక్షలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి లక్షలాదిమంది ఉద్యోగ అవకాశాలు వస్తాయని అప్పటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో బ్రహ్మణీ స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటు పేరుతో 12 వేల ఎకరాలు రైతుల నుంచి భూములు లాక్కొని కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు రైతుల పొట్టకొట్టారని ప్రభుత్వం దష్టికి తీసుకొచ్చారు. అప్పటి యూపీయే ప్రభుత్వ హయాంలో రాష్ట్రాన్ని అడ్డంగా , అన్యాయం గా విభజించిన కాంగ్రెస్, బీజేపీలు ఏపీకి ప్రత్యేక హోదాతో పాటు, 19 అంశాల్లో కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని చెప్పిన బీజేపీ సైతం ఈ 4 ఏళ్లలో ఒక హామీని నెరవేర్చకుండా కాంగ్రెస్ మాదిరిగానే బిజెపి ప్రభుత్వం మోసం చేసిందన్నారు. కడప జిల్లాలో ఉక్కు కర్మాగారాన్ని ఏర్పాటు చేస్తే విశాఖపట్నం తరహాలో చిత్తూరు, కర్నూలు, అనంతవు రం, కడప జిల్లాలు అభివద్ధి చెందుతాయని అన్నారు. ఉక్కు కర్మాగారం వస్తుందనే ఆశతో రాయలసీమ జిల్లా వాసులు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారని, వీరి ఆశలను కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలు ఆవిరి చేశాయని అన్నారు. టీడీపీకి మిత్రపక్షంగా ఉన్న బిజెపి ఏపీ న్యాయం చేస్తుందని ప్రజలు ఎంతో విశ్వాసాన్ని పెట్టుకున్నారని, ఆ హామీని కూడా బిజెపి నిలబెట్టుకోలేకపోయిందని, ఇప్పటికైనా రాష్ట్ర, కేంద్ర బిజెపి పెద్దలు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కషి చేయాలని కోరారు. పోలవరం పై గట్టిగా స్పందించిన బిజెపి నేత విష్ణుకుమార్ రాజు కడప జిల్లాలో ఉక్కు కర్మాగారం ఏర్పాటుపై ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు. ఇప్పటకైనా బిజెపి నేతలు ఏపీ ప్రజల హక్కులను కేంద్రం దష్టికి తీసుకెళ్లి సాధించాలని పల్లె రఘునాథ్‌రెడ్డి కోరారు. దీనికి మంత్రి సుజన రంగారావు మాట్లాడుతూ ప్రభుత్వ చీఫ్ విప్ పల్లె రఘునాథ్‌రెడ్డి గారి అడిగిన ప్రశ్నకు ఏపీ ప్రభుత్వం తరవున కడపలో ఉక్కు కర్మాగారాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తమ శాఖ తరవున కేంద్ర ప్రభుత్వానికి అనేకసార్లు విన్నవించడం జరిగిందని, కేంద్ర కమిటీ నిర్ణయం తీసుకోవాల్సి ఉందని ఆయన తెలిపారు.

# నేషనల్ హ్యాండ్‌ల్యూమ్ ఎక్స్‌పో 2018 వస్త్ర ప్రదర్శన

విజయవాడ, సూర్య బ్యూరో : భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలకు చిహ్నమైన చేనేత వస్త్రాలను భావితరాల వారు వినియోగించే రీతీలో అత్యాధునిక డిజైన్‌లతో రూపొందిస్తున్న వస్త్రాలను కొనుగోలు చేసి చేనేత కార్మికులను ప్రోత్సహించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపైన ఉందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గద్దె అనురాధ అన్నారు. చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించనున్న నేషనల్ హ్యాండ్ ల్యూమ్ ఎక్స్‌పో2018 వస్త్ర ప్రదర్శనను గురువారం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గద్దె అనురాధ, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వర రావలు ప్రారంభించారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గద్దె అనురాధ మాట్లాడుతూ చేనేత వస్త్రాలు ధరించే వారికి ఒక ప్రత్యేకమైన గుర్తింపును హుందాతనాన్ని ఇస్తాయన్నారు. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలకు చిహ్నమైన చేనేత వస్త్రాలను తయారిపై లక్షలాది మంది నేత కార్మికులు ఆధారపడి జీవిస్తున్నారన్నారు. సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సుమారు కోటి 30 లక్షల మంది చేనేత కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యక్షంగాను, పరోక్షంగాను ఉపాధి అవకాశాన్ని కల్పిస్తున్నా యన్నారు. చేనేత జౌళి శాఖ కమీషనర్ శ్రీనివాస శ్రీనరేష్ మాట్లాడుతూ కార్మికులకు వారి సృజనాత్మక శక్తితో రూపొందించిన చేనేత ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం కల్పించే చర్యలో భాగంగా చేనేత వస్త్ర ప్రదర్శనను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో వీవర్స్ సర్వీస్ సెంటర్ డిప్యూటి డైరెక్టర్ కె.రవీంద్ర, చేనేత జౌళి శాఖ డిప్యూటి డైరెక్టర్లు ఎం. నాగేశ్వరరావు, ఎం.నాగలకీ, సహాయ సంచాలకులూ ఎ. చత్రపతి, డి.ఐజయ్య, ఎం.జోగారావు, ఎడివో బి.రాజశేఖర్ చేనేత సంఘాల ప్రతినిధులు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.



## విడిపోగానే ఆరోపణలా?

### శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు

(వెలగపూడి సూర్య ప్రత్యేక ప్రతినిధి) : పోలవరం ప్రాజెక్టుపై విషయంలో బిజేపీ వాస్తవాలను వక్రీకరించి మాట్లాడటం చాలా దుర్మార్గమైన క్రు అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. నీటి పారుదల ప్రాజెక్టులపై భాజపా సభ్యులు చేస్తున్న ఆరోపణలపై శాసనసభలో ఆయన వివరణ ఇచ్చారు. జాతీయహోదా ప్రాజెక్టుల వురోగతిని వివరించారు. రాష్ట్రానికి పోలవరం వరం. ఈ ప్రాజెక్టుల పూర్తి చేసుకుంటే నీటి కొరత ఉండదు. 2కోట్ల ఎకరాలకు సాగునీరు ఇవ్వొచ్చు. పోలవరం ప్రాజెక్టును మంచిపేరు కోసం లాభాలు ఆశించ కుండా నిర్మిస్తున్నట్లు నవయుగ సంస్థ తెలిపింది. ప్రత్యేక హోదా విషయంలో మేం వెనక్కి తగ్గలేదు. ప్రత్యేక హోదాను ఇతర రాష్ట్రాలకు ఇక ఇవ్వబోమని, హోదాతో సమానమైన నిధులు ప్యాకేజీ రూపంలో ఇస్తామని కేంద్రమంత్రి అరుణ్ జైట్లీ చెప్పడంతోనే అందుకు ఒప్పుకున్నాం. కానీ ఇప్పుడు కొన్ని రాష్ట్రాలకు ప్రత్యేక హోదా కొనసాగిస్తున్నారు. ఏపీకి హోదా ఇవ్వడానికి 14వ ఆర్థిక సంఘం నిబంధనలు అడ్డుగా ఉన్నాయని చెప్పారు. కానీ మొన్న రాజ్య సభలో ఓ మంత్రి అలాంటి నిబంధన ఏమీ లేదని స్పష్టత ఇచ్చారు. దీన్ని ఎలా అర్థం చేసుకోవాలి. బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం జరిగినప్పుడు తొలుత స్పందించింది తెలుగుదేశం పార్టీయే. రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడుతూనే ఉంటాం. విభజన చట్టంలోని హామీలను నెరవేర్చమని కోరితే నాపై విమర్శలు చేస్తున్నారు. కేంద్రం ఆంధ్రప్రదేశ్‌కు చేసిన అన్యాయాన్ని సహించలేకే ఎన్డీయే కూటమి నుంచి బయటకు వచ్చేశాం. గతంలో పట్టిసీమపై ప్రశంసలు కురిపించిన బిజెపి నేతలు ఇప్పుడు మేం వారితో విడిపోగానే విమర్శలు చేస్తున్నారు. గతంలో కొన్ని పత్రికల్లో వచ్చిన కథనాలను చూపిస్తూ ఆరోపణలు చేస్తున్నారు. ఇది ఎంతవరకు సమంజసం. రాష్ట్రానికి దక్కాల్సిన ప్రయోజనాలు దక్కేవరకు ఆందోళన విరమించేది లేదు. ఏది ఏమైనా రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న 52 ప్రాజెక్టులను పూర్తిచేస్తాం, నదులను అనుసంధానం చేస్తాం. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి తీరుతామని చంద్రబాబు స్పష్టం చేశారు.



# ఖర్చు కాదు, ఫలితాలే ముఖ్యం

- సంక్షేమ కార్యక్రమాలపై విస్తృతంగా చర్చ జరగాలి
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

అమరావతి, సూర్య బ్యూరో : ప్రజా సంక్షేమం కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయడం ఒక్కటే ముఖ్యం కాదని, ఉత్తమ ఫలితాలు సాధించడం కూడా ప్రధానమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. ప్రజల సంతోషం ప్రాతిపదికగా అన్ని శాఖల పనితీరు వుండాలని చెప్పారు. గురువారం సచివాలయంలోని తన కార్యాలయంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ అభివృఎద్ధి మండలి 5వ సమావేశాన్ని ముఖ్యమంత్రి నిర్వహించారు. దళిత వాడల్లో, గిరిజన తండాల్లో ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలపై విస్తృతంగా చర్చ జరగాలని, మరింత మందికి లబ్ది చేకూరాలా చూడాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. ఎస్సీ, ఎస్టీల తలసరి ఆదాయం పెంచేందుకు ప్రయత్నించాలని చెప్పారు. కేంద్రం నుంచి నిధులు రాబట్టే విషయంలో రాజీ పడొద్దని, కేంద్రానికి కావాల్సిన నివేదికలు అందించి మరీ నిధులు రాబట్టాలని స్పష్టం చేశారు.

2017-18 ఆర్థిక సంవత్సరానికి ఎస్సీ సబ్‌ప్లాన్ కోసం రూ. 9,847.13 కోట్లు బడ్జెట్‌లో కేటాయించగా, ఇప్పటి వరకు రూ. 8,995.34 కోట్ల వినియోగించామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అలాగే ఎస్టీ సబ్‌ప్లాన్ కోసం రూ. 3,528.75 కోట్లు కేటాయించగా, ఇప్పటివరకు రూ. 3009.64 కోట్లు ఖర్చు చేసినట్టు తెలిపారు.

గత ఏడాది జరిగిన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి మండలి సమావేశంలో ఎస్సీ సబ్‌ప్లాన్ నిధుల వినియోగానికి సంబంధించి మొత్తం 11 శాఖలకు గాను 58 నిర్ణయాలు తీసుకోగా, అందులో 30 నిర్ణయాలు అమలయ్యాయని, మరో 19 నిర్ణయాలు అమలు దశలో వున్నాయని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల వినియోగానికి సంబంధించి మొత్తం 9 శాఖలకు గాను 32 నిర్ణయాలు తీసుకోగా 20 నిర్ణయాలు అమలయ్యాయని, మరో 11 నిర్ణయాలు అమలు దశలో వున్నాయని వెల్లడించారు.

180 ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో వర్చువల్ క్లాస్ రూంలు సిద్ధంగా వున్నాయని, ఫైబర్ కనెక్టివిటీ కోసం ఎదురు చూస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి చెప్పారు. వసతిగృఎహాలు-ఆశ్రమ పాఠశాలల్లో ఎల్‌ఈడీ బల్బులు వినియోగించడంతో పాటు, పలు చోట్ల ప్రయోగాత్మకంగా సోలార్ పవర్ రూఫ్‌లు, సీసీ కెమేరాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రతి పాఠశాలలో కనీసం రెండు వర్చువల్ క్లాస్ రూంలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

**ఎస్సీ సబ్‌ప్లాన్ నుంచి 2018-19కి కేటాయింపులు**

చంద్రన్న పెళ్లికానుకకు రూ. 100 కోట్లు, డప్పు కళాకారులకు పింఛన్ల కోసం రూ. 12 కోట్లు, భూ కొనుగోళ్ల కోసం రూ 100 కోట్లు, మాతా-శిశు ఆరోగ్యానికి పౌష్టికాహారం కోసం రూ. 200 కోట్లు.

**ఎస్టీ సబ్‌ప్లాన్ నుంచి 2018-19కి కేటాయింపులు**



భూ కొనుగోళ్లకు రూ. 25 కోట్లు, బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీకి రూ. 90 కోట్లు, గిరిజన ప్రాంతాల్లో మార్కెటింగ్ మౌలిక సదుపాయాల కల్పనకు రూ. 50 కోట్లు, మాతా-శిశు ఆరోగ్యానికి పౌష్టికాహారం కోసం రూ. 80 కోట్లు.

ఎస్సీ, ఎస్టీ నిధుల వినియోగానికి సంబంధించిన పూర్తి సమాచారంతో రూపొందించిన న్యూస్ లెటర్‌ను ఈ సమావేశంలో ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.

## చంద్రబాబు ఇప్పటికైనా కళ్లు తెరవాలి

### ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ ఎన్.రఘువీరారెడ్డి



విజయవాడ, సూర్యబ్యూరో : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇప్పటికైనా కళ్లు తెరవాలని, ప్రత్యేక హోదా, విభజన చట్టంలోని హామీల అమలుకు పోరాటానికి కలిసి రావాలి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ ఎన్.రఘువీరారెడ్డి సూచించారు. ఈ మేరకు ఏపిసిసి రాష్ట్ర కార్యాలయం నుంచి ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక తరగతి హోదా, విభజన చట్టంలోని హామీల అమలుకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మరియు ప్రత్యేక హోదా సాధన సమితితో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ నేతలు గురువారం రోడ్డెకి జాతీయ రహదాలపై బైరాయించి, నిరసన వ్యక్తం చేశారు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రహదారుల దిగ్బందం కార్యక్రమాని విజయవంతం చేసిన కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు. విద్యార్థి నాయకులు, మేధావులు, న్యాయవాదులకు, మహిళలు, ప్రత్యేక హోదా సాధన సమితి సభ్యులు అందరికీ రఘువీరారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఏఐసిసి ఏపికి ప్రత్యేక తరగతి హోదా, విభజన చట్టం హామీలకు కట్టుబడి ఉందన్నారు. అందుకు నిదర్శనమే డిల్లీలో జరిగిన ప్లీనరిలో ఏపికి ప్రత్యేక తరగతి హోదా ఇవ్వాలని తీర్మానం చేసిన విషయం గుర్తు చేశారు. చంద్రబాబు తన సొంత ప్రయోజనాల కోసం రాష్ట్రాని మోదీకి తాకట్టు పెట్టారు.. అధికారంలోకి 4 సంవత్సరాలు బిజేపితో కలిసి ఏపి ప్రజలను మోసం చేశారు అన్నారు. ఏపికి ప్రత్యేక హోదా, విభజన చట్టం అమలుకు కాంగ్రెస్ గల్లీ నుంచి ఢిల్లీ వరకు పోరాడిందన్నారు. ఇప్పటికైనా బాబు రాష్ట్ర ప్రయోజనాల కోసం కాంగ్రెస్ చేసే పోరాటానికి కలిసి రావాలని సూచించారు.

## 27న జర్నలిస్టులపై దాడులు నివారణ కమిటీ సమావేశం

### డివ్యూటీ సీఎం చినరాజప్ప



వెలగపూడి, సూర్య బ్యూరో : జర్నలిస్టులపై జరిగే దాడులనివారణ రాష్ట్ర కమిటీ సమావేశం మార్చి 27న జరగనుంది. దాడుల నివారణ కమిటీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి నిమ్మ కాయల చినరాజప్ప అధ్యక్షతన 27 వతేదీ సాయంత్రం 4 గంటలకు వెలగపూడి సచివాల యంలో సమావేశం జరుగుతుంది. రాష్ట్రం లోని జర్నలిస్టులపై జరిగిన దాడులకు సంబంధించి ప్రభుత్వం తీసుకున్న చర్యలపై ఈసమావేశం చర్చిస్తారు. భవిష్యత్ లో జర్నలిస్టులపై దాడులు జరగకుండా ఉండేందుకు వీలుగా కార్యాచరణ ప్రణాళికకు ఈ సమావేశంలో రూపకల్పన చేయనున్నట్లు డివ్యూటీ సీఎం చినరాజప్ప తెలిపారు.

# పరిశుభ్రత జీవన విధానంలా అలవరచుకోవాలి

### మంత్రి గంటా శ్రీనివాసరావు

(అమరావతి సూర్య ప్రత్యేక ప్రతినిధి) : పరిశుభ్రత పాఠంలా కాకుండా అదొక జీవన విధానంలా అలవర్చుకోవాలని మానవవనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం అమరావతి కన్వెన్షన్ సెంటర్‌లో స్వచ్ఛ విద్యాలయాల వురస్కారాల గ్రహీతలను జరిగిన సన్మాన కార్యక్రమానికి మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లోటు బడ్జెట్ వున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యకు రూ.25 వేల కోట్లకు పైగా బడ్జెట్ కేటాయింపులు చేసారు. విద్య ద్వారానే సమాజ అభివద్ధి సాధ్యమని ఆ దిశలో కషి చేస్తున్న వారిని ప్రోత్సాహకాలు తో గుర్తింపు ఇస్తున్నామన్నారు. జాతీయ స్థాయిలో స్వచ్ఛ విద్యాలయాలకు ఎంపికైన 40 పాఠశాలలను ప్రత్యేకంగా అభినందిస్తున్నానని ఇదే స్ఫూర్తి అందరిలో ఉండాల్సిందే అన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని అన్ని పాఠశాలలు స్వచ్ఛ విద్యాలయాలకు ఎంపిక కావాలని మంత్రి పిలువునిచ్చారు. పరిశుభ్రత అనేది పాఠమో పాఠ్యాంశమో కాదని అదొక జీవన విధానమని, పరిసరాల పరిశుభ్రతతోనే ఉన్నతమైన సమాజాన్ని నిర్మించగలుగుతామని గంటా శ్రీనివాసరావు అన్నారు. స్వచ్ఛ విద్యాలయాల వురస్కారాలకు ఎంపికైన ప్రధానోపాధ్యాయులను సన్మానించడం ద్వారా విద్యార్థుల్లో స్ఫూర్తి సందేశం ఇవ్వడం జరుగుతుంది.




విద్య ద్వారానే ఏ సమాజ అభివ ద్ధి అయినా సాధ్యమని అందుకే విద్యకు సీఎం చంద్రబాబు పెద్దపీట వేస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని నాలెడ్జ్ స్టేట్ గాను, ఎడ్యుకేషన్ హబ్ గా మార్చడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ క్రమంలోనే టెక్నాలజీ లాభాలను డిజిటల్, వర్చువల్ తరగతుల రూపంలో అమలు చేస్తున్నామన్నారు. లోటు బడ్జెట్ వున్నా విద్య ప్రాముఖ్యత ను గుర్తించి విద్యకురూ. 25 వేల కోట్లకు పైగా కేటాయింపులు జరిపారని, రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి ఎంత ప్రాధాన్యం ఇస్తున్నదో దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చున్నారు. పరిశుభ్రత లో భాగంగా నాప్ కిన్స్ కోసం రూ.127 కోట్ల కేటాయింపు లు జరపడం సాధారణ విషయం కాదని, దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వమూ ఇంత పెద్దమొత్తం బడ్జెట్ కేటాయించిన, ఖర్చు పెట్టన దాఖలాలు లేవన్నారు. టాయిలెట్లను నిర్మించి వదిలిపెట్టకుండా వాటి నిర్వహణ కోసం మరో రూ.100 కోట్లు కేటాయించామన్నారు. విద్యార్థి దశ నుంచే పిల్లలు ఆరోగ్యకరమైన అలవాట్లు చేసుకోవాలని, పరిశుభ్రత అందులో భాగంగా వుండాలని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో భాగంగా పరిశుభ్రతపై అనేక కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. గత సంవత్సరం జాతీయ స్థాయి స్చ్ఛ విద్యాలయాలకు 21 పాఠశాలలు ఎంపికగా, ఈ సారి వాటి స్థాయి పెరిగి 40 పాఠశాలలు ఎంపికయ్యాయని మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. వీటిని ప్రతి ఒక్క పాఠశాల ఆదర్శంగా తీసుకోవాలని, ప్రభుత్వ, ప్రైవేట్ అనే తేడా లేకుండా రాష్ట్రంలోని ప్రతి పాఠశాల స్వచ్ఛ విద్యాలయంగా రూపాంతరం చెందాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలోని ప్రతి విద్యాలయంలోని విద్యార్థి పరిశుభ్రతపై అవగాహన పెంచుకోవాలని, ఆ దిశగా అడుగులు వేసి స్వచ్ఛ ఆంధ్ర నిర్మాణంలో భాగస్వామ్యులు కావాలని మంత్రి గంటా పిలువునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఏ. ఎస్.రామకష్ణ, మాజీ పార్లమెంటు సభ్యురాలు చెన్నుపాటి విద్య, పాఠశాల విద్య కమీషనర్ సంధ్యారాణి, సర్వశిక్షా అభియాన్ ఎస్పీడీ జి.శ్రీనివాసులు, యూనిసెఫ్ ప్రతినిధి వెంకటేష్, ఈక్విటీ కన్సల్టెంట్ గీత తదితరులు, స్వచ్ఛ విద్యాలయాల అవార్డ్స్ గ్రహీతలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## 'ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టాలి'



విజయవాడ, సూర్య బ్యూరో : ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో గురువారం ధర్నా చౌక్‌లో మహాధర్నా నిర్వహించారు. అలాగే ఎపీ ఎమ్మార్పీఎస్ ప్రత్యేక హోదాకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ, మేదర సురేష్‌కుమార్‌లు వెల్లడించారు. ప్రత్యేక హోదా విభజన హామీలపై కేంద్రాన్ని నిలదీస్తున్న చంద్రబాబు ఎస్సీ వర్గీకరణపై ఎందుకు నిలదీయడంలేదని ఆయన ప్రశ్నించారు. మాదిగ ఉపకులాలకు ప్రత్యేక కార్పొరేషన్‌ను ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్గ చేశారు. ఈ ధర్నాలో అనుమోలు వంశీకృష్ణ, బూదాల శ్రీను, పల్లె పోగు ప్రసాద్, బందా నాలమల్లేశ్వరరావు, కత్తి డేవిడ్, కాల్వ విజయ్‌కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 'అవినీతిపరులకు పీఎంవో గస్తీకాస్తుందా?'



(అమరావతి సూర్య ప్రత్యేక ప్రతినిధి) : పోలవరం, పీఎంవో వ్యవహారాలపై ఆంధ్ర ప్రదేశ్ శాసనమండలిలో వాడీవేడి చర్చ జరిగింది. ఈ చర్చలో సీఎం చేసిన పలు వ్యాఖ్యలపై బిజెపి ఎమ్మెల్సీ మాధవ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. వునరావాస బాధ్యత కేంద్రా నిదేనన్న అంశాన్ని ప్రతిఒక్కరూ గుర్తించాలని మాధవ్ అన్నారు. పోలవరం విషయంలో కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తోందని చెప్పారు. దీనిపై సీఎం చంద్రబాబు స్పందిస్తూ వునరా వాసంపై జనసేన అధినేత పవన్ ఇష్టానుసారంగా మాట్లాడుతుంటే బిజెపి ఎందుకు తప్పుపట్టలేదని ప్రశ్నించారు. పోలవరంపై కుట్ర జరుగుతోందన్నారు. పీఎంవో చుట్టూ తిరిగే విజయసాయిరెడ్డి తనను బోనులో పెట్టిస్తానంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎంపీలు పీఎంను కలవొచ్చని బాబు ప్రసంగానికి మాధవ్ అడ్డుతగిలే ప్రయత్నం చేయగా అవినీతిపరులకు పీఎంవో గస్తీ కాస్తుం దా? అని చంద్రబాబు మండిపడ్డారు. అవినీతిపరులతో పీఎంవోలో కాపురం పెట్టుకున్నా తమకేం నష్టంలేదన్నారు. అవినీతి కేసుల్లో ఉన్న వ్యక్తి సీబీఐ మాజీ డైరెక్టర్‌ను కలిస్తే కేసులు పెట్టారనే విషయాన్ని సీఎం గుర్తుచేశారు. తాను, తన కుటుంబం ఎలాంటి అవినీతికి పాల్పడలేదని స్పష్టంచేశారు. ప్రత్యేక హోదా, పారిశ్రామిక రాయితీలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్టు చెప్పారు. ఆంధ్ర ప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, పారిశ్రామిక రాయితీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఐదు కోట్ల మంది ఆంధ్రప్రజలే తనకు హైకమాండ్ అని ముఖ్య మంత్రి అన్నారు. ఇచ్చేవాడికి తీసుకునేవాడు లోకువ అన్నట్టుగా కేంద్రం వ్యవహరిస్తోందని మండిపడ్డారు.

# బోళా శంకరుడు - వేల్పూరు వేగుచుక్క

- వినుకొండకు కొండంత అండ
- 'బొల్లా బ్రహ్మనాయుడు'

గుంటూరు (సూర్య జనరల్ బ్యూరో) : అలనాటి పలనాటి బ్రహ్మనాయుడు గురించి వినడమే కానీ... ఈ తరంలో ఆయనను చూసిన వారు లేరు. ఆ లోటు తీర్చేందుకు నేనున్నానంటూ ముందుకొచ్చారు ఈనాటి బొల్లా బ్రహ్మనాయుడు. అటు పౌరుషంలోనూ... ఇటు ప్రజల సమస్యలను తనవిగా భావించి పరిష్కరించడంలోనూ... వేలాది మందికి విద్యవైద్యంఉపాధి కల్పించడంలోనూ...సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడంలోనూ... దాతృత్వంలోనూ... ఎప్పుడూ ముందు పీఠిన నిలుస్తూ బ్రహ్మనాయుడు అన్న పేరుకే సరికొత్త సార్ధకత తెచ్చారు. బోళా శంకరుడిగా బొల్లా బ్రహ్మనాయుడు ప్రజల్లో కీర్తి గడించారు.

వినుకొండ సమీపంలోని వేల్పూరు గ్రామంలో ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన బొల్లా బ్రహ్మనాయుడు చిన్నతనం నుంచే కష్టపడే మనస్తత్వం కలవారు. నీతిగానిజాయితీగాతోటి వారికి ఆదర్శంగా నిలుస్తూ ఉన్నత శిఖరాల దిశగా ఉత్తమ మార్గాలు నిర్దేశించుకుని ఒక్కో మెట్టే పైకెక్కుతూ వచ్చారు. మెండైన నాయకత్వ లక్షణాలతో అందరినీ కలుపుకు పోతూ... అభ్యున్నతి సాధించారు. గ్రామస్తులందరి తల్లో నాలుకలా మెదులుతూ గ్రామాభివృద్ధికి ఇతోధికంగా సహకరిస్తూ... వేల్పూరుకే వేగు చుక్కలా మారారు.

విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో చురుగ్గా వ్యవహరిస్తూ విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యలపై మొట్టమొదటిసారిగా పోరుబాట పట్టారు. నాటి నుంచి తన చుట్టూ ఉన్న సమాజంలో ఎదురయ్యే ప్రతి అంశంపైనా సమరశీల పోరాటాలు చేస్తూ...నాయకత్వ లక్షణాలు మెరుగుపరుచుకున్నారు.

ఇక తదనంతర కాలంలో ఒకవైవు రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తూనే మరో వైవు వ్యాపార రంగంలోనూ ప్రవేశించి తన ధక్షత చాటుకున్నారు. తిరుమల డెయిరీ ద్వారా పాల వ్యాపారంలో క్షీర విప్లవం సృష్టించారు. అంచెలంచెలుగా విస్తరించి అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతిని ఆర్జించారు. నాణ్యతకు నమ్మకానికీ అసలు సిసలు చిరునామాగా మారి పాల వ్యాపారంలోనే తన కంటూ ఒక ప్రత్యేకతను సొంతం చేసుకున్నారు. లాభాపేక్షతో కాకుండా, ధనార్జనకు దూరంగా పాల వ్యాపారాన్ని కొత్త వుంతలు తొక్కించారు. గట్టి పోటీని సైతం ఎదుర్కొని పాల ఉత్పత్తుల్లో తిరుమల డెయిరీని మేటిగా నిలబెట్టారు. తద్వారా 12 వేల మందికి ఉపాధి కల్పించడమే కాక వారి కుటుంబాల సంక్షేమాన్ని సైతం ఆయన కాంక్షించారు.

విద్యయొక్క ప్రాముఖ్యతను బాగా తెలిసిన వ్యక్తిగా తిరుమల ఇంజనీరింగ్ కళాశాలను స్థాపించి విద్యా వ్యాప్తికి తన వంతు సహకారం అందిస్తున్నారు. విద్యారంగ అభివృద్ధికి చేదోడువాదోడుగా నిలుస్తున్నారు. ప్రత్యేకంగా జననీ ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి తద్వారా పేద విద్యార్థులకు ఉచితంగా ఉన్నత విద్యా వసతి కల్పిస్తున్నారు. అర్హులైన వారికి ఉపకార వేతనాలు అందజేస్తూ... అందని ద్రాక్షగా మారిన విద్యను వారికి అందుబాటులోకి తెస్తున్నారు. ఇదే ఫౌండేషన్ ద్వారా పలు ప్రజా ప్రయోజన కార్యక్రమాలు నిర్వహిస్తూ పేదలకు ఖరీదైన వైద్యాన్ని కూడా ఉచితంగా అందజేస్తున్నారు. విద్యవైద్యంతోపాటు నిరుపేద కుటుంబాల్లోని ఆడపిల్లలను తన ఇంటి ఆడపడుచులుగా భావించి వారి వివాహానికి అయ్యే ఖర్చులు ఉదారంగా భరిస్తున్నారు.

ఇక ప్రస్తుతానికి వస్తే... వల్లభ డెయిరీ ద్వారా నాణ్యమైన పాలను, పాల ఉత్పత్తులను ప్రజలకు సరఫరా చేస్తూ...పాలవ్యాపారానికి ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ అంబాసిడర్‌గా మారారు. తన సంస్థ ద్వారా ఇప్పటికే 5వేల మందికి ఉపాధిని కల్పిస్తున్నారు. వినుకొండ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోనూ నిరుద్యోగ యువతకు తన సంస్థ ద్వారా ఉపాధి కల్పించాలన్నది లక్ష్యంగా నిర్దేశించుకుని ముందుకు సాగుతున్నారు.


ఇవన్నీ ఒక ఎత్తయితే సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా వ్యవహరించడాన్ని ఆయన ఒక బాధ్యతగా భావించి, వాటిని వినూత్నంగా నిర్వహిస్తుంటారు. గ్రామాల్లో పారిశుధ్యం క్షీణించి అంటువ్యాధులు ప్రబలిన సమయంలో అక్కడ ఉచిత వైద్య శిభిరాలు నిర్వహించడం, పలు ప్రత్యేక సందర్భాల్లో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి ప్రాణాపాయంలో ఉన్న రోగులకు అండగా నిలబడడం వంటివి చేస్తుంటారు.

అన్నిటికన్నా ప్రధానంగా చెప్పుకోవాల్సిన గొప్ప అంశమేమి టంటే... గ్రామీణ ఉచిత నీటి సరఫరా. వేసవి కాలం వచ్చిందంటే గొంతెండే వినుకొండ గుక్కెడు నీరు ఎవరు అందిస్తారా... అని ఆశగా ఎదురు చూస్తుంటుంది. గ్రీష్మతాపంతో వినుకొండ నియోజకవర్గంలోని గ్రామాలన్నీ తల్లడిల్లుతుంటాయి. ఆ సమయంలో నియోజకవర్గమంతటా చలివేంద్రాలు ఏర్పాటు చేయడంతోపాటు అనేక వ్యయప్రయాసలకు ఓర్చి ట్యాంకర్ల ద్వారా నిరంతరాయంగా నీటిని గ్రామాలకు సరఫరా చేస్తూ ప్రజల దాహార్తిని తీరుస్తున్నారు.



ఇక రాజకీయాల విషయానికి వస్తే...ప్రస్తుతం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న బొల్లా బ్రహ్మనాయుడు రానున్న ఎన్నికల్లో ఆ పార్టీ తరువు నుంచి వినుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా రంగంలో దిగాలని కృతనిశ్చయంతో ఉన్నారు. స్థానిక శాసనసభ్యుడిగా ఎన్నికై తన ఉనికికి, ఉన్నతికి కారణమై వినుకొండ ప్రాంతాన్ని రాష్ట్రంలోనే సమస్యలు లేని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలన్నదే ఆయన తాపత్రయం. ఈ క్రమంలో తాను చేసిన మంచి పనులు, చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారానికై తాను జరిపిన కృషి, విద్యవైద్యంఉపాధి కల్పన తదితర అంశాలన్నీ తన గెలువుకు దోహదం చేస్తాయని ఆయన గట్టి ఆత్మ విశ్వాసంతో ఉన్నారు. నిజమే... వినుకొండ నియోజకవర్గంలో బొల్లా బ్రహ్మనాయుడు గురించి తెలియని వారు లేరు. అభివృద్ధి కాముకుడిగా... అభ్యుదయవాదిగా... సామాజిక బాధ్యత గుర్తెరిగిన వాడిగా... ఆయన అందరికీ చిరపరిచితుడు. అలాంటి వ్యక్తి ప్రజా ప్రతినిధిగా ఎన్నికైతే తమకూ, తమ ప్రాంతానికీ మరింత మేలు జరుగుతుందన్నది అక్కడి మెజారిటీ ప్రజల నిశ్చితాభిప్రాయం. వినుకొండ వాసుల ఆశబొల్లా బ్రహ్మనాయుడి ఆశయం నెరవేరాలని ఆశిద్దాం.

## ఆర్టీసీ యండీగా సురేంద్రబాబు



(అమరావతి సూర్య ప్రత్యేక ప్రతినిధి) : ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్‌గా సీనియర్ పోలీసు అధికారి సురేంద్రబాబు నియమితులయ్యారు. సురేంద్ర బాబు 2001 నుండి 2004 వరకు విజయవాడ పోలీసు కమీషనరుగా పనిచేసారు. ఆయన ఇన్‌స్పెక్టరు జనరల్ ఆఫ్ పోలీసుగా 2007లో పదోన్నతి పొందారు. 2006 మరియు 2007 మధ్య కాలంలో ఆయన హైదరాబాద్ సిటీపోలీసు అడిషనల్ కమీషనర్‌లో కో ఆర్డినేషన్ విభాగంలో సేవలందించారు. ఆయన అంతకు ముందు హైదరాబాదు సిటీ పోలీసు విభాగంలో ట్రాఫిక్ కొరకు అడిషనల్ కమీషనరుగా పనిచేసారు. పట్టణంలోని ట్రాఫిక్ సమస్యపై మంచి అనుభవంతో తన సేవలనందించారు. ఆయన ప్రస్తుతం ఆక్టోపస్ (కౌంటర్ టెర్రరిజం ఫోర్స్) విభాగంలో అడిషనల్ డైరక్టరు జనరల్ ఆఫ్ పోలీసుగా తన సేవలనందిస్తున్నారు. 2008లో మక్కా మస్జిద్ బాంబింగ్ కేసులో ఏపి పోలీసు దళంలో సభ్యులు. ఆయన లిక్కర్ అమ్మకాలలో కరిగిన డ్రైవ్ లో ఛీఫ్ కో ఆర్డినేటరుగా వ్యవహరించారు. ఆయన డైరక్టరు (ఎన్‌ఫోర్స్‌మెంటు) గానూ, ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ డిపార్టుమెంటులోనూ పనిచేసారు. హైదబాదు పోలీసు విభాగం యొక్క అడిషనల్ కమీషనరుగా ఆయన మానవవనరులు, ఆర్థిక, ఇంఫర్మేషన్ టెక్నాలజీ, న్యాయ నిర్వహణలలో సహకారాన్నందించారు.. డెహ్రాడూన్ లోని నేషనల్ పోలీసు అకాడమీ వద్ద ఎస్.పి శిక్షణ పొందారు. మావోయిస్టు వ్యతిరేక శిక్షణను నల్లమల లోని గ్రే హౌండ్స్ అకాడమీలో పూర్తి చేసారు. ఆయన మెకానికల్ ఇంజనీరింగ్ లో బి.టెక్ చేసారు. వరంగల్ లో ఎన్.ఐ.టి నుండి బి.టెక్ డిగ్రీని, ముంబై లోని ఎన్.ఐ.టి.ఐ.ఇ నుండి ఎం.టెక్ డిగ్రీని పొందారు. ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఛార్టెడ్ అకౌంట్స్ ఆఫ్ ఇండియాలో ఫెలోషిప్ చేసారు. క ష్ణా జిల్లా క్రికెట్ అసోసియేషన్‌కు గౌరవ అధ్యక్షునిగా ఉన్నారు. ఆయనకు 2003లో రాజీవ్ సర్వీస్ మెడల్ లభించింది.

## ఏపీలో అల్లర్లకు కుట్ర : శివాజీ



విజయవాడ, సూర్య బ్యూరో : బీహార్, ఒడిశా మనుషూలతో ఏపీలో అల్లర్లకు కుట్ర పన్ను తున్నారని, సోషల్‌మీడియాలో అధికార పార్టీపై దుష్ప్రచారం ఆపరేషన్‌లో భాగమేనని నటుడు శివాజీ వ్యాఖ్యా నించారు. కొన్ని ఒత్తిళ్లతో కొత్త నాయకుడిని కేంద్రమంత్రిగా పంపేలా పథకం రూపొందించారని విమర్శించారు. ఓ జాతీయ పార్టీ నేతను ఏపీకి సీఎం చేయాలని ప్లాన్ చేస్తున్నారని శివాజీ అనుమానం వ్యక్తంచేశారు. ఓ ముఖ్య నాయకుడిపై దాడికి గుంటూరు, హైదరాబాద్‌లో రెక్కీ నిర్వహించారని, ముఖ్య దాడిచేయాలని ప్లాన్‌చేశారని ఆయన చెప్పారు.

## అక్రిడేషన్ రెన్యువల్‌కు వ్యవధి ఇవ్వాలి

అమరావతి, సూర్యబ్యూరో: పాత్రికేయులకు అక్రిడేషన్ రెన్యువల్ దరఖాస్తుకు తక్కువ సమయం (వ్యవధి) ఉన్నందున ఏప్రిల్ నెల వరకు వ్యవధి ఇవ్వాలని సమాచార శాఖ కమిషనర్‌ను ఏపి మీడియా ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ పి.ఢిల్లీ బాబురెడ్డి కోరారు. అక్రిడేషన్ దరఖాస్తులకు సంబంధించిన విధి విధానాలు అమలైయేే విధంగా జారీ చేయాలని కమిషనర్‌ని ఢిల్లీ బాబు రెడ్డి కోరారు.

# వ్యవసాయంలో పెట్టుబడి తగ్గించే విధానం రావాలి

### ఏపీ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు


(అమరావతి సూర్య ప్రత్యేక ప్రతినిధి) : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు వ్యవసాయంలో పెట్టుబడి తగ్గించే విధంగా ప్రభుత్వాలు నూతన విధానాన్ని తీసుకురావాలని ఏపీ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు పిలువునిచ్చారు. సత్తెనపల్లి కాకతీయ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సత్తెనపల్లి నియోజకవర్గ సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ కోడెల మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాలు అభివద్ధి చేసుకోవాలని పిలువునిచ్చారు.

ఈ పథకం ద్వారా గ్రామాల్లో ఎన్ని రకాల పనులు చేసుకోవచ్చు అనేదానిపై అధికారులు, నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ పథకం ద్వారా వర్మీకం పోస్ట్, పంట కుంటలు, చెట్ల పెంపకం, హౌసింగ్, చెరువులు తవ్వకం, పంటకాల తవ్వకాలు ఇలా ఎన్నో చేపట్టవచ్చన్నారు. వీటితో పాటు వ్యవసా యంలో కూడా ఉపాధి హామీ పనులు ఉపయో గించుకొని రైతులకూ పెట్టుబడులు తగ్గించే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొత్త పథకాలు తీసుకురా వాలన్నారు. ( గ్రామాల్లో చెట్ల పెంపకం వంటిపనులు చేయాలన్నారు.


ప్రతి గ్రామంలో విధిగా 500- 1000 చెట్లు పెంచాలని వీటి పెంపకం ద్వారా అందం, ఆరోగ్యం, ఆహ్లాదం, ఉంటుందన్నారు. ఈ సందర్భం గా రాజుపాలెం మండలంలోని దేవరంపాడు చెరువు, నేతి వెం కటేశ్వరస్వామి కల్యాణ మండ పాన్ని మంజూరు చేశారు. ఈ సందర్భంగా సత్తెనపల్లి నియోజక వర్గంలోని మొత్తం 11మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ కోడెల, డ్వామా పీడీ శ్రీనివాస్, సత్తెనపల్లి మున్సిపల్ ఛైర్మన్ రామస్వామి నాలుగు మండలాల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



# పెద్దల సభలో 'కోటీశ్వరులు'



జయా బచ్చన్
రూ. 1,001కోట్లు
(సమాజ్‌వాదీ పార్టీ)



మహేం ద్ర ప్రసాద్.
రూ. 4,078కోట్లు.
(జనతాదళ్- యు)

**రాజ్యసభను మేధావుల సభగా చెపుతారు.ఈ దేశాభివృద్ధికి దోహద పడేలా చట్టాలు చేయడంలో రాజ్యసభ సభ్యుల సూచనలు అవసరమని భావించిన రాజ్యాంగ నిర్మాతలు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పార్లమెంటులో ఉంటే.. దేశానికి సరైన రీతిగా దిశానిర్దేశం చేయగలరని, ప్రభుత్వాల పోకడలను మార్చగలరని భావించారు. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో ఎందరో మహోన్నతులతో నిండిన ఈ సభలో రానూరానూ మేధావుల సంఖ్య తీసికట్టుగా మారింది. రాజకీయ నిరుద్యోగుల ఉపాధి కేంద్రం స్థాయి నుంచి ఎదిగి ఎగువసభ అంటే ధనికులైన వారికి మాత్రమే సభ్యత్వం ఇచ్చే చోటుగా మార్చేసాయి పార్టీలు.**

భారత పార్లమెంటులోని ఎగువసభను రాజ్యసభ అంటారు. రాజ్యసభ అంటే రాష్ట్రాల సభ అని అర్థం. రాజ్యసభ సభ్యులను వివిధ రాష్ట్రాల శాసనసభల సభ్యులు ఎన్నుకుంటారు. ఆర్థిక బిల్లు మినహా మిగతా బిల్లుల విషయంలో లోక్‌సభతో పాటు రాజ్యసభకూ ప్రాధాన్యత ఉంటుంది. శాసన నిర్మాణ ప్రక్రియలో రాజ్యసభకు కీలక పాత్ర ఉందన్నది ఎవరూ కాదనలేని వాస్తవం. అయితే ప్రస్తుత రాజకీయ పరిణామాలను గమనిస్తే, రాజ్యసభ సీట్లు దాదాపుగా కోటీశ్వరులే చేజిక్కిం చుకుంటున్నారనే చెప్పాలి. రాజ్యసభలో పార్టీ అవసరాల నేపథ్యంలో ఎంపికలు చేయటం ఇప్పటి నుంచే కాదు ఎన్నో ఏళ్లుగా ప్రారంభించారు. అత్యంత క్రమశిక్షణ గల పార్టీ అని చెప్పుకునే బీజేపీ కూడా అంతే పార్టీపరమైన అవసరాలే ప్రాధాన్యం ఇస్తూ వస్తోంది. చంద్రబాబు ఎప్పుడూ పోటీదారుగా భావించే కేసీయార్ కూడా ఒక బీసీని, ఒక ఓసీని ఎంపిక చేశాడు ఒకటి విధేయత, మరొకటి రాజకీయ అవసరాలు తన అర్హతగా పరోక్షంగా వెల్లడించారు రాజ్యసభ సభ్యత్వం అనగానే ఇప్పుడు దేశంలో కులాన్ని, డబ్బును మాత్రమే పరగణనలోకి తీసుకుంటారనే అపప్రథ అన్ని పార్టీలలో నెలకొందిప్పుడు. వ్యక్తులు ఎలాంటి వారైనా ఎన్నికలలో తమకు ఆర్థికంగా, హార్థికంగా సహకరించే వారికే అగ్రతాంబూలం ఇస్తున్నరన్న ఆరోపణలు బోలుడున్నాయి. ఈ క్రమంలో త్వరలో జరగనున్న రాజ్యసభ సీట్లకు పోటీ చేస్తున్న అభ్యర్థులలో ఎక్కువ మంది కోటీశ్వరులే కావటంపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది.

**తగ్గుతున్న ప్రామాణికత...**

కీలకమైన పెద్దలసభకు సభ్యుల ఎంపికలో రోజురోజకు ప్రామాణికత తగ్గిపోతుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల జరిగిన ఎన్నికలే ఇందుకు నిదర్శనం. చాలా సమయాల్లో వ్యాపార వేత్తలు, కోటీశ్వరులు, ధనబలం ఉన్నవారే అందలమెక్కుతున్నారు. కేవలం సీటు కోసమే బేరసారాలాడి పార్టీలు మారుతున్నారనే విమర్శలు ఉన్నాయి. నిస్వార్థపరులు, నిజాయితీ, ప్రతిభ ఉన్న మేధావులు రాజ్యసభ ముఖం కూడా చూడటం లేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఇందిరాగాంధీ హయాం నుంచే వ్యాపారవేత్తలకు అవకాశాలు కల్పించడం రివాజుగా మారింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీఆర్ హయాంలో గానీ, అంతకుముందు సీఎంలుగా పనిచేసినవారు గానీ రాజ్యసభ ఎంపికలో కొంత జాగరూకతతో వ్యవహరించేవారన్న పేరుంది. ఇప్పుడలాంటి పరిస్థితి కనిపించడం లేదన్న వాదనలు వినిపిస్తున్నాయి.

**వ్యాపారవేత్తలకే రాజ్యసభ సీటు...**

మన మ్మడి తెలుగు రాష్ట్రంలో ఎన్టీఆర్ హయాంలో రైతుల నుంచి యలమంచిలి శివాజీ, సోలిపేట రామచంద్రారెడ్డి, యార్ల శశిభూషణ్ రావు, ప్రొఫెసర్ లక్ష్మన్న, రుమాండ్ల రామచంద్రయ్య లాంటి వారు సభ్యులుగా ఎంపికయ్యారు.

కానీ చంద్రబాబు హయాం వచ్చే సరికి వ్యాపారవేత్తలే రాజ్యసభ సీట్లను దక్కించుకుంటున్నారనటంలో సందేహం లేదు. సీఎం రమేష్, సుజనాచౌదరి, గరికపాటి రామ్మోహనరావు లాంటి వాళ్లే ఉదాహరణ. వీరు టీడీపీ నేతలే అయినప్పటికీ ప్రాథమికంగా వ్యాపారవేత్తలు కావటం విశేషం. అలాగే ఇటు తెలంగాణలోనూ పలువురు వ్యాపార వేత్తలు పోటీకి సిద్ధమైనా చివరి నిమిషంలో పరిస్థితి మారినట్లు కనిపిస్తోంది.

కష్టపడేవారికి సీట్లు ఇచ్చే కాంగ్రెస్

ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ కొంత నయమనే చెప్పాలి. పార్టీలో కార్యకర్తగా ఆఫీసు వ్యవహారాలు చూసే రాపోలు ఆనందభాస్కర్‌ను నేరుగా రాజ్యసభకు ఎంపిక చేశారు. కానీ సుబ్బరామిరెడ్డి, గిరీష్ సంఘీ లాంటి వ్యాపార వేత్తలకు కూడా కాంగ్రెస్ అవకాశం కల్పించింది. అయినప్పనటికీ పార్టీ కోసం కష్టపడేవారికి మెజారిటీ సీట్లు ఇచ్చే సంస్కృతి కాంగ్రెస్ ఇంకా ఉందనే చెప్పాలి. దేశ వ్యాప్తంగా కూడ కాంగ్రెస అడపా దడపా కార్యకర్తలకు ప్రాతినిధ్యం కలిపించినా, ఆ పార్టీ తరపున అనేక మంది కోటీశ్వరులు పార్లమెంటు సభ్యులుగా ఉన్నారన్నది మాత్రం వాస్తవం.

**రాజ్యసభ సీట్లలో సినీ గ్లామర్...**

జయప్రద, మోహన్ బాబు, చిరంజీవి, దాసరి నారాయణరావు వంటి సినీ తారలు కూడా రాజ్యసభ సీట్లు దక్కించుకున్నారు. వారిలో కొందరు మంత్రులు కూడా అయ్యారు. అయితే రాను రాను రాజ్యసభ సీట్ల ఎంపికలో ధనబలమే ప్రధాన పాత్ర పోషిస్తోందన్న విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా వ్యాపారవేత్తలు రాజ్యసభ సీటు దక్కించుకోవడానికి ఎలాంటి చర్యలకైనా పాల్పడుతున్నారనే ప్రచారం జరుగుతోంది. పార్లమెంట్ సభ్యుడి కంటే రాజ్యసభ సభ్యుడికి ప్రోటోకాల్ విషయంలో ఎక్కువ గౌరవం లభించడం, అలాగే దేశ వ్యాప్తంగా ఎవరినైనా నిలదీసే అధికారం ఉండటం, జీత భత్యాలు, ఆరేళ్ల పదవీకాలం, కేంద్ర విద్యా సంస్థల్లో ప్రత్యేక కోటా ఉండటం, తదితర కారణాలతో వ్యాపారాలు విస్తరించుకునే అవకాశం కూడా ఉండటంతో వ్యాపారులు రాజ్యసభ సీట్లపై కన్నేస్తున్నారు. పార్టీలు కూడా తమ అవసరాలను గుర్తు పెట్టుకుని పిలిచి మరీ సీట్లిచ్చిన సందర్భాలూ ఉన్నాయి.



బీఎం ఫరూఖ్
రూ. 766కోట్లు
(జనతాదళ్-ఎస్)

**అన్ని పార్టీల తీరూ అంతే...**

విజయ్ మాల్యా లాంటి బడా వ్యాపార వేత్తలు పోటీకి సిద్ధమైతే... అధికార, ప్రతి పక్ష పార్టీ అన్న తేడా లేకుండా మద్ధతి వ్వడానికి రాజకీయ పార్టీలు సిద్ధమైతాయి. మొత్తానికి మన రాజకీయ నేతాశ్రీలే.. ధనబలంతో సీట్లు పొంది.. ప్రజాస్వామ్య స్ఫూర్తికి తూట్లు పొడవడం బాధాకరమన్న వాదనలు వెల్లువెత్తుతున్నాయి. త్వరలో జరగబోయే రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల్లో 87శాతం కోటీశ్వరుల నట. మొత్తం అభ్యర్థుల సగటు ఆస్తుల విలువ ఎంతంటే.. అక్షరాలా రూ. 122 కోట్లు. అభ్యర్థులు దాఖలు చేసిన అఫిడవిట్లను పరిశీలిస్తే ఈ విషయం వెల్లడైంది. ఈ ఎన్నికల్లో మొత్తం 63 మంది బరిలో ఉన్నారు. వీరిలో 55 మంది ఆస్తులు రూ.కోటిపైనే ఉన్నాయని అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫామ్స్(ఏడీఆర్) తన నివేదికలో పేర్కొంది. ఇక అత్యధిక ఆస్తులున్న అభ్యర్థి జేడీయూకు చెందిన మహేంద్ర ప్రసాద్. ఆయన మొత్తం ఆస్తుల విలువ రూ. 4,078కోట్లు. రూ. 1,001కోట్లతో సమాజ్‌వాదీ పార్టీ నేత, ప్రముఖ నటి జయా బచ్చన్ రెండో స్థానంలో ఉన్నారు. జనతాదళ్-సెక్యూర్ పార్టీకి చెందిన బీఎం ఫరూఖ్ రూ. 766కోట్లు, కాంగ్రెస్‌కు చెందిన అభిషేక్ మను సింఘ్వీ రూ. 649కోట్లు, తెదేపాకు చెందిన సీఎం రమేశ్ రూ. 258 కోట్ల ఆస్తులు ప్రకటించారు.

**నేరచరితులు కూడా...**

భాజపా నుంచి పోటీ చేస్తున్న వారిలో 26 మంది, కాంగ్రెస్ నుంచి 10 మంది, తృణమూల్ కాంగ్రెస్ నుంచి ముగ్గురు, తెరాస నుంచి ముగ్గురు, జేడీయూ నుంచి ఇద్దరు కోటీశ్వరులు ఉన్నారు. ఇక 63 మంది అభ్యర్థుల్లో 8 మందిపై కిడ్నాప్, హత్యాయత్నం, దొంగతనం లాంటి క్రిమినల్ కేసులున్నట్లు ఏడీఆర్ నివేదిక వెల్లడించింది.



అచ్యుత సమంత, రూ. 4లక్షలు. (బిజు జనతాదళ్)


## ఆదర్శ నేత అచ్యుత సమంత

ఇక అత్యంత తక్కువ ఆస్తులు ఉన్నవారు బిజు జనతాదళ్ అభ్యర్థి అచ్యుత సమంత. ఆయన ప్రకటించిన ఆస్తుల విలువ రూ. 4లక్షలు. అచ్యుత సమంత ప్రముఖ విద్యాసంస్థలు కళింగ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రీయల్ టెక్నాలజీ, కళింగ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్‌కు వ్యవస్థాపకులు. ఈ విద్యాసంస్థలు పేద విద్యార్థులకు ఒకటో తరగతి నుంచి పీజీ వరకు ఉచిత విద్య, వసతులు కల్పిస్తున్నాయి. ఆ తర్వాత భాజపాకు చెందిన సమీర్ ఓరాన్ తనకు రూ. 18లక్షల విలువైన ఆస్తులున్నట్లు వెల్లడించారు.



అభిషేక్ మను సింఘ్వీ
రూ. 649కోట్లు
(కాంగ్రెస్)





సీఎం రమేశ్
రూ. 258 కోట్లు
(తెలుగుదేశం)

# సూర్య సినిమా

## ఎం.ఎల్.ఏ నిజంగా ఒక ఎం.ఎల్.సి

'మంచి లక్షణాలున్న అబ్బాయి'ని మంచి లక్షణాలున్న సినిమాగా అభివర్ణించిన చిత్ర కథానాయకి క్రేజీ కాజల్ అగర్వాల్!



కాజల్‌కి గల క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇక కాజల్ కెరీర్ గ్యారేజ్‌కి వెళ్లిపోయినట్లే అని జనాలు ఫిక్సయిపోతున్న తరుణంలో 'జనతా గ్యారేజ్'లో 'నేను పక్కా లోకల్' అంటూ స్పెషల్ సాంగ్ చేసి అందరికీ నరాలు జివ్వుమనిపించి.. నేలక్కొట్టిన బంతిలా సర్రుమంటూ పైకెగిరింది. ఆ తర్వాత 'ఖైదీ నెంబర్ 150, నేనే రాజు నేనే మంత్రి' చిత్రాలతో ఘన విజయాలందుకున్న కాజల్ తాజాగా నటించిన 'ఎం.ఎల్.ఎ' నేడు ప్రేక్షకుల ముందుకు వస్తోంది. టి.జి.విశ్వప్రసాద్ సమర్పణలో బ్లూ ప్లానెట్ ఎంటర్‌టైన్‌మెంట్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్స్‌పై ఉపేంద్ర మాధవ్ దర్శకత్వంలో కిరణ్‌రెడ్డి- భరత్‌చౌదరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ నేపథ్యంలో క్రేజీ కాజల్ మీడియాతో ప్రత్యేకంగా ముచ్చటించింది. ఆ విశేషాలు ఆమె మాటల్లోనే..!!

'కళ్యాణ్‌తో 12 ఏళ్ల తర్వాత మళ్లీ నటించడం చాలా హ్యాపీ అనిపించింది. నిజానికి 'లక్ష్మీ కళ్యాణం' తర్వాత మేము పెద్దగా కలిసిందే లేదు. పబ్లిక్ ఫంక్షన్స్‌లో, లేదా పార్టీల్లో మాత్రమే ఒకటిరెండుసార్లు కలుసుకొన్నాం. అయితే.. ఆల్రెడీ ఒక సినిమా చేసి ఉన్నందున మా ఇద్దరికీ కంఫర్ట్ లెవెల్ బాగా కుదిరింది. తను స్వతహా చాలా మంచి వ్యక్తి.

ఇక ఇందులో నా క్యారెక్టర్ విషయానికొస్తే.. ఇందులో నా క్యారెక్టర్‌కి కూడా చాలా ఇంపార్టెన్స్ ఉంటుంది. ప్రతి ఫ్రేములోనూ వినోదం పంచే ఈ చిత్రంలో అంతర్లీనంగా మెసేజ్ కూడా ఉంటుంది. డైరెక్టర్ ఉపేంద్ర మాధవ్ కొత్తవాడైనా చాలా బాగా హ్యాండిల్ చేశాడు. ఇక ప్రొడ్యూసర్స్ గురించి మీరు ఇప్పటికే వినే ఉంటారు. బెస్ట్ ప్రొడ్యూసర్స్.

తెలుగులో బెల్లంకొండ శ్రీనివాస్‌తో ఒక సినిమా చేస్తున్నాను. తమిళంలో చేస్తున్న 'పారిస్.. పారిస్' (క్వీన్ రీమేక్) షూటింగ్ దాదాపు పూర్తయ్యింది. ఇప్పటికే 50 సినిమాలు చేసేశాను. ఈ ఫీల్డ్‌లో ఇన్ని సంవత్సరాలుంటానని కానీ, ఇన్ని సినిమాలు చేస్తానని కానీ కలలో కూడా అనుకోలేదు. అందుకే ఇకపై చేసే సినిమాల ఎంపికలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలనుకుంటున్నాను"!!

## పందెంకోడిలాంటి చిట్టిబాబుతో పెట్టుకుంటే ?



ఇంకో వారం రోజులు. సుదీర్ఘ నిరీక్షణకు తెరపడిపోనుంది. చిట్టిబాబు పంచే వినోదానికి తెర లేవనుంది. మెగాభిమానులంతా ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న 'రంగస్థలం' ఈనెల 30న ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రి రిలీజ్ ఫంక్షన్ జరిగాక.. ఈ చిత్రానికి అప్పటికే ఉన్న క్రేజ్ పదింతలవ్వడం తెలిసిందే. దేవిశ్రీప్రసాద్ సంగీత సారధ్యంలో రూపొందిన పాటలు సూపర్ హిట్ అవ్వడంతో అభిమానులంతా ఈ సినిమా కోసం ఎప్పుడెప్పుడా అని ఎంతో ఆత్రంగా ఎదురు చూస్తున్నారు. రామ్ చరణ్ సరసన సమంతా నటిస్తున్న ఈ చిత్రంలో పూజా హెగ్డే ఐటం సాంగ్ చేయగా, అనసూయ రంగమ్మత్తగా నటిస్తోంది. సుకుమార్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్స్‌పై నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్, సి.వి.మోహన్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించారు.'రంగస్థలం'లో రామ్‌చరణ్ చేసిన క్యారక్టెర్ చూశాక ఒక తండ్రిగా గర్వ పడుతూనే, ఒక నటుగా ఈర్ష్య పడుతున్నాను' అని చిరంజీవి వ్యాఖ్యానించాక అంచనాలు ఆకాశానికి అంటడంలో ఆశ్చర్యమేముంది? పైగా సాక్షాత్తూ మెగాస్టార్ చిరంజీవి తన తదుపరి చిత్రాన్ని సుకుమార్‌తో చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారని వార్తలు వస్తుండడం అగ్నికి ఆజ్యం తోడైనట్లుగా.. 'రంగస్థలం' క్రేజ్‌ని ఎక్కడితో తీసుకువెళ్లిపోతోంది!!

## హీరోగా శ్రీవిష్ణు హ్యాట్రిక్ కొట్టడం ఖాయం



శ్రీవిష్ణు హీరోగా నటించిన 'నీది నాది ఒకే కథ' ఈరోజు విడుదలవుతోంది. వేణు ఊడుగుల దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో శ్రీ విష్ణు సరసన 'బిచ్చగాడు' ఫేమ్ సాట్నా టైటస్ జతగా కనిపించనున్నారు. ప్రశాంతి, కృష్ణ విజయ్ మరియు అట్లూరి నారాయణరావు అరాన్ మీడియా వర్క్స్ మరియు శ్రీ వైష్ణవి క్రియేషన్స్ బ్యానర్స్‌పై సంయుక్తంగా నిర్మించారు. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఫంక్షన్ బుధవారం హైదరాబాద్‌లో జరిగింది. ఇందులో రాజ్ కందుకూరి, జి.నాగేశ్వరరెడ్డి, ఈ చిత్రంలో ఓ ముఖ్యపాత్ర పోషించిన ప్రముఖ దర్శకుడు దేవీప్రసాద్, సంగీత దర్శకుడు సురేశ్ బొబ్బిలి, చిత్ర కథానాయకుడు శ్రీవిష్ణు, ఈ చిత్రాన్ని సమర్పకులు నారా రోహిత్, ప్రముఖ హీరో శర్వానంద్ తదితరులు పాల్గొని 'అప్పట్లో ఒకడుండేవాడు, మెంటల్ మదిలో' చిత్రాల తర్వాత వస్తున్న 'నీదీ నాది ఒకే కథ'తో శ్రీవిష్ణు హ్యాట్రిక్ కొట్టడం ఖాయమన్నారు!!

## హీరోగా రంగప్రవేశం చేస్తూనే ప్రశ్నిస్తానంటున్న సత్యారెడ్డి తనయుడు మనీష్‌బాబు



జనం ఎంటర్టైన్మెంట్ పతాకంపై ప్రముఖనిర్మాత సత్యారెడ్డి నిర్మిస్తున్న చిత్రం 'ప్రశ్నిస్తా'. తన తనయుడు మనీష్‌బాబుని హీరోగా పరిచయం చేస్తూ రాజా వన్నెం రెడ్డి దర్శకత్వంలో భారీ హంగులతో ఈ చిత్రాన్ని నిర్చించేందుకు సత్యారెడ్డి సన్నాహాలు చేస్తున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్‌లో పలువురు సినీ, రాజకీయ ప్రముఖుల సమక్షంలో ఈ మూవీని లాంఛనంగా ప్రారంభించారు. మనీష్‌బాబుకి జోడిగా హీరోయిన్ అక్షిత నటిస్తోంది.

నిర్మాత సత్యారెడ్డి మాట్లాడుతూ.. 'క్షేమంగా వెళ్లి లాభంగా రండి' వంటి విజయవంతమైన చిత్రాలను తెరకెక్కించిన ప్రముఖ దర్శకుడు రాజా వన్నెంరెడ్డి మనీష్‌లోని టాలెంట్ చూసి పరిచయం చేస్తానని... గత రెండేళ్లుగా మనీష్‌కి నటనలో శిక్షణ ఇప్పించి మరీ హీరోగా పరిచయం చేస్తున్నాడు' అన్నారు

దర్శకుడు రాజా వన్నెంరెడ్డి మాట్లాడుతూ.. 'అందరూ సక్సెస్ వెంట పరిగెడుతున్న ఈ రోజుల్లో నిర్మాత సత్యారెడ్డి నన్ను నమ్మి తన కొడుకు మనీష్ బాబుని నాకు అప్పగించారు. నా మొదటి సినిమాని డైరెక్ట్ చేస్తున్నాను అన్నట్టుగా ఈ సినిమాకి దర్శకత్వం వహిస్తున్నాను' అన్నారు.

హీరో మనీష్ బాబు మాట్లాడుతూ: 'నేను హీరో అవ్వాలన్న నా కోరికను రాజా వన్నెంరెడ్డిగారు గుర్తించి నన్ను సినిమా ఇండస్ట్రీకి పరిచయం చేస్తున్నందుకు ఎప్పుడూ ఆయనకు రుణపడి ఉంటాను' అన్నారు!!

## ఆనందానుభూతినిచ్చే చిత్రం

### సుఖీభవ మూవీస్ అధినేత గురురాజ్



నటుడిగా, నిర్మాతగానే కాకుండా జంట నగరాల్లో పేరొందిన స్థిరాస్తి వ్యాపారి గురురాజ్. నటుడు కావాలని పరిశ్రమకొచ్చి.. ఎన్నో కష్టనష్టాలకోర్చి, పట్టుదలతో పరిశ్రమించి నేడు వందలాదిమందికి ప్రత్యక్షంగా, వేలాదిమందికి పరోక్షంగా ఉపాధి కల్పిస్తున్న గురురాజ్ తాజాగా నిర్మించిన చిత్రం 'ఆనందం'. 'హ్యాపీడేస్' అన్నది ట్యాగ్ లైన్.

మలయాళంలో ఘన విజయం సాధించిన చిత్రానికిది తెలుగు అనువాదం. ఈ చిత్రం ట్రయిలర్‌ని యుట్యూబ్‌లో విడుదలైన వారం రోజుల్లోనే 10 లక్షల మందికి పైగా చూశారంటే.. దాన్నిబట్టి ఈ చిత్రానికి ఏర్పడిన క్రేజ్‌ని అర్థం చేసుకోవచ్చు. ఈ చిత్రం నేడు ప్రేక్షకుల ముందుకు వస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని బహుముఖ ప్రజ్ఞాశాలి, సుఖీభవ మూవీస్ అధినేత గురురాజ్ మీడియాతో ప్రత్యేకంగా ముచ్చటించారు.

"మలయాళంలో సంచలన విజయం సాధించిన ఈ చిత్రాన్ని తెలుగులో రీమేక్ చేయాలని చాలా పెద్ద నిర్మాతలు పోటీ పడ్డారు. మేము కూడా ఒక దశలో రీమేక్ చేయాలని అనుకున్నాం. కానీ, ఆ మ్యాజిక్‌ని రిక్రియేట్ చేయడం కష్టమనిపించింది. అందుకే డబ్బింగ్ చేశాం, 'నా పేరు సూర్య' వంటి భారీ బడ్జెట్ చిత్రాలు డిస్ట్రిబ్యూట్ చేసే వి.బి.ఎమ్.రెడ్డి ఈ చిత్రాన్ని ఆంధ్రా అంతా విడుదల చేస్తున్నారంటే.. దాన్నిబట్టి ఈ చిత్రం క్రేజ్‌ని అర్థం చేసుకోవచ్చు.

దర్శకత్వం ప్రతిభ, ఆర్టిస్టుల పెర్ఫార్మెన్స్‌తోపాటు.. ఛాయాగ్రహణం, సంగీతం 'ఆనందం' చిత్రానికి ఆయువుపట్టుగా నిలుస్తాయి. ఎప్పుడు మొదలయ్యింది.. ఎప్పుడు అయిపోయిందనించేలా ఆద్యంతం హాయిగా సాగిపోతుంది. అరే అప్పుడే అయిపోయిందా? అనిపిస్తుంది. ఈ సమ్మర్‌కి సరైన సినిమా ఇది. రాజశేఖర్‌రెడ్డి మాటలు, వనమాలి పాటలు కూడా అద్భుతంగా ఉంటాయి. మా సుఖీభవ మూవీస్ బ్యానర్ ప్రతిష్టను పెంచే చితం 'ఆనందం'. టీనేజ్ లైఫ్‌ని, కాలేజ్ లైఫ్‌ని గుర్తుకు తెచ్చే చిత్రమిది.

మా సుఖీభవ మూవీస్ త్వరలోనే ఓ స్రయిట్ సినిమా ప్లాన్ చేస్తోంది. 'ఆనందం' సక్సెస్ మీట్‌లో ఆ వివరాలు తెలియజేస్తాం" !!



## హత్య కేసులో లాలూ కుమారుడికి ఊరట

- జర్నలిస్ట్ రాజ్‌దేవ్ రంజన్ కేసులో లాలూ కుమారుడు తేజ్‌పై తదుపరి విచారణ అవసరం లేదన్న సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ : సివాన్ జిల్లాకు చెందిన జర్నలిస్ట్ రాజ్‌దేవ్ రంజన్ హత్య కేసులో రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ) అధ్యక్షుడు, బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ తనయుడు తేజ్ ప్రతాప్ యాదవ్‌కు భారీ ఉపశమనం లభించింది. ఈ కేసులో ఆయనపై తదుపరి విచారణ అవసరం లేదని సుప్రీం కోర్టు పేర్కొంది. ఈ హత్యతో తేజ్ ప్రతాప్‌కు సంబంధం ఉందని నిరూపించేందుకు ఎలాంటి ఆధారాలూ లేవని సీబీఐ చెప్పడంతో కోర్టు ఈ మేరకు తీర్పు ఇవ్వడం గమనార్హం. ఇదే కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇద్దరు నిందితులు మహ్మద్ కైఫ్, జావేద్‌లపై మాత్రం విచారణ కొనసాగుతోందని ప్రధాన న్యాయమూర్తి దీపక్ మిశ్రా, జస్టిస్ ఏఎం ఖాన్‌విల్కర్, జస్టిస్ డీవై చంద్రచూడ్‌లతో కూడిన ధర్మాసనానికి దర్యాప్తు సంస్థ తెలిపింది. నిందితులు ఇద్దరూ ప్రస్తుతం జుడీషియల్ కస్టడీలో ఉన్నారు. తన భర్త హత్య కేసులో తేజ్ ప్రతాప్ పాత్రపై విచారణ చేపట్టాలని కోరుతూ జర్నలిస్ట్ భార్య ఆషా రంజన్ దాఖలు చేసిన పిటిషన్‌కు సీబీఐ ఈ మేరకు కోర్టుకు స్పష్టం చేయడం గమనార్హం. సీబీఐ వాదనతో ఏకీభవించిన సుప్రీం కోర్టు తేజ్ ప్రతాప్‌కు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌ను కొట్టివేస్తూ ఏవైనా ఆధారాలు ఉన్నాయని తెలిస్తే పాట్నా హైకోర్టును ఆశ్రయించవచ్చని పిటిషన్‌దారుకు కోర్టు సూచించింది. కాగా, 2016 మే 13న ఆఫీసు నుంచి తిరిగి వస్తుండగా రాజ్‌దేవ్ రంజన్‌ను సివాన్ జిల్లాలో కాల్చి చంపిన సంగతి తెలిసిందే.

# వారి మరణం వెనుక రహస్యమిదే!

- మూడేళ్ల క్రితమే ఆ 39 మందిని చంపేసిన ఉగ్రవాదులు
- విషయాన్ని అప్పుడే చెప్పిన హర్జిత్
- బతికే ఉన్నారంటూ అవాస్తవాలు చెప్పిన కేంద్రం
- ఇప్పుడు పార్లమెంట్‌లో మరణాలను ధ్రువీకరించిన సుష్మా
- తమ గతి ఏమిటంటున్న బాధిత కుటుంబాలు



న్యూఢిల్లీ : మూడు సంవత్సరాల క్రితం ఇరాక్‌లోని మోసుల్‌లో ఇండియా నుంచి పొట్ట చేత పట్టుకుని వెళ్లిన 39 మందిని అక్కడి ఐఎస్ఐఎస్ ఉగ్రవాదులు కిడ్నాప్ చేసి చంపేశారు. వారి అవశేషాలను తెప్పిస్తున్నాం. రెండు రోజుల క్రితం విదేశాంగ శాఖ మంత్రి సుష్మా స్వరాజ్ పార్లమెంట్‌లో చేసిన ప్రకటన ఇది. వారంతా పంజాబ్, బిహార్, హిమాచల్ ప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు చెందినవారు. వాస్తవానికి వారంతా ఎప్పుడో మరణించారని, మొత్తం 40 మందిని ఉగ్రవాదులు కిడ్నాప్ చేయగా, తాను పారిపోయి వచ్చానని హర్జిత్ అనే వ్యక్తి అప్పట్లోనే చెప్పగా, కేంద్ర ప్రభుత్వం మాత్రం దానిని కొట్టిపారేసింది. అందరూ బతికే ఉన్నారని, వారిని విడుదల చేయించే ప్రయత్నం చేస్తున్నామని మూడు సంవత్సరాల పాటు చెబుతూ వచ్చిన కేంద్రం, ఇప్పుడు వారిని ఉగ్రవాదులు కాల్చి చంపారని చెబితే ఆ కుటుంబాల పరిస్థితి ఏమిటి? ఇప్పుడు మరోసారి మీడియా ముందుకు వచ్చి, తాను ఆనాడే వారు మరణించారన్న సంగతిని చెప్పానని అన్నందుకు హర్జిత్‌ను పోలీసులు తీసుకువెళ్లి జైలులో పెట్టారు. ఇక తామెలా ఉగ్రవాదులకు చిక్కిందీ హర్జిత్ తెలుపుతూ, ఓ భవన నిర్మాణ పనిలో నిమగ్నమై ఉండగా ఉగ్రవాదులు అపహరించారని, ఆపై తమలో ఉన్న బంగ్లాదేశ్ పౌరులను మాత్రం విడిచిపెట్టారని చెప్పుకొచ్చాడు. ఆ మరుసటి రోజే, ఓ కొండపైకి తీసుకువెళ్లి బందీలందరినీ వరసగా నిలబెట్టి కాల్చేశారని, తనకు కాలిలో తూటా దూసుకుపోగా చనిపోయినట్టు నటించానని, ఉగ్రవాదులు వెళ్లిపోయిన తరువాత అతి కష్టం మీద భారత దౌత్య కార్యాలయాన్ని సంప్రదించానని వెల్లడించాడు. ఇక హర్జిత్ చెప్పిన విషయాన్ని ఇరాక్ నుంచి తమ దేశం చేరిన బంగ్లాదేశ్ పౌరులు కూడా ధ్రువీకరించారు. బందీలుగా చిక్కిన భారతీయులంతా చనిపోయారని కుర్దుల ఇంటలిజెన్స్ నుంచి సమాచారం అందినట్టు ఓ ఆంగ్ల పత్రిక కూడా ప్రకటించింది. ఇలా వారి మరణంపై ఎన్ని మార్లు కథనాలు వస్తున్నా భారత సర్కార్ మాత్రం ప్రతిసారి ఖండిస్తూనే వచ్చింది. ఆఖరికి మోసుల్ నగరం నుంచి ఉగ్రవాదులను వెళ్లగొట్టిన ఏడు నెలల తరువాత బందీలు చనిపోయారని ప్రకటించడం వెనుక అసలు ఉద్దేశమేమిటన్నది ప్రభుత్వ వర్గాలే వెల్లడించాలి. ఉగ్రవాదుల చెరలో చిక్కుకుని అదృష్టవశాత్తూ బయటపడ్డ వ్యక్తి నోటిని ఇప్పుడు మూయించే ప్రయత్నం జరుగుతోంది.

ఇన్ని సంవత్సరాలుగా బాధిత కుటుంబాలకు ఆశలు కల్పిస్తూ వచ్చిన కేంద్రం ఇప్పుడు వారంతా మరణించినట్టు ప్రకటించడం వెనుక కారణాలు ఏమిటని ప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్నాయి.

## నడి రోడ్డుపై అశ్లీల దృశ్యాలు అవాక్కైన ప్రజలు



మనీలా : రద్దీ రోడ్డుపై అశ్లీల దృశ్యాలు ప్రత్యక్షం కావడంతో ఆ రహదారి మీదుగా వెళుతెన్న వారు తీవ్ర ఇబ్బందికి లోనైన ఘటన ఫిలిప్పీన్స్‌లో చోటు చేసుకుంది. ఫిలిప్పీన్స్ ఆర్థిక రాజధాని మకాటి ప్రధాన రహదారి మధ్యలో వాహన చోదకులు, పాదచారులతో రద్దీగా ఉన్న ప్రాంతంలోని భారీ ఎలక్ట్రానిక్ బిల్ బోర్డ్ (ప్రకటనల బోర్డు)పై ప్రకటన స్థానంలో అశ్లీల దృశ్యాలు సుమారు 30 సెకన్ల పాటు ప్రత్యక్షమయ్యాయి. వాటిని చూసిన స్థానికులు నివ్వెరపోయారు. కొందరు యువకులు వాటిని సెల్ ఫోన్లలో బంధించి సోషల్ మీడియాలో పెట్టారు. దీంతో అవి వైరల్‌గా మారాయి. ఈ ప్రసారాల కారణంగా ఆ మార్గంలో తీవ్ర రద్దీ ఏర్పడింది. దీనిపై ఫిర్యాదులు అందడంతో మకాటి మేయర్ అబిగేల్ బినయ్ దీనిని నిర్వహిస్తున్న గ్లోబల్ ట్రానిక్స్ సంస్థపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఆ బిల్ బోర్డ్‌ను మూసివేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. దీనికి కారణాలపై దర్యాప్తునకు ఆదేశించారు.

## పాకిస్తాన్ చేతికి అపూర్వ ఆయుధం



బీజింగ్ : అపూర్వ ఆయుధం పాకిస్తాన్ చేతికి అందింది. అత్యాధునిక సాంకేతికతతో అభివృద్ధి చేసిన మిస్సైల్ ట్రాకింగ్ సిస్టమ్‌ను చైనా పాకిస్తాన్‌కు అమ్మినట్లు రిపోర్టులు వస్తున్నాయి. ఇందుకు సంబందించి 'దక్షిణ చైనా మార్నింగ్ పోస్ట్' ఓ కథనాన్ని ప్రచురించింది. అయితే, మిస్సైల్ ట్రాకింగ్ సిస్టమ్ కోసం పాకిస్తాన్ చైనాకు ఎంత చెల్లించిందన్న దానిపై స్పష్టత లేదు. పాకిస్తాన్ క్షిపణి అభివృద్ధికి చైనా అత్యాధునిక సాంకేతికతను ఇవ్వనున్నట్లు చైనా పత్రిక తన కథనంలో రాసుకొచ్చింది. ఎంచుకున్న లక్ష్యాన్ని కచ్చితంగా తునాతునకలు చేసే సాంకేతికతను బ్రహ్మోస్ క్షిపణి అందుకుందని భారత రక్షణ శాఖ చేసిన ప్రకటన అనంతరం పాక్, చైనా మధ్య ఈ డీల్ కుదరడం గమనార్హం. బ్రహ్మోస్ ప్రపంచంలో అత్యంత వేగవంతమైన క్రూజ్ మిస్సైల్. దీన్ని రష్యా, భారత్ ఉమ్మడిగా అభివృద్ధి చేశాయి. భూమి, వాయు, జల మార్గాల్లో ఎక్కడి నుంచైనా అతి సులువుగా బ్రహ్మోస్‌ను ప్రయోగించవచ్చు. కాగా, పాకిస్తాన్‌కు ఇచ్చిన సాంకేతికత అసాధారణమైనది చైనా అకాడమీ ఆఫ్ సైన్సెస్ (సీఏఎస్) పేర్కొంది. కాగా, అత్యాధునిక ఆయుధాలను చైనా నుంచి పొందడం పాకిస్తాన్‌కు కొత్తేమీ కాదు. గతంలో యుద్ధ నౌకలు, యుద్ధ విమానాలు, షార్ట్ రేంజ్ మిస్సైల్స్‌ను చైనా నుంచి పాకిస్తాన్ అందుకుంది.

## అన్న ముఖ్యమంత్రి టీ అమ్ముకుని బతుకుతున్న చెల్లెలు!



డెహ్రాడూన్ : ఓ వ్యక్తి మంచి పొజిషన్‌లో ఉంటే, ఎక్కడో వేలు విడిచిన చుట్టరికాలను కూడా గుర్తు చేసుకుంటూ దర్పాన్ని చూపే జనం ఉన్న ఈ రోజుల్లో ఓ ముఖ్యమంత్రి చెల్లెలు సాధారణ మహిళగా టీ అమ్ముతూ బతుకుతోందన్న సంగతి తెలుసా? ఇండియాలోని అతిపెద్ద రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న యోగి ఆదిత్యనాథ్ చెల్లెలు శశి పాయల్ అలా టీ అమ్ముకుని జీవిస్తోంది. ఎన్నో సంవత్సరాల పాటు ఆదిత్యనాథ్ ఎంపీగా, ఏడాది నుంచి ఉత్తర ప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా పని చేస్తున్నప్పటికీ, శశి పాయల్ మాత్రం గత 23 సంవత్సరాలుగా టీ దుకాణాన్నే నిర్వహిస్తున్నారు. ఉత్తరాఖండ్‌లోని కోఠార్ గ్రామంలో ఉన్న శశి పాయల్ కుటుంబం అత్యంత సాధారణ జీవితం గడుపుతోంది. ఆమె భర్త అదే ప్రాంతంలో చిన్న పూజా సామాగ్రి దుకాణం నడుపుతూ కుటుంబ పోషణకు తన వంతు పాత్రను పోషిస్తున్నారు. ఇక ఈ కుటుంబాన్ని గురించి తెలుసుకున్న ప్రతి ఒక్కరూ వారి నిరాడంబరతను చూసి ఆశ్చర్యానికి గురవుతున్నారు.

## 2050 కల్లా మరో కేప్ టౌన్ కానున్న బెంగళూరు

- గత 30 ఏళ్లలో బెంగళూరులో 0.45 మిలియన్లకు పెరిగిన నీటి బోర్లు
- బీజింగ్, కాబూల్, కరాచీలకు కూడా బెంగళూరు తరహా నీటి కష్టాలు
- ప్రపంచంలోని కనీసం 200 నగరాల్లోని నీటి పరిస్థితిపై సీఎస్ఈ విశ్లేషణ



న్యూఢిల్లీ : ఆఫ్రికా ఖండంలోని అత్యంత సంపన్నమైన నగరాల్లో కేప్ టౌన్ ఒకటి. కానీ అది నేడు తీవ్రమైన నీటి కొరతను ఎదుర్కొంటోంది. ఏకంగా ఈ ఏడాది జూన్– జూలై నాటి కల్లా అక్కడ నీటి లభ్యత దాదాపు మృగ్యం కానుంది. ఈ పరిస్థితినే 'డే జీరో'గా పేర్కొంటారు. ఆ నగరమే కాదు మన దేశంలో 'సిలికాన్ సిటీ'గా పేరు గాంచిన 'ఐటీ' నగరం బెంగళూరు కూడా 2050 కల్లా నీటి బొట్టుకు కటకటలాడనుందని 'సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ (సీఎస్ఈ)' తాజాగా విశ్లేషించింది. ప్రపంచంలోని కనీసం 200 నగరాల్లో నీటి పరిస్థితిని ఈ సంస్థ విశ్లేషించింది. ఈ వివరాలను సీఎస్ఈ తన 'డౌన్ టు ఎర్త్' సంచికలో ప్రచురించింది. గురువారం అంతర్జాతీయ జల దినోత్సవం సందర్భంగా ఈ వివరాలను సీఎస్ఈ బుధవారం వెల్లడించడం గమనార్హం. బెంగళూరు నగరానికి సంబంధించినంత వరకు, నగరంలో నీటి బోర్ల సంఖ్య గత 30 ఏళ్లలో 5 వేల నుంచి 0.45 మిలియన్లకు పెరిగింది. పట్టణీకరణ ప్రణాళిక సరిగా లేనందున భూగర్భ జలాల స్థాయిల్లో పెరుగుదల అంతంత మాత్రంగానే ఉంటోంది. ముఖ్యంగా నగరంలో వ్యర్థ పదార్థాలను భారీ మొత్తాల్లో జలాశయాల్లో విసర్జిస్తున్నారు. నీటి కొరతకు ఈ పరిణామం కూడా ప్రధాన కారణమని సీఎస్ఈ డైరెక్టర్ జనరల్ సునీతా నారాయణ్ అంటున్నారు. ప్రపంచంలో నీటి ఎద్దడిని ఎదుర్కోనున్న టాప్ 10 నగరాల జాబితాలో బెంగళూరు తరువాత బీజింగ్ (చైనా), మెక్సికో సిటీ, సానా (యెమెన్), నైరోబీ (కెన్యా), ఇస్తాంబుల్ (టర్కీ), సావో పౌలో (బ్రెజిల్), కరాచీ (పాకిస్తాన్), బ్యూనోస్ ఎయిర్స్ (అర్జెంటీనా), కాబూల్ (ఆఫ్ఘనిస్తాన్) ఉన్నాయి. కాగా, ప్రపంచంలోని 36 శాతం నగరాలు 2050 నాటి కల్లా తీవ్రమైన నీటి కొరతను ఎదుర్కోనున్నాయని, పట్టణ ప్రాంత నీటి అవసరాలు ప్రస్తుత స్థాయి నుంచి 2050 నాటికి 80 శాతం మేర పెరగనున్నాయని సీఎస్ఈ నివేదిక అంచనా వేయడం ఆందోళనకరమైన అంశం.

## భారతీయ సైన్యంలోనూ ఇక పోర్టర్లు నెలసరి వేతనం రూ. 18,000



న్యూఢిల్లీ : పోర్టర్లు అంటే... ఎర్ర చొక్కా వేసుకుని రైల్వేలో లగేజీ, ఇతర సేవలను అందించే వారే కళ్లలో మెదులుతారు. ఇకపై భారతీయ ఆర్మీలోనూ ఈ తరహా పోర్టర్లు దర్శనమివ్వనున్నారు. పాకిస్తాన్, చైనా సరిహద్దుల వరకు రవాణా, సరకుల చేరవేత సంబంధిత సేవల కోసం సివిల్ పోర్టర్లను నియమించుకునేందుకు ఉద్దేశించిన మెరుగైన విధానానికి రక్షణ శాఖ ఆమోదం తెలిపింది. వారికి రూ. 18,000 నెలసరి వేతనంగా చెల్లిస్తారు. అలాగే, వారు పని చేస్తున్న ప్రాంతం, ప్రాణానికి ఉన్న ప్రమాదం ఇతర అంశాల ఆధారంగా అదనపుభత్యాలు కూడా ఇస్తారు. వైద్య వసతి, రేషన్ సదుపాయం కల్పిస్తారు. వాస్తవానికి సైన్యంలో పోర్టర్ల సేవలను ఇప్పుడు కూడా వినియోగించు కుంటున్నారు. కానీ, వారిని దినసరి కూలీలుగా తీసుకుంటున్నారు. వారికంటూ ఓ వ్యవస్థ, విధానం లేదు. దీంతో ఆ దిశగా ముందడుగు పడింది.

## అత్యాచారం చేయబోయిన అమెరికన్ వ్యాపారవేత్త



- ఆరో అంతస్తు నుంచి దూకేసిన రష్యా మోడల్
- కాంట్రాక్టు నిమిత్తం దుబాయికి వచ్చిన మోడల్ ఎకతేరినా
- స్టార్ హొటల్ గదిలో అత్యాచార యత్నం
- నిందితుడు పారిపోతుండగా ఎయిర్‌పోర్ట్‌లో అరెస్ట్
- నేరం రుజువైతే 15 సంవత్సరాల జైలు శిక్ష

దుబాయి : తనపై జరుగుతున్న అత్యాచార యత్నం నుంచి తప్పించుకునేందుకు ఓ యువ మోడల్ ఆరో అంతస్తు నుంచి దూకేసి తీవ్ర గాయాలపాలైన ఘటన దుబాయిలో జరిగింది. పోలీసులు వెల్లడించిన మరిన్ని వివరాల ప్రకారం, ఓ కాంట్రాక్టు పని నిమిత్తం దుబాయి వచ్చిన రష్యాకు చెందిన మోడల్ ఎకతేరినా స్టేట్సీయుక్ ఇక్కడి ఓ స్టార్ హోటల్‌లో బస చేసింది. అదే హోటల్‌లో దిగిన అమెరికాకు చెందిన ఓ వ్యాపారవేత్త ఆమెపై కన్నేశాడు. ఆమె గదికి వెళ్లి అత్యాచారం చేయబోగా, తప్పించుకునేందుకు ఆమె ఆరో అంతస్తు నుంచి కిందకు దూకగా, వెన్నెముక విరిగింది. ఎకతేరినాను గమనించిన అక్కడి సిబ్బంది ఆమెను వెంటనే ఆసుపత్రికి తరలించారు. కేసు తనకు చుట్టుకుంటుందన్న భయంతో సదరు వ్యాపారి పారిపోయేందుకు ప్రయత్నించగా, విమానాశ్రయంలో పోలీసులు అరెస్ట్ చేశారు. నేరం రుజువైతే అతనికి 15 సంవత్సరాల వరకూ జైలు శిక్ష తప్పదని దుబాయి న్యాయ వర్గాలు చెబుతున్నాయి.

## పెన్ను క్యాప్‌లతో ప్రపంచవ్యాప్తంగా పలు మరణాలు



న్యూయార్క్ : కంప్యూటర్లు, స్మార్ట్ ఫోన్ల యుగం ప్రారంభమైన తరువాత పెన్నుల వాడకం తగ్గిపోయిందేమో కానీ, నేటికీ అక్కడక్కడ కొంత మంది పెన్నులను వాడుతున్న విషయం మనకు తెలుసు. అయితే, పెన్ను క్యాప్‌ల కారణంగా ప్రతి సంవత్సరమూ వందలాది మంది చనిపోతున్నారని ఓ అమెరికన్ సంస్థ తన తాజా అధ్యయనంలో వెల్లడించింది. పెన్నుల క్యాప్‌లు ప్రాణాంతకమని, వాటి నుంచి వాడకందారుల ప్రాణాలను కాపాడేందుకే క్యాప్‌లకు హోల్స్ పెడతారని పేర్కొంది. దీనిపై మరింత వివరణ ఇస్తూ, పలువురు పెన్నులను వాడే సందర్భంగా దాని క్యాప్‌ను నోట్లో పెట్టుకుని మింగేస్తుంటారని, అది గొంతులో అడ్డుపడి ప్రాణాలు కోల్పోతుంటారని చెబుతూ, ఒకవేళ క్యాప్ గొంతులో ఇరుక్కున్నా, ఊపిరి తీసుకోవడానికి ఇబ్బంది లేకుండా చూసేందుకే వాటికి రంధ్రాలు చేస్తారని వెల్లడించింది. ప్రాణాపాయాన్ని నివారించేందుకు పెన్నుల కంపెనీలు ఈ తరహా ఏర్పాటు చేస్తున్నాయని తెలిపింది.

సో! ఇకపై పెన్ను కొనుగోలు చేయాలని వెళితే, క్యాప్‌కు హోల్ ఉందా? లేదా? అన్న విషయాన్ని ఓ మారు పరిశీలించండి.

## పోలీసులపై కోపాన్ని అలా తీర్చుకున్నాడు... చివరికి అరెస్టయ్యాడు



అహ్మదాబాద్ : ఓ భూ తగాదా విషయమై కొన్ని సంవత్సరాల క్రితం తనను చితక్కొట్టిన పోలీసులపై గుజరాత్‌కు చెందిన ఓ వ్యక్తి కక్ష పెంచుకున్నాడు. వారిపై తన కోపాన్ని ఎలాగైనా తీర్చుకోవాలనుకున్నాడు. అందుకు అతను ఓ వినూత్న పంథాను ఎంచుకున్నాడు. వివరాల్లోకి వెళితే, దస్క్రోయిలోని కమోద్, భోయివాస్ ప్రాంతంలో నివసించే ఈశ్వర్ భోయి (40) పెళ్లి చేసుకున్న కొంత కాలానికే భార్యతో విడిపోయాడు. అతనికి మానసిక సమస్యలు కూడా ఉన్నాయి. మూడు సంవత్సరాల క్రితం సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్న సమయంలో భోయి 108 అత్యవసర సర్వీసుకు ఫోన్ చేసి, అక్కడి డిస్పాచర్ ఉద్యోగిని దుర్భాషలాడాడు. ఈ నేరానికి నరోదా పోలీసులు అతనిని అరెస్టు చేసి, తరువాత బెయిల్‌పై విడుదల చేశారు. విడుదలైన తరువాత కూడా అతను పదే పదే కాల్స్ చేసి దుర్భాషలాడేవాడు. అతను ఎక్కువగా పోలీసు కంట్రోల్ రూమ్‌కే కాల్ చేసేవాడు. మహిళా పోలీసులు ఫోన్ ఎత్తినప్పుడు వారితో అతను మరీ దారుణంగా మాట్లాడేవాడని అధికారులు తెలిపారు. అతను మొత్తం 1,264 సార్లు కాల్ చేశాడని వారు చెప్పారు. దీంతో అహ్మదాబాద్ నగర నేర విభాగం పరిధిలోని స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ (ఎస్ఓజీ) రంగంలోకి దిగింది. ఎట్టకేలకు అతను వాడిన ఫోన్ల ఐఎంఈఐ నంబర్ల ఆధారంగా అతన్ని పట్టుకున్నామని ఏసీపీ (ఎస్ఓజీ) బీసీ సోలంకి తెలిపారు.

## 'మైడియర్ సోనూ! చిన్న బహుమతే' అంటూ గిఫ్ట్ పంపిన జాకీ చాన్




ముంబయి : 'మై డియర్ సోనూ'! అంటూ బహుమతితో పాటు ఆత్మీయ లేఖను అంతర్జాతీయ స్టార్ జాకీ చాన్ బాలీవుడ్ నటుడు సోనూ సూద్‌కు పంపాడు. ఇండో–చైనీ మూవీ కుంగ్‌ఫూ యోగాలో జాకీ చాన్‌తో పాటు సోనూ సూద్ నటించిన సంగతి తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ సమయంలో వారిద్దరూ మంచి మిత్రులయ్యారు. అప్పటి నుంచి వారిద్దరూ బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటున్నారు. ఈ నేపథ్యంలో జాకీ చాన్ (జేసీ) స్టంట్ టీమ్ 40వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేకంగా రూపొందించిన లెదర్ జాకెట్‌ను సోనూ సూద్‌కు బహుమతిగా పంపాడు. జాకెట్‌తో పాటు 'మై డియర్ సోనూ! ఇన్నేళ్లుగా నాకు తోడుగా ఉన్న సోదరుల (స్టంట్ టీమ్)తో పాటు అతి కొద్ది మంది ఆత్మీయులకు మాత్రమే ఈ కానుక ఇస్తున్నాను. ఇది చిన్న కానుకే అయి ఉండవచ్చు కానీ దీనిని చూసిన ప్రతిసారీ నీకు నేను గుర్తు వస్తాను. అప్పుడు నేను నీతో పాటుగా ఉన్నట్టు భావిస్తావు' అంటూ భావోద్వేగపూరితమైన లేఖను కూడా పంపాడు. దీనిని అందుకున్న సోనూ సూద్ మురిసిపోతున్నాడు. గతంలో 'అయామ్ జాకీ చాన్: మై లైఫ్ ఇన్ యాక్షన్' అనే పుస్తకంతో పాటు, 'నీతో కలసి పని చేయడం ఎంతో ఆనందంగా ఉంది' అంటూ లేఖను పంపాడు.

## రేపిస్టు లెంపలు వాయించిన బాధిత యువతి తల్లి : వైరల్ వీడియో

ఇండోర్ : తన కుమార్తెపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడి జుట్టు పట్టుకుని నడి రోడ్డుపై చెంపలు వాయించిన ఘటన ఇండోర్‌లో చోటు చేసుకుంది. దాని వివరాల్లోకి వెళితే, మధ్య ప్రదేశ్‌లోని ఇండోర్‌కు చెందిన యువతిపై ఓ యువకుడు అత్యాచారానికి పాల్పడ్డాడు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు బాధిత యువతిని వైద్య పరీక్షలకు పంపి, నిందితుని అరెస్టు చేశారు. విషయం తెలుసుకున్న బాధిత యువతి తల్లి పోలీస్ స్టేషన్‌కు చేరుకుంది. స్టేషన్‌లో నిందితుడిని చూడగానే పట్టరాని ఆగ్రహంతో నడి రోడ్డుపై అతని జుట్టు పట్టుకుని ఆ చెంపా ఈ చెంపా వాయించింది. దీనిని వీడియో తీసిన వ్యక్తి సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేయగా, వీడియో వైరల్ అవుతోంది.

## భార్య కోసం ఇద్దరు భర్తల పోరాటం పోస్టు మార్టం గదిలోకి పారిపోయిన భార్య!



అజ్మీర్ : భార్య కోసం ఆసుపత్రిలో ఇద్దరు భర్తలు ఘర్షణకు దిగిన ఘటన రాజస్థాన్‌లో కలకలం రేపింది. ఆశ్చర్యకరమైన ఈ ఘటన వివరాల్లోకి వెళితే, రాజస్థాన్‌లోని అజ్మీర్‌కు చెందిన కాంతాదేవికి త్రిలోక్ సింగ్‌తో గత ఏడాది వివాహం జరిగింది. అతనికి విడాకులు ఇవ్వని కాంతాదేవి ఈ నెల 13న విజేంద్ర సింగ్ అనే వ్యక్తిని రెండో వివాహం చేసుకుని, అతనితో కలసి ఉంటోంది. అనారోగ్య కారణాలతో కాంతాదేవి తన రెండో భర్తను తీసుకుని అజ్మీర్‌లోని ఒక ఆసుపత్రికి వెళ్లింది. ఈ విషయం తెలుసుకున్న ఆమె మొదటి భర్త త్రిలోక్ సింగ్ తన స్నేహితులతో కలసి ఆసుపత్రికి వచ్చి, తన భార్య, ఆమె రెండో భర్తపై దాడికి దిగాడు. దీంతో రెండో భర్తతో పాటు పోస్టుమార్టం గదిలోకి పారిపోయి కాంతాదేవి దాక్కుంది.

దీనిపై ఆసుపత్రి సిబ్బంది పోలీసులకు సమాచారం అందించడంతో ఈ వివాదం పోలీసు స్టేషన్‌కు చేరింది. కాంతాదేవి నిర్వాకం విని ఆశ్చర్యపోయిన పోలీసులు ఆమె ఎవరి భార్యో తేల్చలేక తలలు పట్టుకున్నారు.

# ఆధార్ ఎన్‌క్రిప్షన్ బ్రేక్ చేయాలంటే...







న్యూఢిల్లీ : యూనిక్ ఐడెంటిఫికేషన్ ప్రాజెక్ట్‌పై ప్రస్తుతం సుప్రీం కోర్టులో కొనసాగుతున్న వాదోపవాదోల నేపథ్యంలో యూఐడీఏఐ, కోర్టు ముందు ఓ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చింది. ఈ ప్రజెంటేషన్‌లో ఆధార్ సిస్టమ్‌లో భద్రత చర్యలపై యూఐడీఏఐ సీఈవో అజయ్ భూషణ్ పాండే ఐదుగురు సభ్యుల బెంచ్‌కు వివరించారు. అదే విధంగా పిటిషనర్ల క్లెయిమ్స్ కూడా బెంచ్ సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. మధ్యాహ్నం రెండున్నర గంటలకు ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆధార్ డేటా చాలా సురక్షితమని, 2048 బిట్ ఎన్‌క్రిప్షన్ సిస్టమ్‌తో ఇది చాలా భద్రంగా ఉంటుందని పాండే తెలిపారు. ఫైనాన్సియల్ సిస్టమ్స్‌లో వాడే సాధారణ ఎన్‌క్రిప్షన్ కంటే ఇది ఎనిమిది రెట్లు బలమైనదని తెలిపారు. అంతే కాక ఈ ఎన్‌క్రిప్షన్‌ను విచ్ఛిన్నం చేయాలంటే విశ్వమంత బలం అవసరమని చెప్పారు. అనుమతి లేకుండా అసలు ఆధార్ డేటా షేర్ చేయబోమని, అసాధారణ పరిస్థితుల్లో జిల్లా జడ్జి అనుమతి లేకుండా కూడా షేర్ చేయలేమని తెలిపారు. 2009 ముందు వరకు సిటిజన్లకు ఎలాంటి గుర్తింపు డాక్యుమెంట్ కూడా లేదని, తాను కూడా ఎలాంటి ఐడీ లేకుండా చిన్న ఊరి నుంచి వచ్చిన వాడేనని పాండే తెలిపారు. అయితే 49 వేల మంది ఎన్‌రోల్‌మెంట్ ఆపరేటర్ల లైసెన్స్‌ను ఎందుకు రద్దు చేశారని, వారు అవినీతికి పాల్పడడం లేదు, ఇంకా అక్కడ తక్కువ డెమొగ్రాఫిక్ డేటా కూడా లేదు? అని జస్టిస్ సిక్రి ప్రశ్నించగా యూఐడీఏఐకి చాలా కఠినమైన నాణ్యత నియంత్రణ ప్రమాణాలు ఉన్నాయని పాండే పునరుద్ఘాటించారు. బయోమెట్రిక్స్ వివరాలు సరితూగకపోతే, సర్వీసులు అందించడం నిరాకరిస్తున్న వాటిపై కూడా బెంచ్ సభ్యుల నుంచి పాండేకి పలు ప్రశ్నలు ఎదురయ్యాయి. అయితే, బయోమెట్రిక్ వివరాలు ఫెయిల్ అయితే, ప్రయోజనాలు అందించడం నిరాకరించకూడదని కఠిన ఆదేశాలను అథారిటీ జారీ చేసినట్టు పాండే తెలిపారు. వీటి కోసం వన్‌టైమ్ పాస్‌వర్డ్, డెమొగ్రాఫిక్ అథెంటికేషన్ వంటి వాటిని అందుబాటులోకి తెచ్చినట్టు పేర్కొన్నారు. బ్యాంకులు, పోస్ట్ ఆఫీసుల వద్ద మాత్రమే కాక, జైళ్ల వద్ద కూడా ఎన్‌రోల్‌మెంట్ సెంటర్లను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. రోజూ 4 కోట్ల అథెంటికేషన్లను చేపడుతున్నామని పాండే తెలిపారు.



## ఏదో ఒక రోజు చెన్నై తరఫున ఆడుతా!

న్యూఢిల్లీ: దినేశ్ కార్తీక్..ఏ భారత క్రికెట్ అభిమాని నోట విన్నా ప్రస్తుతం ఈ పేరే వినిపిస్తోంది. 14ఏళ్లుగా అంతర్జాతీయ క్రికెట్‌లో కొనసాగుతున్నా ఇన్నాళ్లూ రాని పేరు ప్రఖ్యాతలు.. కేవలం బంగ్లాదేశ్‌తో ముక్కోణపు టీ20 సిరీస్‌లో ఫైనల్లో ఆఖరి ఓవర్ల ద్వారా సంపాదించాడు. కళ్లు చెదిరే ఇన్నింగ్స్‌తో ప్రత్యర్థి జట్టు ఆశలను అడియాశలు చేసి 8బంతుల్లో 29పరుగులతో భారత్‌కు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు. 2018లో ఐపీఎల్ సీజనులో దినేశ్ కార్తీక్ కోల్‌కతా నైట్ రైడర్స్ తరుపున కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టనున్న సంగతి తెలిసిందే. ఐతే ఈ 32ఏళ్ల కుడిచేతి వాటం బ్యాట్స్‌మెన్ 2008లో ఐపీఎల్ సీజను ప్రారంభం నుంచి వివిధ ఫ్రాంచైజీల తరుపున ఆడుతూ వస్తున్నాడు. కానీ ఇప్పటివరకూ తన సొంత రాష్ట్రమైన తమిళనాడు తరుపున ఆడే అవకాశం రాలేదని ఓ వార్తా పత్రికకిచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నాడు. చెన్నై తరపున ఆడాలని ఐపీఎల్ ప్రారంభం నుంచే అనుకున్నాను. కానీ ఆ అవకాశం ఇప్పటివరకూ సాధ్యపడలేదు. చెన్నై తరపున ఏదో ఒక రోజు ఆడాలని ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నానని చెప్పుకొచ్చాడు.

# క్రికెటర్ షమీకి ఊరట

- షమీ మ్యాచ్ ఫిక్సింగ్‌లకు పాల్పడలేదు
- ఓ ప్రకటనలో తేల్చిచెప్పిన బీసీసీఐ
- దీంతో వార్షిక కాంట్రాక్టులో తిరిగి చోటు
- దీని ప్రకారం షమీకి రూ.3 కోట్ల వార్షిక వేతనం
- మరిన్ని ఆరోపణలతో షమీని ఉక్కిరిబిక్కిరిచేస్తున్న హసీన్
- మంజు మిశ్రా అనే యువతితోనూ భర్తకు సంబధముందని ఆరోపణ
- ముప్పేట దాడిలోనూ టీమిండియా పేసర్ మహ్మద్ షమీ ప్రాక్టీస్

న్యూఢిల్లీ: భార్య హసీన్ జహాన్ ఆరోపణలతో గత కొన్ని రోజులుగా ఇక్కట్లు ఎదుర్కొంటున్న టీమిండియా పేసర్ మహమ్మద్ షమీకి భారీ ఊరట లభించింది. షమీ ఎలాంటి మ్యాచ్ ఫిక్సింగ్‌లకు పాల్పడలేదని బీసీసీఐ తేల్చి చెప్పింది. ఈ మేరకు బీసీసీఐ అవినీతి నిరోధక శాఖ విభాగం చీఫ్ నీరజ్ కుమార్.. గురువారం ఓ ప్రకటనలో విడుదల చేశారు. హసీన్ జహాన్ చేసిన ఆరోపణల్లో మ్యాచ్ ఫిక్సింగ్ ఒకటి. ఈ కారణంగా బీసీసీఐ కాంట్రాక్టు జాబితాలో షమీ చోటు కోల్పోయిన విషయం తెలిసిందే. తాజాగా షమీ నిర్దోషి అని తేల్చిన బీసీసీఐ.. అతడికి వార్షిక కాంట్రాక్టులో చోటు కూడా కల్పించింది. షమీని గ్రేడ్ 'బి'లో చేర్చింది. దీని ప్రకారం షమీకి రూ.3 కోట్లు వార్షిక వేతనంగా లభిస్తుంది. బీసీసీఐ నుంచి ఏ ప్లస్ గ్రేడ్ ఆటగాళ్లు రూ.7 కోట్లు, ఏ గ్రేడ్ క్రికెటర్లు రూ. 5 కోట్లు, సి గ్రేడ్ ఆటగాళ్లు కోటి రూపాయల వార్షిక వేతనం అందుకుంటారు. హసీన్ జహాన్ ఆరోపణల నేపథ్యంలో బీసీసీఐ వారం రోజుల కిందట తన పరిధిలోని అవినీతి నిరోధక విభాగానికి షమీ కేసు బాధ్యతలు అప్పగించింది. కేసు దర్యాప్తు చేసిన నీరజ్ కుమార్.. షమీ మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడినట్లు తమకు ఎలాంటి ఆధారాలు లభ్యం కాలేదని తెలిపారు. బీసీసీఐ నుంచి షమీకి క్లీన్ చిట్ లభించడంతో అతడి క్రికెట్ కెరీర్‌కు ఎలాంటి



ధోకా లేదని విశ్లేషకులు చెబుతున్నారు. భారత క్రికెటర్ మహ్మద్ షమీపై భార్య హసీన్ జహాన్ ఆరోపణల పర్వం కొనసాగుతోంది. ఓరోజు తగ్గినట్లు కనిపించినా.. ఆ మరుసటి రోజు మరిన్ని ఆరోపణలతో షమీని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది అతడి భార్య. వేధింపులు, అత్యాచార ఆరోపణలు, వివాహేతర సంబంధాలపై షమీపై ఫిర్యాదు చేసిన భార్య హసీన్ జహాన్ తాజాగా మంజు మిశ్రా అనే యువతితోనూ భర్తకు వివాహేతర సంబంధం ఉందని ఆరోపించారు. ఆమె చేస్తున్న ఆరోపణలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. పేసర్ షమీ తనకు తెలుసునని లండన్‌కు చెందిన మహ్మద్ బాయ్ అనే వ్యక్తి ఇటీవల స్పష్టం చేశాడు. కాగా, నగదు బదిలీలు మాత్రం జరగలేదని చెప్పాడు. తన భర్త షమీకి మహ్మద్ బాయ్ అనే వ్యక్తి అమ్మాయిలను పరిచయం చేస్తుంటాడని హసీన్ జహాన్ ఆరోపించారు. 'సిగ్గుగా లేదు, నాపై ఆరోపణలు చేయడం ఆపేయ్. నీకోసం, కూతురి కోసమైనా ఆరోపణలపై వెనక్కి తగ్గి, ఫిర్యాదు వెనక్కి తీసుకోవాలంటూ' షమీ తనకు సూచించాడని జహాన్ వివరించారు. షమీ నుంచి తనకు హాని ఉందని, పోలీసులు రక్షణ కల్పించాలని భార్య కోరారు. భర్తపై చేసిన ఆరోపణలకు గాను తన వద్ద అన్ని ఆధారాలున్నాయని, వెనక్కితగ్గే ప్రసక్తే లేదన్నారు. ఒకవేళ తాను పోరాటం ఆపితే.. మహిళా వర్గం ఓడిపోయినట్లు అవుతుందన్నారు. అందుకే తాను భర్తపై చర్యలు తీసుకునే వరకు పోరాటం చేస్తూనే ఉంటానని హసీన్ జహాన్ స్పష్టం చేశారు. తమ మధ్య మూడో వ్యక్తి ప్రవేశించి.. జహాన్‌తో ఇలా ఆడిస్తూ ఆరోపణలు చేపించారని షమీ అభిప్రాయపడ్డాడు. తన నుంచి డబ్బు రాబట్టేందుకు ఇలాంటి పనులు చేస్తున్నారని షమీ ఆరోపిస్తున్నాడు. షమీకి నగదు ఇచ్చిందని, సంబంధాలున్నాయని ఆరోపణలు ఎదుర్కొన్న పాకిస్తాన్ యువతి అలీష్బా మాత్రం క్రికెటర్‌కు తాను అభిమానిని మాత్రమేనని చెప్పారు. షమీకి తాను డబ్బు ఇవ్వలేదన్నారు. మరోవైపు షమీపై బీసీసీఐ ఏసీబీ ఇచ్చే రిపోర్ట్‌పై అతడి భవితవ్యం ఆధారపడి ఉంది. టీమిండియా బౌలర్ మహమ్మద్ షమీపై పలు ఆరోపణలు చేసిన ఆయన భార్య హసీన్ జహాన్ గురువారం తాజాగా మరిన్ని స్క్రీన్ షాట్లు బయటపెట్టారు. ఇందులో మంజు మిశ్రా అనే మహిళతో షమీ చాట్ చేస్తున్నట్టు ఉంది. పలువురు మహిళలతో షమీకి అక్రమ సంబంధాలు ఉన్నాయని ఆరోపించిన జహాన్.. మహమ్మద్ భాయ్‌తో చెప్పి షమీని రక్షించాలని మంజు మిశ్రా ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఈనెల మొదట్లో హసీన్



జహాన్ భర్త షమీపై పలు ఆరోపణలు చేశారు. తనను హింసించాడని, తనపై హత్యాయత్నం కూడా జరిగిందని ఆరోపిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. షమీ సోదరుడు తనపై అత్యాచారయత్నానికి పాల్పడ్డాడని ఆరోపించారు. దీంతో కోల్‌కతా పోలీసులు పలు సెక్షన్ల కింద షమీ, అతడి సోదరుడు, కుటుంబ సభ్యులపై కేసులు నమోదు చేశారు. కాగా, ఈ కేసులు దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు ఇప్పటికే షమీ, హసీన్ జహాన్‌లను విచారించారు. ఒకవైపు భార్య సంచలన ఆరోపణలు, మరొకవైపు కోల్ కతా పోలీసుల విచారణ, ఇంకొకవైపు బీసీసీఐ అవినీతి నిరోధక విభాగం అధికారుల విచారణ... ఇలా ముప్పేట దాడిని ఎదుర్కొంటున్నప్పటికీ టీమిండియా పేసర్ మహ్మద్ షమీ తన ప్రాక్టీస్‌ను మాత్రం విడిచిపెట్టలేదు. ఇప్పటికే మసకబారిన ప్రతిష్ఠను కూడగట్టుకునేందుకు అతని ముందున్న ఏకైక అస్త్రం ఐపీఎల్ లో రాణించడం. ఈ నేపథ్యంలో షమీ ప్రాక్టీస్ మొదలు పెట్టాడు. తాజాగా షమి బౌలింగ్ ప్రాక్టీస్ సెషన్లో పాల్గొన్న వీడియో ఒకటి సామాజిక మాధ్యమాల్లో హల్ చల్ చేస్తోంది. షమీ ప్రాక్టీస్ వీడియోను చూసిన అభిమానులు, అతని ఆత్మవిశ్వాసాన్ని మెచ్చుకుంటున్నారు. ఐపీఎల్ లో ఆడాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు చెబుతున్నారు.



## పాండ్యాపై ఎఫ్ఐఆర్ నమోదు చేయండి

జోధ్‌పూర్: ఆల్‌రౌండర్ హార్ధిక్ పాండ్యపై కేసు నమోదు చేయాలని జోధ్‌పూర్‌లోని ఎస్సీ/ ఎస్టీ ప్రత్యేక న్యాయస్థానం పోలీసులను ఆదేశించింది. ఓ సామాజిక వర్గానికి చెందిన ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా అతను వ్యాఖ్యానించినందుకుగానూ ఈ విధంగా ఆదేశాలు జారీచేసింది. గతేడాది డిసెంబరు 26న పాండ్యా దేశవ్యాప్తంగా రిజర్వేషన్ల వ్యాధిని వ్యాప్తి చేసింది అంబేద్కర్ అంటూ ట్వీట్ చేశాడు. అప్పట్లో అది వివాదంగా మారింది. దీంతో రాజస్థాన్‌లోని జలోర్ జిల్లాకు చెందిన రాష్ట్రీయ భీమ్ సేనా సభ్యుడు, న్యాయవాది అయిన మేఘ్‌వాల్ అనే వ్యక్తి పాండ్యాపై ఫిర్యాదు చేశారు. అతని వ్యాఖ్యలు ఓ వర్గపు ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా ఉన్నాయని ఆరోపిస్తూ ఆయన స్థానిక న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. మంగళవారం కోర్టు తీర్పు అనంతరం మేఘ్‌వాల్ మాట్లాడుతూ... పాండ్య ట్వీట్ విషయం నాకు జనవరిలో తెలిసింది. రాజ్యాంగ నిర్మాత అయిన గొప్ప వ్యక్తిమీద అలాంటి వ్యాఖ్యలు చేయడం ఎంతమాత్రం క్షమించదగ్గ విషయం కాదు. అందులోనూ ఆయన (పాండ్యా) దేశానికి ఆడుతున్న క్రీడాకారుడు. ఆయన చేసే ట్వీట్లు అనేకమందికి చేరుతాయి. ఇలాంటి వ్యాఖ్యలు చేయడం వల్ల సమాజాన్ని వేరు చేసినట్లు అవుతుంది. ఇలా ఓ వర్గపు ప్రజలను కించపరిచేలా మాట్లాడటం ఎంత మా త్రం సబబు కాదు. పాండ్యా పెద్ద నేరం చేశారు. ఆయనకు కఠిన శిక్ష పడాలి అని అన్నారు.

## అప్పుడు అద్భుతంగా బౌలింగ్ చేసి ఉంటే..



న్యూఢిల్లీ: నిదహాస్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్ ఓటమి బాధ నుంచి బంగ్లాదేశ్ ఆటగాళ్లు ఇప్పట్లో బయటపడేలా లేరు. అప్పటివరకూ తప్పక గెలుస్తాం..కప్ మనదే..అనే ఉత్సాహంతో బంగ్లాదేశ్ బౌలర్లు కట్టుదిట్టంగా బంతులు విసిరారు. దీంతో విజయం దాదాపు బంగ్లాదేశ్ వశమయ్యేలా కనిపించింది. కానీ మనీశ్ పాండే అవుట్ అయ్యాక క్రీజులోకి వచ్చిన భారత వికెట్ కీపర్ దినేశ్ కార్తీక్ ఒక్కసారిగా మ్యాచ్ సమీకరణాలనే మార్చేశాడు. కేవలం 8బంతుల్లో 29పరుగులతో చెలరేగి ఆడి అటు భారత్‌కు చిరస్మరణీయ గెలువు అందించగా, బంగ్లాదేశ్ జట్టుకు మాత్రం నిద్రలేని రాతలు మిగిల్చాడు. ఈ క్రమంలో బంగ్లాదేశ్ ఓటమికి నేను కారణం అంటే..నేను కారణమంటూ ఒక్కొక్క బంగ్లాదేశ్ ఆటగాళ్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముందుగా బంగ్లాదేశ్ బౌలర్ రుబేల్ హుస్సేన్ జట్టు ఓటమిని గురించి మొదటగా స్పందించాడు. మ్యాచ్ తర్వాత నిరాశకు లోనయ్యా. మ్యాచ్ గెలిచేస్థాయి నుంచి ఓడిపోయే స్థితికి వస్తామని అనుకోలేదు. ప్రతి ఒక్కర్నీ క్షమాపణ కోరుతున్నా. మమల్ని మన్నించండి అంటూ రుబేల్ ఫేస్‌బుక్ ద్వారా పేర్కొన్నాడు.

## ఆమె ఇక్కడే ఉంది: కోహ్లీ



న్యూఢిల్లీ: ముక్కోణపు సిరీస్‌లో భాగంగా ప్రస్తుతం ముంబయిలో భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ మహిళల జట్లు తలపడుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇంగ్లాండ్ మహిళా క్రికెటర్ డేనియెల్లి వాట్ కూడా పర్యటిస్తోంది. 2014లో టీ20 ప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికాపై విరాట్ కోహ్లీ ప్రదర్శనకు ఫిదా అయిన ఈ ఇంగ్లీష్ బ్యాట్స్ ఉమెన్.. ట్విటర్ వేదికగా కోహ్లీ నన్ను పెళ్లి చేసుకో అని అప్పట్లోనే ప్రపోజల్ చేసేసింది. అదే ఏడాది భారత్ జట్టు ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లింది. అప్పుడు ఇరు జట్ల మధ్య ఓ వార్మప్ మ్యాచ్ జరుగుతుండగా డేనియెల్లి ఆ మ్యాచ్‌కు హాజరైంది. మ్యాచ్ అనంతరం కోహ్లీని కలిసి అతని దగ్గర ఉన్న ఒక బ్యాట్‌ను కానుకగా పట్టేసింది. అనంతరం కోహ్లీతో దిగిన ఫొటోలను, బ్యాట్‌ను చూపిస్తూ అప్పట్లో ట్విటర్ ద్వారా పంచుకుని ఈ ఇంగ్లాండ్ భామ వార్తల్లో నిలిచింది. ఇక ముక్కోణపు సిరీస్‌కు ఎంపికైన అనంతరం భారత్‌కు చేరుకున్న డేనియెల్లి ఇక్కడి మీడియాతో మాట్లాడుతూ..ఈ ముక్కోణపు సిరీస్‌లో నేను కోహ్లీ ఇచ్చిన బ్యాట్‌తోనే ఆడతానంటూ మరోసారి వార్తల్లో నిలిచింది. ఈ క్రమంలో పర్యటనలో భాగంగా డేనియల్లి బుధవారం సరదాగా ముంబయి ఎలిఫెంటా ఐలాండ్‌ను సందర్శించింది. అనంతరం ట్విటర్ ద్వారా ఈ రోజు నేను ముంబయిలోని ఎలిఫెంటా ఐలాండ్‌ను చూశానంటూ పోస్ట్ చేసింది. ఈ క్రమంలో ఆమె ట్వీట్ అనంతరం విరాట్ కోహ్లీ అభిమానులు ఆమె ట్వీట్‌ను కోడ్ చేస్తూ సరదాగా బదులిస్తున్నారు.



## ఎన్నికలను ప్రభావితంచేస్తున్న స్మార్ట్‌ఫోన్లు

- భారత్‌లోనూ ఫేస్‌బుక్ ప్రకంపనలు
- స్మార్ట్‌ఫోన్‌తో ఎన్నికల్లో గెలవచ్చట!
- కొత్త పొలిటికల్ టూల్స్ అభివృద్ధి
- వెల్లడించిన ఓబీఐ అధినేత త్యాగి
- ప్రజలను సోషల్ మీడియాతో లింక్ చేయడంతో గెలుపు?

న్యూయార్క్: కేంబ్రిడ్జ్ అనలిటికా అనే సంస్థ ఫేస్‌బుక్ యూజర్ల సమాచారాన్ని వినియోగించుకుని ఎన్నికలను ప్రభావితం చేసిందన్న బలమైన ఆరోపణలు సంచలనం సృష్టిస్తున్నాయి. ఈ వివాదం కేవలం అమెరికా, యూకేలకు మాత్రమే కాక, భారత్‌లోనూ ప్రకంపనలు చెలరేగుతున్నాయి. అధికార, విపక్ష పార్టీల మధ్య కూడా కేంబ్రిడ్జ్ అనలిటికాపై తీవ్ర దుమారమే చెలరేగుతోంది. ఈ వివాద నేపథ్యంలో స్మార్ట్‌ఫోన్‌తో ఎన్నికల్లో ఎలా గెలువవచ్చో కూడా తెరపైకి వచ్చింది. భారత్‌లో జరిగిన పలు ఎన్నికల్లో కేంబ్రిడ్జ్, ఎస్‌సీఎల్‌కు చెందిన దేశీయ పార్టనర్ ఓవ్లీన్ బిజినెస్ ఇంటెలిజెన్స్(ఓబీఐ) డేటా ఎనాలిటిక్స్ ప్రభావితం చేశాయని తెలిసింది. 2010 ప్రారంభం నుంచి మొబైల్స్‌ను వాడుకుని కొత్త కొత్త పొలిటికల్ టూల్స్‌ను తాము అభివృద్ధి చేశామని ఓబీఐ అధినేత అమ్రిష్ త్యాగి చెప్పారు. మొబైల్ ఫోన్ లేదా కంప్యూటర్‌తో ఎలా ఎన్నికల్లో గెలువ వచ్చు అని కొంతమంది రాజకీయ నాయకులు అడిగారని తనకు గుర్తు ఉందని తెలిపారు. మొబైల్ ఫోన్‌తో ఎన్నికల్లో గెలవడం త్యాగి కంపెనీ ఆర్ట్‌కు సంబంధించి కచ్చితమైన వివరణ అని అన్నారు. మొబైల్ ఫోన్ ప్రజల అభిప్రాయాలను ఎలా రూపుదిద్దగలదో వివరించారు. 2015లో బిహార్ ఎన్నికల సందర్భంగా జరిగిన ఓ సంఘటనను కూడా త్యాగి గుర్తు చేసుకున్నారు. నితీష్ కుమార్‌కు చెందిన ఓ ఫోటోను విడుదల చేశామని, అది సెకన్లలో వైరల్ అయిందని తెలిపారు. బిహార్ ఎన్నికల్లో మా క్లైంట్ అఖండ విజయం సాధించారు. మేం టార్గెట్ చేసిన సీట్లలో 90 శాతం సీట్లను గెలుచుకున్నాం అని కేంబ్రిడ్జి అనలిటికా ప్రకటించుకుంది కూడా. ఇది ప్రజలను సోషల్ మీడియాతో లింక్ చేయడంతోనే సాధ్యమని త్యాగి చెప్పారు. సోషల్ మీడియా పాత్ర చాలా కీలకమైనదని, ఎందుకంటే ప్రస్తుతం ఇక్కడే బ్రాండ్ క్రియేట్ చేసుకోవాల్సినవసరం ఉందన్నారు. దీనిలో వ్యక్తిగత బ్రాండు చాలా కీలమన్నారు. స్పీచులు, ఇతర పోస్టర్ల ద్వారా కంటే కూడా మొబైల్ ఫోన్ ద్వారా ప్రజల అభిప్రాయాన్ని చాలా వేగంగా మార్చవచ్చని తెలిపారు. ఫేస్‌బుక్ ఖాతాదారుల సమాచారాన్ని ప్రిడిక్టివ్ అనలటిక్స్, బిహేవియరల్ సైన్స్‌తో విశ్లేషించి కేంబ్రిడ్జ్ అనలిటికా ఖాతాదారుల మనస్తత్వాన్ని అర్థం చేసుకుంటుంది. అంటే, ఫేస్‌బుక్ ఖాతాదారుల్లో ఏ ఓటరు ఏ రాజకీయ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారు? ఎందుకు చూపుతున్నారు? ఏ పార్టీకి ఓటు వేయాలన్న విషయంలో ఎవరు ఇంకా సందిగ్ధంలో ఉన్నారు? అన్న అంశాలను పసిగట్టి వారిని లక్ష్యంగా చేసుకొని సీఏ లాంటి సంస్థలు తమ క్లైంట్‌కు సానుకూలంగా ఓటరు మలుచుకుంటాయి. 2016లో త్యాగి అమెరికా ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్‌ను గెలిపించేందుకు సాయపడినట్టు తెలిసింది.

# రాహుల్‌లో 'నవ వసంతం'

- ప్లీనరీ సమావేశాల్లో వాడి వేడి ప్రసంగం
- ప్రతిపక్షంలో కూర్చోవాల్సిరావడంతో తీరులో మార్పు
- బీజేపీ, ఆరెస్సెస్‌లకు దీటుగా సమాధానాలు
- మోడీ వైఫల్యాలపై విమర్శలతో ఎదురుదాడి
- పెద్ద నోట్ల రద్దు, జీఎస్‌టీ అమలు తీరుపై వ్యంగ్యాస్త్రాలు
- పార్టీలో యువ రక్తాన్ని నింపేందుకు కసరత్తు



న్యూఢిల్లీ: ప్రస్తుతం అస్తిత్వ సంక్షోభంలో కూరుకు పోయిన కాంగ్రెస్ పార్టీ ఇటీవలే తన 84వ ప్లీనరీ సమావేశాలను న్యూఢిల్లీలో మూడు రోజులపాటు జరుపుకుంది. దేశంలో కాంగ్రెస్ ఇప్పుడు కేవలం మూడంటే మూడుచోట్ల మాత్రమే అధికారంలో ఉంది. కాంగ్రెస్ ఇప్పుడున్నంత బలహీనంగా గతంలో ఎప్పుడూ లేదు. లోక్‌సభలో ఆ పార్టీ బలం పట్టుమని 50 కూడా లేదు. అందులో కర్ణాటక ఒక్కటే చెప్పుకోదగ్గ రాష్ట్రం. మిగిలిన రెండూపుదుచ్చేరి, మిజోరం చిన్న రాష్ట్రాలే. ఇటీవలి ఉప ఎన్నికల్లో మంచి ఫలితాలు రావడం, గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో చెప్పుకోదగ్గ రీతిలో సీట్లు సాధించడం మాత్రమే ఆ పార్టీకి కాస్త ఊరట. ఈ నేపథ్యంలో ప్లీనరీ చివరిరోజైన ఆదివారం కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ సభ్యులనుద్దేశించి గంటకుపైగానే మాట్లాడారు. కొన్ని కీలక సందర్భాల్లో తన ప్రవర్తనాశైలితోనూ, తోచినట్టు మాట్లాడే తన వైఖరితోనూ గతంలో పార్టీని ఇబ్బం దులపాలు చేసిన రాహుల్‌గాంధీ ప్రతిపక్షంలో కూర్చోవాల్సి వచ్చాక క్రమేపీ మారుతూ వచ్చారు. అంతక్రితం ఆయన్ను పప్పు అని సంబోధించినవారి నోళ్లు మూతబడే స్థాయిలో ఈ మార్పు కనబడటం మొదలైంది. ముగింపు ప్రసంగం కూడా ఈ కొత్త ఒరవడినే చూపింది. బీజేపీ, ఆరెస్సెస్‌లను కౌరవులుగా తమ పార్టీని పాండవులుగా అభివర్ణించి, వచ్చే సార్వత్రిక ఎన్నికలను కురుక్షేత్ర యుద్ధంతో పోల్చారు. అది సత్యానికి, అసత్యానికి మధ్య జరిగే సంగ్రామమని అభివర్ణించారు. అధికారంలో ఉన్న పార్టీకి ఎన్నో ప్రయోజనాలు, అనుకూలతలు ఉన్నట్టే ఇబ్బందులు కూడా అధికమే. కీలక బాధ్యతల్లో ఉన్నవారు నిరంతరం ఎంతో అప్రమత్తంగా వ్యవహరిస్తూ, ఎక్కడేం జరుగుతున్నదో గమనించుకుంటూ దిద్దుబాటు చర్యలు తీసుకుంటూ ఉంటే నష్టాలను పరిమిత స్థాయికి తగ్గించుకోవచ్చు. అందుకు భిన్నంగా ఉంటే ఎదురు దెబ్బలు తప్పవు. గత సార్వత్రిక ఎన్నికల నాటికి వరసగా పదేళ్లపాటు అధికారంలో కొనసాగిన కాంగ్రెస్ కన్నూ, మిన్నూ కానని స్థితికి చేరుకుంది. పార్టీ ఎదుగుదల కాంక్షించి పనిచేసినవారిని శత్రువులుగా పరిగణించడం, భజనపరులను ప్రోత్సహించడం, వారు చెప్పినట్టల్లా నిర్ణయాలు తీసుకోవడం పెరిగిపోయింది. కనీసం వార్డు సభ్యులుగా గెలవ లేనివారు సైతం సోనియా విధేయులమని చెప్పుకుని ఓ వెలుగు వెలిగారు. అదే సమయంలో తన నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వంపై ఆరోపణల జోరు పెరుగుతున్నా పార్టీ నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించింది. అంతా సవ్యంగా ఉన్నదని చెప్పడానికి, సమర్థించుకోవడానికి అది అప్పుడప్పుడు ప్రయత్నించక పోలేదుగానీ... అవి ఆ పార్టీ ప్రతిష్ఠను మరింత దిగజార్చాయి. ఇప్పుడు బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వానికి ఉన్న సమస్యలు వేరు. గోరక్షణ పేరిట, దేశభక్తి పేరిట, సంస్కృతి పేరిట పలు రాష్ట్రాల్లో మూక దాడులు పెరిగిపోతున్నా వాటిని నివారించడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడంలో అది విఫలమైంది. స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీ జోక్యం చేసుకుని వాటికి వ్యతిరేకంగా ప్రకటనలిచ్చేవరకూ కింది స్థాయి నాయకులు వాటిని తేలిగ్గా తీసుకున్నారు. కొన్ని సందర్భాల్లో సమర్థించారు. ఇక పెద్ద నోట్ల రద్దు, జీఎస్‌టీ అమలు వగైరాల వల్ల పౌరులు పడిన యాతనల విషయంలోనూ సరైన స్పందన లేదు. నీరవ్‌మోదీ తదితరులు దేశం విడిచి వెళ్లి పోవడంలాంటి ఉదంతాలు అప్రదిష్ట కలిగించాయి. ఈ నేపథ్యంలో సహజం గానే రాహుల్‌గాంధీ విమర్శల పదును పెరిగింది. అధికారంలో కొస్తే రైతుల రుణాలు మాఫీ చేస్తామని, పేదలకు చేకూరే లబ్ధిని ఆధార్‌తో అడ్డుకోకుండా చూస్తామని ప్లీనరీ భరోసా ఇచ్చింది. విపక్షంలో ఉన్నందువల్ల వచ్చిన వెసులుబాటు వల్ల విమర్శలు కురిపించడం బాగానే ఉన్నా... ప్రస్ఫుటమైన రీతిలో ఆత్మ విమర్శ కూడా అవసరమని, అది నోటిమాటగా మాత్రమేకాక ఆచరణలోనూ కనబడాలని గుర్తించడంలో మాత్రం రాహుల్ విఫలమయ్యారు. తాము ప్రస్తావించిన కుంభకోణాలకైనా, నిరుపేద జనాన్ని ఇబ్బందులపాలు చేస్తున్న ఆధార్‌కైనా మూలాలు తమ పాలనలోనే ఉన్నా యని రాహుల్ గుర్తించినట్టు లేరు. ఆధార్ ప్రాజెక్టును ప్రారంభించిననాడు నాటి ప్రధాని మన్మోహన్‌సింగ్ అదొక గుర్తింపు కార్డు మాత్రమేనని చెప్పారు. తీరా దాన్ని తప్పనిసరి చేస్తూ పోయింది ఆనాటి యూపీఏ ప్రభుత్వమే. రైతుల రుణాలు తాము అధికారంలోకొస్తే మాఫీ చేస్తామని చెబుతున్నారుగానీ... సాగుబడి వ్యయానికి ఒక టిన్నర రెట్లు అధికంగా



మద్దతు ధర నిర్ణయించాలన్న స్వామినాథన్ కమిషన్ నివేదికను యూపీఏ పాలనలో చిత్తశుద్ధితో అమలు చేసి ఉంటే వేలాదిమంది రైతుల విలువైన ప్రాణాలు దక్కేవి. వ్యవసాయం ఇంత గడ్డు స్థితికి చేరుకునేది కాదు. మరోసారి రుణమాఫీ అవసరమే వచ్చేది కాదు. పార్టీలో యువ రక్తాన్ని నింపి సంస్థాగతంగా దాన్ని బలోపేతం చేస్తానని రాహుల్ హామీ ఇచ్చారు. పార్టీ కోసం అహర్నిశలూ కృషి చేసే యువతీయువకులకు ఇకపై అగ్ర ప్రాధాన్యమిస్తామని... వారికి వృద్ధతరం నేతలు మార్గదర్శకులుగా ఉంటారని కూడా చెప్పారు. రివాజుకు భిన్నంగా ప్లీనరీ వేదికపై తాను తప్ప ఎవరూ లేకపోవడాన్ని ఎత్తిచూపుతూ దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన యువతను కులాలు, మతాలకు అతీతంగా ఇక్కడకు తీసుకొస్తానని చెప్పారు. తీరా 24 మందితో కూడిన పార్టీ వర్కింగ్ కమిటీకి ఎన్నికలు కాకుండా నామినేట్ చేసే సంస్కృతినే కొనసాగిస్తూ ప్లీనరీ తీర్మానించింది.


PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·